'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 84

శనివారం 15-6-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

JEE ADVANCED-2019 లో అన్ని కేటగిరీలలో

10 లోపు 16 ఆలిండియా ర్యాంకులు

నారాయణ IIT అకాడమి - ఇండియా

JEE-ADVANCED RESULTS - 2019

IIT విజయాన్ని నిర్వచించింది నిర్దేశించింది నిశ్చయించింది నారాయణ ఒక్కటే

తెలుగు రాష్ట్రాలలో, జాతీయ స్థాయిలో 5 ర్యాంకులలో 5 నారాయణవే

1st RANK TELUGU STATES — GILLELLA AKASH REDDY R611213914

2nd Rank TELUGU STATES — BATTEPATI KARTHIKEYA R611224664

3rd Rank TELUGU STATES — THIVESH CHANDRA M R611214083

ALL INDIA 4th Rank — GILLELLA AKASH REDDY R611213914

ALL INDIA 5th Rank NARAYANA SCHOOL STUDENT — BATTEPATI KARTHIKEYA R611224664

JEE-ADVANCEDలో అన్ని కేటగిరీలలో నారాయణ విద్యార్థులు సాధించిన ఆలిండియా 1 ర్యాంకులు

1st SOUTH INDIA BOYS CAT. RANK — GILLELLA AKASH REDDY R611213914

1st RANK — RAJESH DASARI R615108776

1st NARAYANA SCHOOL STUDENT RANK — D CHANDRASEKHARA S S R615213854

1st NARAYANA SCHOOL STUDENT SOUTH INDIA GIRLS CAT. RANK — SURAPANENI SAI VIGNA R621200371

2nd Rank — DEEP MAJUMDER R512210029

2nd Rank — SURAPANENI SAI VIGNA R621200371

3rd NARAYANA SCHOOL STUDENT Rank — PUNNA HITESH KUMAR R614213903

3rd Rank — ANUGU KRANTHI CHANDRA REDDY R615218820

4th Rank — GILLELLA AKASH REDDY R611213914

5th NARAYANA SCHOOL STUDENT Rank — BATTEPATI KARTHIKEYA R611224664

5th NARAYANA SCHOOL STUDENT Rank — VISHNUVARDHAN A R614214255

5th Rank — KOVVURI SRAVANKUMAR REDDY R615220266

6th Rank — NIMMALA CHAITHANYA KUMAR R614218592

8th NARAYANA SCHOOL STUDENT Rank — THIVESH CHANDRA M R611214083

8th Rank — VALETI BHARAT CHANDU R614213936

8th Rank — BEERAVALLI SATHVICK REDDY R615221128

9th NARAYANA FOUNDATION STUDENT Rank — DHRUV KUMAR GUPTA R211205453

9th NARAYANA SCHOOL STUDENT Rank — ANDRAJU MANOJ VARMA R614214281

9th Rank — PENNABADI CHERRITH REDDY R615220556 *All Cat.

100 లోపు 96 అన్ని కేటగిరీలలో

1000 లోపు అన్ని కేటగిరీలలో 583 విజయవాడ మరియు హైదరాబాద్ శ్రీ శ్రావణి సౌజన్యంతో...

LONG TERM CLASSES START FROM 24-06-2019

HYD MadhapurN-120: 9912346439/3364, 7337336332 (Boys &Girls)
HYD Dilsukhnagar: 9912343515 (Boys Only)
Visakhapatnam: Saraswathi Bhavan N-120 Boys Campus : 8179880712 / 0706
Marika Valasa: 8179880705 / 0905 (Boys Only)
Vijayawada: Vedavyas Gudavalli: 8179880504, 9703733562, 9912342254 (Boys Only), GSB Gudavalli: 9959953496 (Girls)

SRAMAYEVA JAYATHE

నారాయణ విద్యాసంస్థలు

ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణా దోషాలు ఉంటే సవ్యాదయంతో మా దృష్టికి తీసుకురాగలరు శ్రీ శ్రావణి సౌజన్యంతో...

ప్రతిష్టాత్మకమైన Super Chaina, N-120 & CO-SPARK, ప్రోగ్రామ్‌ల ద్వారా

అన్ని కేటగిరీల్లో 100లోపు ఆల్‌ఇండియా ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు

13 PERUGU RISHIK R614214160	13 Y PRATHYUSHA R625226671	16 BOYINA AKASH RAJA R515214448	18 V KRISHNA SAI R615221308	19 D G HEEMMANSHUU R614227228	21 P VEDA PRANAV R611213953
22 S PRANAY VARMA R614214426	23 SATWIK M R614214140	23 RAJESH DASARI R615108776	23 D CHANDRASEKHARA S R615213854	24 SANA JASWANTH R615225036	26 HARSHUL MEWAL R613228521
26 DULAM KARTHIK R614221779	26 VARSHINI GINJALA R625233671	27 VISHWANTH K R611226013	31 SAVYASACH REDDY E R611214325	35 UPPALA SEHOURIEY R615219463	38 A SANTOSH SAHOO R614217521
39 PUNNA HITESH KUMAR R614213903	39 GATTU KARTHIK R614214366	40 AKASH CHERUKURI R611216449	43 J MUKESH REDDY R611214474	44 VEERAMALLI SATHWIK R615219513	44 S SAI VIGNA R621200371
45 SAMBIT BEHERA R112207077	45 S HARSHA VARDHAN R514214452	47 YOGESH AGARWALA R215207898	47 VISHNUVARDHAN A R614214255	49 N KHYATEESWAR NAIDU R614226228	49 V KUMAR REDDY N R615216355
50 KARTHIKEYA NAMOJU R615241782	51 HARSHAVARDHAN P R514214476	56 SHREYASH RAJABHAU G R112206817	57 N CHAITHANYA KUMAR R614218592	59 KUSUMA KUMARI R524214447	63 K KARTHIKEYA REDDY R611214219
64 A K CHANDRA REDDY R615218820	66 POLL REDDY SAKETH R615207545	69 A.BHANU TEJA R614226980	70 ARPENABOINA AKHIL R614226274	72 JETTI BHUVANESWARI R625215283	74 T Y CHANDRA SAI R514214453
81 V BHARAT CHANDU R614213936	81 KARTHIK SANKRANTHI R615231876	82 AAKRITI R324201497	84 A ABHIJITH REDDY R611214035	84 K.UDAY KIRAN R614223652	84 R V M RITHISH J R615226715
87 SUROJU SHASHANK R614226313	88 GURRAM MANOJ REDDY R615225751	89 RISHI SARRAF R611221764	90 K P S MANI SURYA R514214462	93 S MANISH KRISHNA R615216770	93 VAMSHI KRISHNA B R614224135
96 A MANOJ VARMA R614214281					



పై ర్యాంకులన్నీ నారాయణలోని అన్ని ప్రోగ్రామ్స్ నుంచి కలిపి సాధించినవి.

శ్రీ తారాపతి సౌజన్యంతో...

JEE-ADV. 2019 లో మొత్తం సెలక్షన్స్

అన్ని కేటగిరీలలో

2800

and many more...

ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణా లోపాలు ఉంటే సవ్వరించడంతో మా దృష్టికి తీసుకురాగలరు

నారాయణ విద్యాసంస్థలు

'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

శనివారం 15-6-2019

సంపుటి: 12

సంచిక: 84

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో.. తెలుగు రాష్ట్రాలకు వచ్చిన టాప్ 5 లో 5 ర్యాంకులూ శ్రీచైతన్య రెండేళ్ళ క్లాస్‌రూం విద్యార్థుల కైవసం

ఇక జగమంతా 'శ్రీచైతన్య ఐఐటీ' చదువుల విప్లవం

JEE-ADVANCED 2019 RESULTS

All-India SC Category **1** Rank

All-India Open Category **4** Rank

తెలంగాణ స్టేట్ 1st

Sri Chtanya School Student

ఆలిండియా 1వ ర్యాంకు (ఎస్‌సి) సంజిత్ విప్రా (హా.నెం. 1054180) అభినందిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డా॥ బి.ఎస్. రావు గారు

ఆలిండియా ఓపెన్ కేటగిరి 4వ ర్యాంకు సాధించిన గిల్లెల్ల ఆకాష్‌రెడ్డి (హా.నెం. 6141146) ను అభినందిస్తున్న అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ గారు

All-India **5** Open Category — BATTEPATI KARTHIKEYA, H.T. No. 6119205

All-India **7** Open Category — KAUSTUBH DIGHE, H.T. No. 1016196*

All-India **8** Open Category — THIVESH CHANDRA M, H.T. No. 6152147

All-India **12** Open Category — AMIT RAJARAMAN, H.T. No. 6151247

All-India **13** Open Category — G V KRISHNA SURYA LIKHITH, H.T. No. 6045197

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100 లోపు 31 ర్యాంకులు శ్రీచైతన్యవే

Rank	Name	H.T.No.
16	PAARTH JAIN	2072075*
19	VAIBHAV AGGARWAL	2066074*
21 (Sri Chtanya School Student)	P VEDA PRANAV	6116146
23	D S S HETHAHAVYA	6124145
27	VISHWANTH K	6124213
31	SAVYASACH REDDY E	6152149
38	RAJDEEP SINGH D	2006432*
39	P HITESH KUMAR	6137146
40	AKASH CHERUKURI	6140162
43	J MUKESH REDDY	6116150
44	S SAI VIGNA	6150001
45	SAMBIT BEHERA	1054180*
47	VISHNUVARDHAN A	6132148
50	P BHARANI KUMAR	6053180
53	G KRISHAN GUPTA	2066066*
57	N CHAITHANYA	6140171
63 (Sri Chtanya School Student)	K KARTHIKEYA REDDY	6119148
64 (Sri Chtanya School Student)	A KRANTHI CHANDRA	6116172
65 (Sri Chtanya School Student)	K RAVI SRI TEJA	6045196
81 (Sri Chtanya School Student)	V BHARAT CHANDU	6151146
84 (Sri Chtanya School Student)	A ABHIJITH REDDY	6142147
87	ARPIT CHAUHAN	2079112*
92 (Sri Chtanya School Student)	N VENKATA KARTHEEK	6051208
96	A MANOJ VARMA	6143149
100	K SREEMAN REDDY	6049205

All-India All Category: **87** Ranks in Top 100

All-India All Category: **562** Ranks in Top 1000

4 శ్రీచైతన్య స్కూల్ నుండి ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 5 ర్యాంకులతో పాటు 1000లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు **53**

2770 Total Qualified Ranks

శ్రీచైతన్య IIT అకాడమి

కోట్లాది రూపాయల జీతాలతో.. చైనా ప్రోగ్రామ్ ఫ్యాకల్టీతో.. సామాన్యవిద్యార్థులను సైతం ఐఐటీయన్లుగా మారుస్తున్న

హైదరాబాద్ శ్రీచైతన్య చైనా & IPL SUPER 60 ప్రోగ్రాముల అద్భుత విజయం

All-India All Category Ranks below Top 10 in JEE-Advanced 2019

2 4 5 6 7 8 9 10

ANIRUDH GUPTA H.T. No. 7001011 | VANSH BANSAL H.T. No. 7001006 | P PRASANTH H.T. No. 6012145* | R SAATHWICK REDDY H.T. No. 6041229* | ALLADI AJAY H.T. No. 6020383 | B SATHWICK REDDY H.T. No. 6139185* | P CHERRITH REDDY H.T. No. 6151181* | M VAMSI KRISHNA REDDY H.T. No. 6045314*

ఒక్క హైదరాబాద్ నుండే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల సంఖ్య **1334**

జేఈఈ అడ్వాన్స్‌డ్ టాప్ ర్యాంకర్లతో ఆనందాన్ని పంచుకుంటున్న శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ

All-India All Category Ranks below Top 1000 in JEE-Advanced 2019

102 ADIT KHOKAR, H.T.No. 7022353
113 K.SRAVANKUMAR, H.T.No. 6125179
114 ARKA DAS, H.T.No. 2054064*
115 KSHITIJ RAI, H.T.No. 6042200
121 M. ARYAN, H.T.No. 2056042*
125 G.H.KASYAP, H.T.No. 6043199
135 P. RISHIK, H.T.No. 6138148
149 R. SAATHWICK, H.T.No. 6041229
150 A. AJAY, H.T.No. 6020383
151 G. SANJAY, H.T.No. 6146171
152 B. SATHVICK, H.T.No. 6139185
153 K. BANSAL, H.T.No. 7022044
156 I.S.L.SHREYA, H.T.No. 6043039
163 P. CHERRITH, H.T.No. 6151181
164 B. CHETAN, H.T.No. 6049407
166 T.B.SHASHANK, H.T.No. 6046209
167 B. Y.GOWTHAM, H.T.No. 6138150
168 KRITIN, H.T.No. 2077278*
169 SRIRAM GOUTAM P, H.T.No. 6118147
171 G.BHANU DATTA, H.T.No. 6043290
172 B. PRANAV, H.T.No. 6139148
174 M. VAMSI KRISHNA, H.T.No. 6045314
184 D.G.HEEMMANSHU, H.T.No. 6133242
188 E.A.SRIRAM, H.T.No. 6049260
194 TARUN K, H.T.No. 4040075*
199 P. RAMYASRI, H.T.No. 6129048
203 L.S.H.VARDHAN, H.T.No. 6042202
204 Y.J.PHANI SAI, H.T.No. 6126336
207 S.PRANAY VARMA, H.T.No. 6143150
213 CH.PAVAN SAI, H.T.No. 6131184
215 B SAI VAMSHI, H.T.No. 6048185
220 AKSHAT GOEL, H.T.No. 7003170
224 M. SATWIK, H.T.No. 6126947
247 RUPINDER G, H.T.No. 7017258*
267 DISHANK JINDAL, H.T.No. 7022175
281 R.AMITH VARMA, H.T.No. 6145237
287 R. ASHWAMEGH, H.T.No. 2067088*
290 Y.PRATHYUSHA, H.T.No. 6119051
293 KONDA RENU, H.T.No. 6043079
294 M.DILEEP KUMAR, H.T.No. 6115230
307 D.S.N.A. VARDHAN, H.T.No. 6042589
312 S.RITEESH, H.T.No. 6046254
317 C.V.S.YASWANTH, H.T.No. 6048208
320 PARASA SHREYAS, H.T.No. 6151179
323 O.ABHINAV, H.T.No. 6145181
324 RAVI SIRI RAM, H.T.No. 6046180
331 V. KRISHNA SAI, H.T.No. 6138165
332 K.BHANU PRAKASH, H.T.No. 6047259
337 ANIKET A, H.T.No. 2066039*
346 V. SAI GOKUL, H.T.No. 6131172
347 ANEESH D, H.T.No. 6112058349
350 K. VIJAY KUMAR, H.T.No. 6060295
369 P.RAHUL KRISHNA, H.T.No. 6052206
380 S.ARYAN SANTOSH, H.T.No. 6113598
389 GATTU KARTHIK, H.T.No. 6134149
396 G.K.KAUSHIK, H.T.No. 6060228
398 G L NARAYANA, H.T.No. 6062324
400 SANA JASWANTH, H.T.No. 6136208
403 S K VIGNESH, H.T.No. 6128170
406 D.S.CHANDRA SAI, H.T.No. 6044031
412 PUTTA JAIDEEP, H.T.No. 6043291
416 B.INDRASENA, H.T.No. 6058144
418 G.RITVIK GJAS, H.T.No. 6140213
420 MEGHANA DEVRAJ, H.T.No. 6131022
425 N.KAILASH, H.T.No. 6050242
428 PARASHAR AARYA, H.T.No. 6148018
445 T.THARUN TEJ, H.T.No. 6042203
448 B.KARTHEEK, H.T.No. 6050233
462 P.N. HARI TEJA, H.T.No. 6150177
468 G.SIVA TANUJ, H.T.No. 6042181
473 ARYAN LADDHA, H.T.No. 6144173
476 J JEFFIN BIJU, H.T.No. 1029101
478 V.CHANDRAHAAS, H.T.No. 6045292
481 A.SAI SRI DATTA, H.T.No. 6120151
492 G. SANTOSH, H.T.No. 6125243
499 N.KHYATEESWAR, H.T.No. 6114215
505 R.SAI GAUTHAM, H.T.No. 6128147
523 ANIRUDH GUPTA, H.T.No. 7001011
524 T.G. GAGANDEEP, H.T.No. 6040233
529 V.ADITYA, H.T.No. 6142156
534 A. MANOHAR, H.T.No. 6127145
541 V.INDRAHAS, H.T.No. 6117176
564 G. SATHVIKA, H.T.No. 6048048
576 SK.MD.SAYEED, H.T.No. 6050215
583 P.V.S.PREETHAM, H.T.No. 6044241
595 M. AADARSH, H.T.No. 6123167
611 K.RITHVIK, H.T.No. 6153176
617 ISHAN GOEL, H.T.No. 7000188
623 V.HARSHITH, H.T.No. 6131173
632 M TARUN RAM, H.T.No. 6146196
637 M.S.PRAKASH, H.T.No. 6120173
639 G.NIHAL, H.T.No. 1027328
641 SHONE P, H.T.No. 8154200067
649 G. V.NISHANT, H.T.No. 6142136
654 P.S.S. AMARSH, H.T.No. 6144226
661 JILUGU SRIKAR, H.T.No. 6059047
666 P.PRASANTH, H.T.No. 6012145
667 U.SEHOURBEY, H.T.No. 6120175
688 T. M.V.SRI GANESH, H.T.No. 6051209
690 Y GADE SPURTHI, H.T.No. 6125008
700 P.HEMANTH, H.T.No. 6012185
710 A.AKHIL, H.T.No. 6128215
711 R SUDHAMSH H.T.No. 6135132
716 C SAI SAKETHIKA, H.T.No. 1022032
727 P.RAHUL, H.T.No. 6130105
742 V.V.SAINIKITH, H.T.No. 6145195
747 G.YASWANTH, H.T.No. 6046253
764 G.V.S.SAINATH, H.T.No. 6120227
792 M.TEJESH, H.T.No. 6011165
811 N.V.S.GANGADHAR, H.T.No. 6062229
813 B.DHANUSH BABU, H.T.No. 6043362
825 T.V.S.M.SYAM, H.T.No. 6015094
827 G.JOEL MOSSES, H.T.No. 6009175
829 V.PRANAY, H.T.No. 6120225
837 K.M.S.G.SHANKAR, H.T.No. 6152046
839 Y.SATHWIK, H.T.No. 6129175
857 S.SHASHANK, H.T.No. 6143218
859 P.VISHNU VARDHAN, H.T.No. 6114171
860 D.SAI ASHWITH, H.T.No. 6120299
869 B LEELA KRISHNA, H.T.No. 6043325
871 V.N.S. PRATHIK, H.T.No. 6139181
876 PARAG BAJAJ, H.T.No. 8711200041
888 B.UDAY KIRAN, H.T.No. 6042227
909 T.N.S.D.REVANTH, H.T.No. 6049214
911 C.MANIPAL, H.T.No. 6151237
921 B PRASANTH SAI, H.T.No. 5003356
923 K.GOWTHAM SAI, H.T.No. 6052276
940 K.AAKASH REDDY, H.T.No. 6139234
946 C.SRI RAM VARMA, H.T.No. 6124162
947 M. SUSHANTH, H.T.No. 6134167
949 S. SAI ANEESH, H.T.No. 6056220
950 A. ABHINAV REDDY, H.T.No. 6148139
955 K. V.S. ABHIRAM, H.T.No. 6148136
962 D. V.PAVAN KUMAR, H.T.No. 6121281
964 S. N.S.S.BHAGAVAN, H.T.No. 6041223
965 A ASHWIN SAI, H.T.No. 6130155
972 B.B.V.S.S.PRUTHAVI, H.T.No. 6149260
978 M.ROHAN RAJ, H.T.No. 6141156
987 ARASTU, H.T.No. 7020031
990 . SHREYANSH GOYAL, H.T.No. 6137095

*OLP

LONG-TERM 2020

100% వరకు మెరిట్ స్కాలర్‌షిప్ అవకాశం*

JEE-MAIN ర్యాంక్ (AIR)	ఫీజు రాయితీ	AP/TS EAMCET State ర్యాంక్	ఫీజు రాయితీ	JEE-ADVANCED ర్యాంక్ (AIR)	ఫీజు రాయితీ
10వేల లోపు	100%	15వేల లోపు	100%	15వేల లోపు	100%
10001-15000	75%	15001-20000	75%	15001-20000	75%
15001-20000	60%	20001-25000	60%	20001-25000	60%
21001-30000	50%	30000-40000	50%	శ్రీచైతన్యలో చదివిన విద్యార్థులకు రూ. 10,000/- అదనపు ఫీజు రాయితీ	
30001-50000	25%	40వేల పైన	25%		

*Conditions Apply

అడ్మిషన్లు జరుగుచున్నవి — క్లాసులు ప్రారంభం: 24-06-2019

Hyderabad (Rayadurgam & Kondapur) : 9177214167 (Boys), 9177046533 (Girls)
Nallakunta DD Colony : 9177551685 / 8096106161
Vijayawada : 9704065666 / 9701911666
Vizag : 9177204719 / 9177639378

- SC/ST/PH JEE-MAIN / Advanced లో అర్హత పొందిన విద్యార్థులకు 50% ఫీజు రాయితీ
- ఏ విద్యార్థి అయినా JEE-Main, Advanced రెండింటిలో అర్హత సాధించినట్లయితే ఎక్కువ ఫీజు రాయితీ అవకాశాన్ని పరిగణించబడును.
- ఫ్రీ సీటుకు అర్హత పొందిన హాస్టల్ విద్యార్థులకు 25వేలు, డే-స్కాలర్స్ విద్యార్థులకు 10 వేలు నాన్ రిఫండబుల్ కాషన్ డిపాజిట్ తప్పనిసరి.

శ్రీచైతన్య IIT అకాడమి

Web: www.srichaitanya.net | Call : 040 66060606 | E mail : webmaster@srichaitanya.net

Telangana • Andhra Pradesh • New Delhi • Jharkhand • Chhattisgarh • Bihar • Himachal Pradesh • Karnataka • Uttar Pradesh • Tamil Nadu • Maharashtra • Chandigarh • West Bengal

'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 84

శనివారం 15-6-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

లీజుకు షి'కారు'

లీజింగ్ రంగంలోకి ఎంట్రీ ఇస్తున్న వాహన తయారీ కంపెనీలు - బిజినెస్‌లో

ఆడుతూ... పాడుతూ...

ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో విజయం - స్పోర్ట్స్‌లో

ఆ దేశాలను బాధ్యుల్ని చేయాలి

- ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశాలపై ప్రధాని మోదీ
- ఇమ్రాన్, మోదీ పలకరింపులు

- వివరాలు 9లో

'బల్క్' పంపారో.. బుక్కయిపోతారు!

- కొత్త నిబంధనలు రూపొందించిన వాట్సాప్
- దుర్వినియోగ పరిచినా చట్టపరమైన చర్యలు

- వివరాలు 9లో

జార్ఖండ్‌లో మావోల పంజా..

- మావో కాల్పుల్లో అయిదుగురు పోలీసుల మృతి
- ఛత్తీస్‌లో ఇద్దరు మావోల ఎన్‌కౌంటర్

- వివరాలు 9లో

కాళేశ్వరం ప్రారంభోత్సవానికి రండి..

మహారాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌కు కేసీఆర్ ఆహ్వానం

- వివరాలు 2లో

శుక్రవారం ముంబైలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌ను కలసి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్న సీఎం కేసీఆర్

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు...

'తెలుగు' వెలుగు

టాప్ టెన్‌లో ముగ్గురు తెలుగు విద్యార్థులకు ర్యాంకులు

- తెలంగాణకు చెందిన ఆకాశ్‌రెడ్డికి జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు
- ఆలిండియా 5వ ర్యాంకు సాధించిన ఏపీ విద్యార్థి బట్టేపాటి కార్తికేయ
- 8వ ర్యాంకు సాధించిన ఏపీవాసి ఎం. తివేశ్‌చంద్ర
- టాప్ 100లో 30 ర్యాంకులు హైదరాబాద్ జోన్ విద్యార్థులవే
- హైదరాబాద్ ఐఐటీ జోన్ పరిధిలో 8,287 మంది, మొత్తంగా అర్హత సాధించిన వారు 38,705 మంది

సాక్షి, హైదరాబాద్

దేశంలోని వివిధ ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2019 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. టాప్-10 ర్యాంకుల్లో మూడు ర్యాంకులను సొంతం చేసుకున్నారు. తెలంగాణలోని వనపర్తి జిల్లాకు చెందిన గిల్లెల ఆకాశ్‌రెడ్డి జాతీయ స్థాయిలో నాలుగో ర్యాంకును సాధించగా ఏపీలోని నెల్లూరు జిల్లాకు చెందిన బట్టేపాటి కార్తికేయ ఆలిండియా 5వ ర్యాంకును, ఏపీకే చెందిన ఎం. తివేశ్‌చంద్ర 8వ ర్యాంకును సాధించాడు. అలాగే టాప్- 100లో 30 ర్యాంకులను, టాప్-500లో 132 ర్యాంకులను హైదరాబాద్ ఐఐటీ జోన్ పరిధిలోని మిగతా 2వ పేజీలో ▶

జేఈఈ టాపర్ కార్తికేయ - 9లో

ఆకాశ్ రెడ్డి(4వ ర్యాంక్)

బి.కార్తికేయ(5వ ర్యాంక్)

తివేశ్ చంద్ర(8వ ర్యాంక్)

చట్టాన్ని ఉల్లంఘిస్తే ఇంటికే!

- 'మున్సిపల్'కు పదును.. అవినీతి పాలకవర్గాల రద్దు
- జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల తొలగింపు
- కొత్త మున్సిపల్ చట్ట నిబంధనల్లో పొందుపరచనున్న ప్రభుత్వం

- వివరాలు 5లో

నిజాం షుగర్స్ అమ్మకానికి ఓకే

- లిక్విడేషన్ చేసి అప్పులు చెల్లించాలని ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులు
- పునరుద్ధరణపై ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన ట్రిబ్యునల్ బెంచ్ -12లో

ఇప్పుడు 4 సంతూర్ 'సాండల్ మరియు ఆల్మండ్ మిల్క్' సబ్బులతో పొందండి రూ. 10/- విలువ గల 1 స్పూన్ ఉచితంగా*

*పరుపులు వర్తిస్తాయి. పరుకు ఉన్నంత వరకు మాత్రమే ఆఫర్ చెల్లుతుంది. ఆఫర్ కేవలం ఎంపిక చేయబడిన మర్చాండైజ్ పై మాత్రమే చెల్లుతుంది. కేవలం MRP విలువ పై మాత్రమే ఉచిత మర్చాండైజ్ జారీ చేయబడతాయి. ఈ ఆఫర్ లేకుండా కూడా మర్చాండైజ్ లభిస్తాయి. ఆఫర్ పొందడానికి 2 బిల్లులు/ఆఫర్లని కలపరాదు. కూపన్ నియమ మరియు నిబంధనలు కూపన్‌లో పేర్కొనబడ్డాయి. తదుపరి వివరాల కోసం స్టోర్ సిబ్బందిని అడగండి.

18న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- సుదీర్ఘ కాలం అనంతరం భేటీ కానున్న కేబినెట్
- మున్సిపల్, రెవన్యూ చట్టాలపై చర్చించే అవకాశం
- 19న టీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 18న ప్రగతిభవన్‌లో రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరగనుంది. వరుస ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడుతూ వస్తున్న మంత్రిమండలి సమావేశం 4 నెలల సుదీర్ఘ సమయం తర్వాత భేటీ కానుంది. రెండోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశం జనవరి 7న జరిగింది. తిరిగి ఫిబ్రవరి 21న రెండోసారి మంత్రివర్గం సమావేశమైంది. ఆ తర్వాత లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలు రావడంతో మంత్రివర్గ సమావేశం వాయిదా పడుతూ వచ్చింది. గత నెల 28న మంత్రిమండలి సమావేశం నిర్వహించాలని భావించినా.. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో వాయిదా పడింది. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగిసిపోవడంతో 18న మంత్రివర్గ సమావేశం కానుంది. ఈ సమావేశంలో కొత్త మున్సిపల్, రెవెన్యూ చట్టాలకు సంబంధించిన చర్చించే అవకాశముంది.

పెండింగ్‌లో అనేక పనులు

గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు వరుసగా ఎన్నికలు జరగడంతో పలు శాఖలకు సంబంధించిన చాలా అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆయా శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. 18న జరిగే కేబినెట్ భేటీలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చ జరిగే అవకాశముంది. ఇటీవల ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించిన నేపథ్యంలో.. మంగళవారం జరిగే మంత్రిమండలి భేటీపై ఆసక్తి నెలకొంది. జూలై 1 నుంచి నుంచి ఆసరా ఫించన్ల పెంపును అమలు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మంత్రిమండలి ఆమోదించాల్సి ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం, నీటిపారుదల ప్రాజెక్టుల వ్యయ పరిమితికి సంబంధించి గతంలో జారీ చేసిన జీవో 46 కాలపరిమితి పొడిగింపు తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

19న టీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ఈ నెల 19న టీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. దీనికి పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు వంటి అంశాలు కార్యవర్గ సమావేశంలో చర్చకు రావచ్చు.

అభివృద్ధి పనులకు అటవీ భూమి బదలాయింపు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ తాగునీటి సరఫరా ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్ సర్కిల్ పరిధిలో (పెద్దపల్లి, రామగుండం) పైప్‌లైన్లు, నిర్మాణాలు, రోడ్డు నిర్మాణం కోసం కరీంనగర్ (తూర్పు) డివిజన్‌లోని 4.972 హెక్టార్ల అటవీ భూమిని బదలాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అటవీ చట్టంలో నిర్దేశించిన షరతులు పాటించాలన్న నిబంధనలకు అనుగుణంగా ఈ బదలాయింపునకు సంబంధించి గత నెలలో కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతిని చ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు ఆమోదం తెలిపింది.

ఆదిలాబాద్ జిల్లాలో 2.99 హెక్టార్లు...

ఆదిలాబాద్ జిల్లాలోని 2.99 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు బదలాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ జిల్లాలోని జైపూర్ (మండలం, గ్రామం)లోని థర్మల్ పవర్ ప్రాజెక్టు కోసం ప్రాణహిత నది నుంచి నీటి సరఫరా కోసం పైప్‌లైన్ వేసేందుకు ఈ బదలాయింపు చేశారు. ఈ మేరకు బదలాయించిన భూమిని అటవీ చట్టంలోని నియమ నిబంధనలను పాటిస్తూ ఉపయోగించాలని ప్రభుత్వం సూచించింది. ఈ అటవీ భూముల బదలాయింపులపై శుక్రవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా ఉత్తర్వులిచ్చారు.

ఎంపీడీవోలను యథాతథ స్థానాలకు బదిలీ చేయాలి

- మంత్రి ఎర్రబెల్లికి పీఆర్‌లోని వివిధ సంఘాల విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల నియమావళి దృష్ట్యా బదిలీ చేసిన ఎంపీడీవోలను తిరిగి యథాతథ స్థానాలకు బదిలీ చేయాలని, పంచాయతీరాజ్ (పీఆర్) శాఖలోని సిబ్బందికి, అధికారుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్ శాఖలోని సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు రాష్ట్ర సీఈవో, డిప్యూటీ సీఈవోల సంఘం, ఎంపీడీవో అసోసియేషన్, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం శుక్రవారం మంత్రి ఎర్రబెల్లిని కలసి విజ్ఞప్తి చేశాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని అన్ని విభాగాల్లోని ఖాళీలను ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పించి నియమించాలని కోరారు. డిప్యూటేషన్‌పై పీఆర్ శాఖలో పనిచేస్తున్న ఇతర శాఖల ఉద్యోగులను తిరిగి వారి శాఖలకు పంపాలన్నారు. ఎంపీడీవో ఖాళీలను త్వరితగతిన ఫీడర్ కేటగిరీలైన సూపరింటెండెంట్, ఈవో (పీఆర్,ఆర్‌డి)లకు పదోన్నతి కల్పించడం ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లా, మండల పరిషత్‌లు ఏర్పాటవుతున్న సందర్భంగా వివిధ స్థాయిల్లోని ఖాళీలను వెంటనే కిందిస్థాయి ఉద్యోగులకు పదోన్నతుల కల్పన ద్వారా నియమించాలని కోరారు. మంత్రిని కలసి వినతి పత్రం ఇచ్చినవారిలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బి.రాఘవేందర్‌రావు, ఎం.శ్రీనివాస్ శ్రీనివాసరావు, కృష్ణన్, దిలీప్‌కుమార్, గోపాలరావు, గోపాల్‌నాయక్, కె.నర్సింహులు,దేవేందర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం ముంబైలోని రాజ్‌భవన్‌లో మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావును కలసి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం కేసీఆర్. ● మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో సమావేశమైన సీఎం కేసీఆర్ బృందం

కాళేశ్వరం ప్రారంభోత్సవానికి రండి

- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌కు కేసీఆర్ ఆహ్వానం
- ముంబై వెళ్లి స్వయంగా పిలిచిన తెలంగాణ సీఎం
- గవర్నర్ విద్యాసాగర్‌రావునూ ఆహ్వానించిన టీఆర్ఎస్ అధినేత

సాక్షి, ముంబై: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావాలని మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ను సీఎం కేసీఆర్ ఆహ్వానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మహారాష్ట్రతో కుదుర్చుకున్న ఒప్పందం కీలకం కావడంతో ఆ రాష్ట్ర సీఎంను ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం ముంబై వెళ్లారు. తొలుత రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ విద్యాసాగర్‌రావుతో భేటీ అయ్యారు. ఈనెల 21న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్నెపల్లి వద్ద ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా రావాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో సమావేశమయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మీ సహకారం మరవలేదని పేర్కొంటూ ఫడ్నవిస్‌ను సత్కరించారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. కేసీఆర్ వెంట మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'తెలుగు' వెలుగు

▶ మొదటి పేజీ తరువాయి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పరిధిలోని విద్యార్థులు సాధించారు. టాప్-1000 ర్యాంకుల్లో తెలుగు విద్యార్థులే దాదాపు 300 మంది వరకు ఉంటారని విద్యా సంస్థలు చెబుతున్నాయి. ఆలిండియా టాపర్‌గా మహారాష్ట్రలోని బల్లార్‌పూర్‌కు చెందిన గుప్తా కార్తికేయ చంద్రేశ్ 372 మార్కులకుగాను 346 మార్కులను సాధించి జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచాడు. 2వ ర్యాంకును అలహాబాద్‌కు చెందిన హిమాన్షు గౌరవ్‌సింగ్ సాధించగా 3వ ర్యాంకును ఢిల్లీకి చెందిన అర్చిత్ బబ్నా సాధించారు. 308 మార్కులతో జాతీయ స్థాయిలో 10వ ర్యాంకు సాధించిన ఐఐటీ బాంబే జోన్ పరిధి ప్రాంతానికి చెందిన షబ్నం సాహే బాలికల కేటగిరీలో టాపర్‌గా నిలిచారు.

38,705 మంది అర్హులు...

ఐఐటీల్లో ప్రవేశాల కోసం గత నెల 27వ తేదీ నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఐఐటీ రూర్కీ శుక్రవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఈ పరీక్ష రాసేందుకు 2.45 లక్షల మంది విద్యార్థులకు అర్హత కల్పించగా పరీక్ష రాసేందుకు 1,74,432 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 1,61,319 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో 38,705 మంది అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించారు. అర్హత సాధించిన వారిలో 33,349 మంది బాలురు ఉండగా 5,336 మంది బాలికలు ఉన్నారు.

ఇబ్బందులు పెట్టిన సాంకేతిక సమస్యలు...

ఫలితాల వెబ్‌సైట్‌కు సంబంధించి తలెత్తిన సాంకేతిక సమస్యలతో విద్యార్థులు శుక్రవారం ఉదయం నుంచి అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉదయం 10 గంటలకే ఫలితాలు విడుదల అవుతాయని విద్యార్థులు వేచి చూసినా వెబ్‌సైట్‌లో ఫలితాల లింకు అందుబాటులోకి వచ్చాక సమస్యలు తలెత్తడంతో ఫలితాలు మధ్యాహ్నం చూసుకోవాలని ఐఐటీ రూర్కీ తమ వెబ్‌సైట్‌లో మెసేజ్ పెట్టింది. ఆ తరువాత మళ్లీ సమస్యలు రావడంతో సాయంత్రం 4 గంటల తరువాత ఫలితాలు చూసుకోవాలని పేర్కొంది. ఎట్టకేలకు సాయంత్రం 5 గంటలకు ఫలితాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

అర్హుల్లో రెండో స్థానంలో ఐఐటీ హైదరాబాద్ జోన్...

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులు ఢిల్లీ ఐఐటీ జోన్ పరిధికి చెందినవారే ఉండగా రెండో స్థానంలో ఐఐటీ హైదరాబాద్ జోన్ పరిధిలోని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన 38,705 మంది విద్యార్థుల్లో ఢిల్లీ జోన్ పరిధిలోని ప్రాంతాలకు చెందిన 9,477 మంది అర్హత సాధించగా ఐఐటీ హైదరాబాద్ జోన్ పరిధిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రాంతాలకు చెందిన 8,287 మంది విద్యార్థులు అర్హత సాధించారు. మూడో స్థానంలో ఐఐటీ బాంబే పరిధిలోని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 6,140 మంది అర్హత సాధించారు.

హైదరాబాద్ ఐఐటీ జోన్ పరిధిలో టాపర్లు వీరే..

టాప్ ర్యాంకుల సాధించిన విద్యార్థుల్లో ఐఐటీ జోన్లవారీగా ఐదేసి మంది వివరాలను ఐఐటీ రూర్కీ ప్రకటించింది. అందులో హైదరాబాద్ ఐఐటీ జోన్ పరిధిలో గిల్లెల ఆకాశ్‌రెడ్డి 4వ ర్యాంకు సాధించగా 5వ ర్యాంకును బట్టేపాటి కార్తికేయ సాధించారు. కౌస్తుబ్ డీఘే 7వ ర్యాంకు సాధించగా, ఎం. తివేశ్ చంద్ర 8వ ర్యాంకు, అమిత్ రాజారామన్ 12వ ర్యాంకు, గుంపర్తి వెంకటకృష్ణ సూర్య లిఖిత్ 13వ ర్యాంకు సాధించారు. మరోవైపు జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించిన గిల్లెల ఆకాశ్‌రెడ్డి హైదరాబాద్ ఐఐటీ జోన్ పరిధిలో బాలుర కేటగిరీలో టాపర్‌గా నిలవగా జాతీయ స్థాయిలో 44వ ర్యాంకు సాధించిన సూరపనేని సాయి విగ్న 44 బాలికల కేటగిరీలో హైదరాబాద్ ఐఐటీ జోన్‌లో టాపర్‌గా నిలిచారు.

ఏఏటీకి దరఖాస్తులు...

ఆర్కిటెక్చర్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టుకు (ఏఏటీ) రిజిస్ట్రేషన్లను ఐఐటీ రూర్కీ ప్రారంభించింది. విద్యార్థులు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొంది.

ఐఐటీల జోన్ల వారీగా అర్హుల వివరాలు...

జోన్	జోన్ టాపర్	ఆలిండియా ర్యాంకు	జోన్‌లో టాపర్ల సంఖ్య			మొత్తం అర్హులు
--	--	--	10లోపు	110లోపు	500లోపు	--
బాంబే	గుప్తా కార్తికేయ	1	3	14	95	6,140
ఢిల్లీ	హిమాన్షు గౌరవ్ సింగ్	2	4	29	167	9,477
గౌహతి	ప్రదీప్త పరాగ్ బోర	28	0	2	4	1,822
కాన్పూర్	ధ్రువ్ అరోరా	24	0	7	20	4,515
ఖరగ్‌పూర్	గుడిపాటి అనికేత్	29	0	10	28	4,525
హైదరాబాద్	గిల్లెల ఆకాశ్‌రెడ్డి	4	3	30	132	8,287
రూర్కీ	జయేష్ సింగ్లా	17	0	8	54	3,939
మొత్తం	---	--	10	100	500	38,705

అడ్వాన్స్‌డ్‌లో కేటగిరీలవారీగా అర్హులు వీరే..

కేటగిరీ	రిజిస్టర్డ్	హాజరు	అర్హులు	వికలాంగులు (రిజిస్టర్డ్ - హాజరు - అర్హులు)			మొత్తంఅర్హులు
జనరల్	53,704	50,475	15,329	971	851	237	15,566
జనరల్ (ఈడబ్ల్యూఎస్)	16,604	15,703	3,612	73	66	24	3,636
ఓబీసీ నాన్ క్రీమీలేయర్	62,213	57,543	7,526	681	598	125	7,651
ఎస్సీ	27,862	25,343	8,742	119	96	16	8,758
ఎస్టీ	12,152	10,598	3,084	53	46	10	3,094
మొత్తం	--	--	--	--	--	--	38,705

ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయి టాపర్లుగా నిలిచిన తెలుగు తేజాలు..

పేరు	జాతీయ ర్యాంకు
గిల్లెల ఆకాశ్‌రెడ్డి	4
బట్టేపాటి కార్తికేయ	5
ఎం. తివేశ్‌చంద్ర	8
జీవీకే సూర్య లిఖిత్	13
వేద ప్రణవ్	21
విశ్వంత్	27
ముఖేశ్‌రెడ్డి	43
సూరపనేని సాయి విగ్న	44
భరణి కుమార్	58
క్రాంతి చంద్రారెడ్డి	64
రవి శ్రీతేజ	65
భరత్‌చంద్	81
అభిజిత్‌రెడ్డి	84
ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో...	
డి.చంద్రశేఖర	
ఎస్ఎస్ హేతహవ్య	1
శ్రీమాన్‌రెడ్డి	4
సాత్విక్‌రెడ్డి	6
అజయ్	7

టాపర్ల అభిప్రాయాలు..

సాఫ్ట్‌వేర్ కంపెనీ పెడతా...

అమ్మానాన్నల ప్రోత్సాహంతో ప్రతిరోజూ కనీసం 12 గంటలు చదివా. నా కష్టానికి ప్రతిఫలంగా మంచి ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్, ఎంటెక్ చేసి సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టి కొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే నా లక్ష్యం.

– ఆకాశ్‌రెడ్డి, జేఈఈ అడ్వాన్స్‌డ్ 4వ ర్యాంకర్

సివిల్స్ కోసం ప్రిపేర్ అవుతా..

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 5వ ర్యాంకు రావడం ఆనందంగా ఉంది. ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ చేస్తా. ఆ తరువాత సివిల్స్ కోసం ప్రిపేర్ అవుతా. లేదంటే ఉద్యోగం చేస్తా.

– బట్టేపాటి కార్తికేయ, 5వ ర్యాంకర్

సివిల్ సర్వెంట్ కావాలని ఉంది

సివిల్ సర్వెంట్ కావాలన్నదే నా లక్ష్యం. అందుకోసం ఇప్పటి నుంచే కృషి చేస్తా. టాప్-10లో ర్యాంకు వస్తుందనుకున్నా. అయినా మంచి ర్యాంకే వచ్చింది. ఐఐటీ బాంబేలో బీటెక్ చేస్తా.

– సూర్య లిఖిత్, 13వ ర్యాంకర్

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో నారాయణ హవా

సాక్షి, హైదరాబాద్: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తమ విద్యార్థులు ర్యాంకుల పంట పండించారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పి.సింధూర నారాయణ, డైరెక్టర్ పి.శరణి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీలో సాతిండియా 1వ ర్యాంకుతోపాటు ఆలిండియా టాప్ టెన్‌లో 4, 5, 8, 9 ర్యాంకులు సాధించినట్టు వెల్లడించారు. ఆలిండియా అన్ని కేటగిరీల్లో టాప్ టెన్‌లో 17 ర్యాంకులు, టాప్-100లో 72 ర్యాంకులు కైవసం చేసుకున్నట్టు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా లక్షా 65వేల మది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షల్లో నారాయణ విద్యార్థులే అత్యధిక సంఖ్యలో విజయ దుందుభి మోగించారని తెలిపారు.

శ్రీచైతన్య సంచలన విజయం

సాక్షి, హైదరాబాద్: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తమ విద్యార్థులు సంచలన విజయం సాధించారని శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. ఓపెన్ కేటగిరీలో సాతిండియా 1వ ర్యాంకు, ఆలిండియాలో 4, 5, 7, 8, 12, 13 ర్యాంకులతోపాటు టాప్-10లోపు నాలుగు ర్యాంకులు, టాప్ 100లోపు 31 ర్యాంకులు సాధించినట్టు వెల్లడించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీ టాప్ ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాలకు 5 ర్యాంకులు రాగా, ఆ ఐదుగురూ శ్రీచైతన్య విద్యార్థులేనని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

జేఈఈ ఫలితాల్లో డా.కేకేఆర్ జయకేతనం

హైదరాబాద్: జేఈఈ అడ్వాన్స్‌డ్-2019 ఫలితాల్లో డా.కేకేఆర్ గౌతమ్ సూక్ల్స్ పూర్వ విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. డా.కేకేఆర్ గౌతమ్ స్కూల్స్‌లో ఐఐటీ ఫౌండేషన్ తీసుకున్న పూర్వ విద్యార్థులు జాతీయ స్థాయిలో 100లోపు 22 ర్యాంకులను సాధించినట్లు చైర్మన్ డా.కోటేశ్వరరావు తెలిపారు. సరైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకుల పటిష్ట శిక్షణే విద్యార్థుల విజయానికి కారణమని డైరెక్టర్లు అవినాశ్, శ్రీజ తెలిపారు. ర్యాంకుల సాధించిన విద్యార్థులను చైర్మన్ కోటేశ్వరరావు, డైరెక్టర్లు అభినందించారు.

'భాష్యం'ఆల్‌టైం రికార్డ్

హైదరాబాద్: భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ జాతీయ స్థాయిలో ఆల్‌టైం రికార్డ్ సృష్టించింది. భాష్యం విద్యార్థులు 150లోపు 10 ఆలిండియా ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించినట్లు చైర్మన్ రామకృష్ణ తెలిపారు. అలాగే జాతీయస్థాయిలో 500లోపు 26 ర్యాంకులు, 1,000లోపు 41 ర్యాంకులు, 2,000లోపు 74 ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ర్యాంకులు సాధిం చిన విద్యార్థులకు చైర్మన్, సీఈఓ హనుమంతరావు అభినందనలు తెలిపారు.

జేఈఈ ఫలితాల్లో ఎస్సార్ జయకేతనం

కాజీపేట అర్బన్: జేఈఈ (అడ్వాన్స్‌డ్) ఫలితాల్లో ఎస్సార్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయ కేతనం ఎగురవేశారని ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. హన్మకొండ పద్మాక్షి కాలనీలోని ఎస్సార్ విద్యాసంస్థల కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశానికి వెలువడిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తమ విద్యార్థులు పలువురు ర్యాంకులు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయిలో డి.రాజు 40వ ర్యాంకు, ఆర్.నిహారిక 44వ ర్యాంకు, ఆర్.హారిక 54వ ర్యాంకు సాధించగా 148, 154, 344, 410, 446, 521, 550, 591, 612, 698, 823, 853, 896, 900, 901, 1090, 1122, 1414, 1500, 1790, 1971వ ర్యాంకులను తమ విద్యార్థులు కైవసం చేసుకున్నారని వెల్లడించారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటేలా తీర్చిదిద్దేందుకు ఈ ఏడాది నుండి హైదరాబాద్, నల్లగొండల్లో ఎస్సార్ ప్రైమ్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుల విప్లవాన్ని తెస్తాం

'రాజన్న బడి బాట'లో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన

సాక్షి, అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్ది రాష్ట్రంలో చదువుల విప్లవం తెస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖల్ని మార్చేస్తామని చెప్పారు. శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాకలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'రాజన్న బడిబాట'లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యాశాఖ చేపట్టిన సామూహిక అక్షరాభ్యాసం సందర్భంగా చిన్నారుల చేత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలను బడికి పంపించే తల్లులకు 'అమ్మ ఒడి'పథకం కింద ఏటా రూ.15 వేలు చొప్పున అందజేస్తామని ప్రకటించారు. పాదయాత్రలో తాను ప్రతి తల్లికి, చెల్లికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 'ప్రతి తల్లికి అన్నగా తోడుంటా. మీ పిల్లలను బడికి పంపిస్తే చాలు. ఆ చిన్నారులకు మామగా నేను అండగా ఉంటా'అని భరోసా ఇచ్చారు.

... మీకు తప్ప మన వాళ్లందరికీ తెలుస్సార్!

టీఎస్ ఐసెట్ ఫలితాల విడుదల

- 92.01 శాతం ఉత్తీర్ణత... 20 లోపు ర్యాంకుల్లో పురుషులదే హవా
- ఏపీ వాసులు ఇద్దరికి చోటు.. అర్హత సాధించిన ఏడుగురు ట్రాన్స్‌జెండర్లు
- ఫలితాలను విడుదల చేసిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

కేయూ క్యాంపస్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు మే 23, 24వ తేదీల్లో నిర్వహించిన టీఎస్ ఐసెట్-2019 ఫలితాలు విడుదల య్యాయి. వరంగల్ అర్బన్ కాకతీయ యూని వర్సిటీ హాల్‌లో సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి.. కేయూ వీసీ ఆచార్య ఆర్.సాయన్న, ఐసెట్ కన్వీనర్ ఆచార్య సీహెచ్ రాజేశం, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తంతో కలిసి ఫలితాలను విడుదల చేశారు.

ఐసెట్ ఫలితాలను విడుదల చేస్తున్న పాపిరెడ్డి

92.01 శాతం ఉత్తీర్ణత..

టీఎస్ ఐసెట్‌కు మొత్తం 49,565 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 44,561మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పరీక్షలు రాశారు. వీరిలో 41,002మంది అభ్యర్థులు(92.01శాతం) ఉత్తీర్ణత సాధించారు. పురుషులు 22,362 మంది పరీక్షకు హాజరుకాగా 20,696 మంది (92.55శాతం), మహిళలు 22,191 మంది హాజరుకాగా 20,299 మంది (91,47 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇక ట్రాన్స్‌జెండర్స్ ఎనిమిది మందిలో ఏడుగురు (87.50 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఈ ఫలితాల్లో హైదరాబాద్ మల్కాజిగిరికి చెందిన మండవ హనీష్ సత్య 160 మార్కులు సాధించి మొదటి ర్యాంకు, హైదరాబాద్ మాచారానికి చెందిన ఎన్ ఎస్‌వీ.ప్రకాశ్‌రావు 159 మార్కులు సాధించి రెండో ర్యాంకు కైవసం చేసుకున్నారు. కాగా, 20 ర్యాంకుల్లోను అబ్బాయిలదే పైచేయిగా ఉంది. ఇక 5, 11, 19, 20వ ర్యాంకులు మహిళలు సాధించారు. కాకతీయ యూనివర్సిటీ ఎనిమిదోసారి టీఎస్ ఐసెట్‌ను విజయవంతంగా నిర్వహించడంపై వీసీ, రిజిస్ట్రార్, టీఎస్ ఐసెట్ కన్వీనర్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి అభినందించారు.

మొదటి 20 ర్యాంకర్ల వివరాలు

పేరు	మార్కులు	ర్యాంకు	ఏరియా
మండవ హనీష్ సత్య	160	01	మల్కాజ్‌గిరి, హైదరాబాద్
సూర్య ఉజ్వల్‌నూకల	159	02	నాచారం, హైదరాబాద్
గుజ్జుల ప్రద్యుమ్న రెడ్డి	155	03	తిలక్‌నగర్, హైదరాబాద్
తిరుమల సాయి సుమంత్	154	04	ఆర్మూర్, నిజామాబాద్
లిక్కి భార్గవి	151	05	కోదాడ, సూర్యాపేట
ప్రవీణ్‌రాజా మారోజు	151	06	వనస్థలిపురం, హైదరాబాద్
పవన్ వెంకట్ సాయి నిఖిల్	151	07	చందానగర్, హైదరాబాద్
మారెపల్లి ప్రశాంత్	151	08	కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం
సీజీ ఆదిత్య	150	09	కర్నూలు, ఆంధ్రప్రదేశ్
కె.వి నాగసత్య శ్రీ రాఘవేంద్ర	150	10	అత్తాపూర్, హైదరాబాద్
ఎన్ సుభా	149	11	కాళీమందిర్, హైదరాబాద్
అనీమ్ అఖిల్	149	12	భవానీనగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి
షేక్ నసీర్‌ఉద్దీన్	148	13	ప్రకాశం, ఆంధ్రప్రదేశ్
అమన్ జైన్	148	14	అయప్ప సొసైటీ, హైదరాబాద్
పాలడుగు శ్రీనివాస్	144	15	కోదాడ, సూర్యాపేట
అమీరీశెట్టి సందీప్	143	16	అశోక్ నగర్, కరీంనగర్
మహ్మద్ న దీమ్‌ఖాన్	143	17	అశోక్‌నగర్, కరీంనగర్
మహ్మద్ అమీర్ సొహైల్	143	18	మంగపేట, ములుగు
షేక్ సనా ఫర్హాన్	143	19	శ్రీరాంనగర్, సూర్యాపేట
మహిమ జహ్వార్	143	20	రామన్నపేట, వరంగల్ అర్బన్

నేడు శ్రీవారికి బంగారు హస్తాలు బహూకరణ

తిరుమల: కలియుగ వైకుంఠనాథుడికి శనివారం తమిళనాడుకు చెందిన తంగదొరై అనే భక్తుడు దాదాపు 5 కేజీల 200 గ్రాముల బంగారు హస్తాలు కానుకగా సమర్పించనున్నారు.

విషాదంలోనూ విజయం..

- టీఎస్ ఐసెట్‌లో మొదటి ర్యాంక్ సాధించిన హనీస్ సత్య
- 10 నెలల క్రితం తల్లి కల్యాణి గుండెపోటుతో మృతి
- ఫస్ట్ ర్యాంక్‌తో తల్లి ఆకాంక్షను నెరవేర్చిన కుమారుడు

హైదరాబాద్: పది నెలల క్రితం ఆ ఇంట్లో సంతోషాలు దూరమైనా.. ఆ విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. శుక్రవారం విడుదలైన ఐసెట్ ఫలితాల్లో మొదటి ర్యాంక్ సాధించి తన తల్లి ఆకాంక్షను నెరవేర్చాడు. వివరాలు.. హనుమాన్‌పేట్‌కు చెందిన రైల్వే ఉద్యోగి మండవ శ్రీనివాసరావు, కల్యాణి దంపతులు. వారికి కుమారుడు హనీస్ సత్య, కుమార్తె హర్షిత ఉన్నారు. శ్రీనివాసరావు భార్య కల్యాణి 10 నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. హనీస్ సత్య గండిపేటలోని ఎంజీఐటీలో ఇంజనీరింగ్ చదువుతుండగా.. హర్షిత శ్రీకాకుళంలో ఎంబీబీఎస్ చదువుతోంది. గత నెల 23న కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన ఐసెట్ పరీక్షకు హనీస్ సత్య హాజరయ్యాడు. శుక్రవారం విడుదలైన ఐసెట్ ఫలితాల్లో హనీస్ మొదటి ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా హనీస్‌సత్య మాట్లాడుతూ.. ఎంబీఏ చేసి మంచి బిజినెస్ అడ్మిని స్ట్రేటర్ అవ్వాలనుందని, ఉస్మానియా యూనివర్సిటీలో సీటు దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. హనీస్‌కు చదువంటే మొదటి నుంచి ఇష్టమని, మొదటి ర్యాంక్ తెచ్చుకొని తల్లి కోరికను తీర్చాడని తండ్రి శ్రీనివాసరావు, నాయనమ్మ వెంకటమ్మ అన్నారు.

కుమారుడు హనీస్ సత్యకు మిఠాయి తినిపిస్తున్న తండ్రి శ్రీనివాసరావు

శుక్రవారం సీఐఐ సదస్సులో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో సదస్సుకు హాజరైన ప్రతినిధులు

మౌలిక వసతులు మెరుగుపడాలి..

- అప్పుడే విదేశీ పర్యాటకులు వస్తారు
- గొప్ప పర్యాటక ప్రాంతాలున్నా వెనుకబడ్డాం
- సీఐఐ సదస్సులో వక్తలు

సాక్షి, హైదరాబాద్: 'సంప్రదాయ విధానాలు, ప్రత్యేక సంస్కృతి, అబ్బురపరిచే పర్యాటక ప్రాంతాలు, ఐటీ రంగంలో మనదైన ముద్ర.. అయినా పర్యాటకులను ఆకట్టుకోవటంలో మనం బాగా వెనుకబడి ఉన్నాం. తెలంగాణలో గొప్ప పర్యాటక ప్రాంతాలున్నాయని ప్రపంచానికి తెలియదు. వచ్చినా కనీస వసతులు కూడా ఉండవు. ఈ దృక్పథం మారితేనే మన పర్యాటకం అభివృద్ధి చెందుతుంది'అని భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల మేరకు వసతులు కల్పించటంతో పాటు ఇక్కడి పర్యాటక ప్రాంత వివరాలను ప్రపంచ దేశాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. తెలంగాణ పర్యాటక శాఖ సౌజన్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో సదస్సు జరిగింది. రాష్ట్ర పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన విదేశీ ప్రతినిదులు ఇక్కడి పర్యాటక ప్రాంతాలను చూసే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సీఐఐ మాజీ అధ్యక్షుడు వి.రాజన్న సూచించారు. హైదరాబాద్ నుంచి వరంగల్ లాంటి పెద్ద పట్టణాలకు హైస్పీడ్ రైల్ కనెక్టివిటీ అవసరమని అన్నారు. ఫ్లై ఓవర్లను కూడా విదేశీ నగరాల స్థాయిలో అందంగా మార్చాలని సూచించారు. పర్యాటక రంగం నిర్లక్ష్యానికి గురవటం బాధాకరమని సీఐఐ మాజీ అధ్యక్షురాలు వనిత ధాట్ల పేర్కొన్నారు. పోచంపల్లి నేత, నిర్మల్ బొమ్మల గురించి ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

'కాళేశ్వరం'ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

'పర్యాటక రంగంలో తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిసరాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. మెడికల్ టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం'

ఆకర్షించలేకపోతున్నాం..: బి.వెంకటేశం, పర్యాటక శాఖ కార్యదర్శి

'ప్రపంచంలో అద్భుత పర్యాటక ప్రాంతాల కంటే తెలంగాణలో గొప్ప పర్యాటక ప్రాంతాలున్నాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. సాంకేతికంగా, ఐటీ పరంగా, ఆధునిక హంగుల పరంగా హైదరాబాద్ ముందున్నా పర్యాటకులను భారీ స్థాయిలో ఆకర్షించలేకపోతున్నాం. అంతర్జాతీయస్థాయి హోటల్ గదులు దేశం మొత్తం 75 వేలు మాత్రమే ఉంటే హైదరాబాద్‌లో 10 వేల లోపే ఉన్నాయి'

మున్సిపల్‌లో విలీనమయ్యే పీఆర్ ఉద్యోగులకు షాక్!

ఇరు శాఖల పే-స్కేళ్లలో వ్యత్యాసం

సాక్షి, హైదరాబాద్: పురపాలనలో విలీనమవుతున్న గ్రామ పంచాయతీల సిబ్బంది వేతనంలో కోత పడనుంది. పంచాయతీరాజ్ నిర్దేశించిన పే-స్కేల్ కంటే మున్సిపల్ శాఖలో జీతం తక్కువగా ఉండడంతో ఉద్యోగ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గతేడాది కొత్తగా 68 పురపాలికలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో అప్పటివరకు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పనిచేసిన 557 రెగ్యులర్ పోస్టులను మున్సిపల్ సర్వీసులోకి తీసుకురావాలని నిర్ణయించింది. అయితే పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ పే స్కేళ్లల్లో హెచ్చుతగ్గులుండడం ఉద్యోగుల్లో గుబులు కలిగిస్తోంది.

గ్రేడ్‌ల వారీగా వేతనాలిలా..

ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1కు రూ.28,940-78,910 పే-స్కేల్ ఉండగా.. మున్సిపల్‌లో రూ.24,440 -71,510 వేతనంతో మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. అలాగే గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శికి రూ.21,230-63,010 వస్తుండగా.. మున్సిపల్‌లో చేరికతో ఆర్థికంగా కలిసి రానుంది. వీరిని సీనియర్ అసిస్టెంట్లుగా పరిగణిస్తూ రూ.22,460-66,330 పే-స్కేల్ ఇవ్వనుంది. గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శికి రూ.18,400-55,410 వేతనం ఉండగా.. మున్సిపల్‌లో వీరిని జూనియర్ అసిస్టెంట్లుగా గుర్తిస్తూ రూ.16,400-49,870 పే-స్కేల్‌ను నిర్దేశించనున్నారు. ఇక గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులను మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్లుగా నియమించనున్నారు. వీరికి ప్రస్తుతం పంచాయతీరాజ్‌లో రూ.16,400-49,870 వేతనం ఇస్తుండగా పురపాలనలో రూ.15,030-46,060 పే-స్కేల్ నిర్దేశించారు. ఈ మేరకు జీతభత్యాలను మదింపు చేసిన పురపాలక శాఖ.. ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు తెలిసింది.

వజ్రకవచంతో దర్శనమిచ్చిన మలయప్ప స్వామి

తిరుమల: తిరుమలలో శుక్రవారం జ్యేష్టాభిషేకం ప్రారంభమైంది. మొదటిరోజున శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వజ్రకవచంతో దర్శనమిచ్చారు. తిరుమల నాలుగు మాడవీధుల్లో కనుల విందుగా వాహనసేవ సాగింది. దీనికి ముందు ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో ఉన్న కళ్యాణ మండపంలో ఉదయం రుత్వికుల యాగశాలలో శాంతిహోమం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారికి వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుష సూక్తం, నీలాసూక్తం, నారాయణ సూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంతో ఉత్సవ మూర్తులకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. పురుష సూక్తంలోని మంత్రంలో స్వామివారిని సహస్ర శీర్ష పురుషుడు అని స్తుతిస్తారు. శనివారం ముత్యాల కవచం, ఆదివారం స్వర్ణకవచంతో మలయప్పస్వామి దంపతులు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పెద్దజియ్యర్ స్వామి, చిన్నజియ్యర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ప్రోత్సాహక అవార్డును మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి అందజేస్తున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో రేచల్ ఛటర్జీ తదితరులు

రక్తదానం సామాజిక బాధ్యత: గవర్నర్ నరసింహన్

- రక్తదానాన్ని ప్రోత్సహించడంలో ఏపీ, తెలంగాణ ముందంజ
- రక్తదానంపై అవగాహన కల్పించండి

హైదరాబాద్: రక్తదానం సామాజిక బాధ్యతని, దానిపట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంతోపాటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఏడాదికి కనీసం రెండుసార్లయినా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్‌భవన్ సంస్కృతి కమ్యూనిటీ భవనంలో జరిగిన అంతర్జాతీయ రక్తదాన దినోత్సవంలో గవర్నర్ పాల్గొని మాట్లాడారు. రక్తదానం ద్వారా సురక్షితమైన జీవితాన్ని అందించడం మానవతకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా భావించి రక్తదానం చేయాలని ఆయన కోరారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయన్నారు.

అనంతరం రక్తదానాన్ని ప్రోత్సహించిన వారికి రెడ్‌క్రాస్ సొసైటీ అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఎక్సైజ్ శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి డాక్టర్ సీహెచ్ లక్ష్మారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్ ఎన్. సత్యనారాయణ, రక్తదానం (56 సార్లు) చేసిన ఖమ్మంకు చెందిన నెల్లూరి ఉపేందర్, 46 సార్లు రక్తాన్నిచ్చిన పుట్టా రామకృష్ణ, వివిధ సాఫ్ట్‌వేర్ సంస్థలతోపాటు, విద్యాసంస్థల అధినేతలు అవార్డులను అందుకున్నారు. రక్తదానం అంశంపై నిర్వహించిన పలు అవగాహన కార్యక్రమాలకు మోటివేటర్‌గా వ్యవహరించిన రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ (ఎక్సైజ్) డాక్టర్ ఎస్.ఎమ్. రాజేశ్వర రావుకు బెస్ట్ మోటివేటర్ అవార్డు లభించింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డి, ఏపీ శాఖ చైర్మన్ రేచల్ ఛటర్జీ, గవర్నర్ కార్యదర్శి సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నేతలవి అర్థం లేని విమర్శలు'

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది శాసనసభ్యులు టీఆర్ఎస్ శాసనసభా పక్షంలో విలీనం కోరుతూ తీర్మానించిన విషయాన్ని మరిచిన కాంగ్రెస్ నేతలు.. తమ పార్టీపై అర్థం లేని విమర్శలు చేస్తున్నారని టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయ ఉగ్రవాది అంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను శ్రీనివాస్ ఖండించారు. గతంలో తెలంగాణ ప్రజా సమితితో పాటు 80వ దశకంలో ఉత్తరాది రాష్ట్రాల్లో వివిధ పార్టీలను కాంగ్రెస్‌లో విలీనం చేసుకున్న తీరుపై మండిపడ్డారు. 2004లో సమాజ్‌వాదీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన డీకే అరుణను కాంగ్రెస్‌లో చేర్చుకోవడాన్ని ప్రస్తావిస్తూ.. ఇందిర, సోనియాను రాజకీయ ఉగ్రవాదులు అనే శక్తి కాంగ్రెస్ నేతలకు ఉందా? అని ఆయన ప్రశ్నించారు. గతంలో తెలంగాణ ఉద్యమాన్ని నీరు గార్చేలా 11 మంది టీఆర్ఎస్‌లో చేర్చుకోవడాన్ని ప్రశ్నిస్తూ.. ఇటీవల టీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజ్యాంగ నిబంధనలకు లోబడే తీర్మానం చేశారని పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ జహంగీర్, మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణుకుంట్ల ప్రవీణ్, పార్టీ నేత బొమ్మెర రామ్మూర్తి పాల్గొన్నారు.

శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్

అడ్వాణీ, సుష్మను కలసిన రాష్ట్ర బీజేపీ నేతలు

సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీ సీనియర్ నేతలు ఎల్‌కే అడ్వాణీ, సుష్మాస్వరాజ్‌లను తెలంగాణ బీజేపీ నేతలు శుక్రవారం ఢిల్లీలో కలిశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ సహా పలువురు రాష్ట్ర నేతలు పార్టీ పెద్దలను కలసి లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో సాధించిన విజయాన్ని వివరించారు. అనంతరం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో సాధించిన విజయంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సహా సీనియర్లు హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. ఇక కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల్లోని పేదలకు ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదని, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఈబీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు బీజేపీ పోరాడుతుందన్నారు.

వార్ మెమోరియల్‌ను సందర్శించిన కిషన్‌రెడ్డి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో ఉన్న వార్ మెమోరియల్‌ను సందర్శించారు. అమర జవాన్ల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు నివాళులు అర్పించారు. దేశ యువత సైనికులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజలందరూ వార్ మెమోరియల్‌ను సందర్శించాలని ఆయన సూచించారు. సైనికుల కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని చెప్పారు.



పర్వతారోహకుడు అంగోత్ తుకారాంను అభినందిస్తున్న టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో గండ్ర తదితరులు

పర్వతారోహకుడికి కేటీఆర్ అభినందనలు

సాక్షి, హైదరాబాద్: ఇటీవల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన తెలంగాణ యువ పర్వతారోహకుడు అంగోత్ తుకారాంను శుక్రవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఎవరెస్ట్ అధిరోహించడంలో అతనికి ఎదురైన అనుభవాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. అతను సాధించిన ఘనతపై ప్రశంసలు కురిపించిన కేటీఆర్.. భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రపంచంలో అత్యంత ఎత్తైన 8,848 మీటర్ల ఎవరెస్ట్ శిఖరాన్ని ఈ ఏడాది మే 22న తుకారాం అధిరోహించాడు. నేపాల్‌లోని అత్యంత క్లిష్టమైన సౌత్‌కోల్ మార్గం గుండా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన దక్షిణ భారత అతిచిన్న వయసు గల పర్వతారోహకుడిగా రికార్డు సృష్టించాడు. గతంలో కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన తుకారాం.. 2018లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు చేసుకున్నాడు. 17 ఏళ్ల వయసు నుంచే పర్వతారోహణ మీద ఆసక్తి పెంచుకున్న తనకు కేటీఆర్ అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నాడు.

'జగన్‌ది నిబద్ధత గల రాజకీయ లక్షణం'

సాక్షి, హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను తాము చేర్చుకోబోమని, వారు రాజీనామా చేస్తేనే చేర్చుకుంటామని ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడి లక్షణమని సీపీఐ అభిప్రాయపడింది. తెలంగాణ, ఇతర రాష్ట్రాల్లో అధికార పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న తరుణంలో జగన్ చేసిన ప్రకటన ప్రశంసనీయమైందని ఆ పార్టీ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయన వయసు చిన్నది, పదవి పెద్దదని కేసీఆర్ అన్నారని, వయసు చిన్నదైనా మనస్సు పెద్దదని జగన్ నిరూపించుకున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై జగన్ చేసిన ప్రకటనను కేసీఆర్ గుణపాఠంగా తీసుకోవాలని సూచించారు. కేసీఆర్ ఇప్పటికైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి పార్టీలో చేర్చుకోవాలని కోరారు.

ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి: కృష్ణయ్య

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రైవేటు జూనియర్ కాలేజీలు, పాఠశాలలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. దీనిని అరికట్టేందుకు అసెంబ్లీలో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థలు బోగస్ పేర్ల మీద వందలాది కాలేజీలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నాయని తెలిపారు. వాస్తవంగా శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల్లో 4 కాలేజీలు మాత్రమే మంచి విద్యా ప్రమాణాలతో ఉన్నాయని, మిగతా కాలేజీల్లో విద్యా ప్రమాణాలు లేవని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఒక యాజమాన్యం కింద ఒక విద్యా సంస్థ మాత్రమే నిర్వహించాలని, కానీ అందుకు విరుద్ధంగా వందల సంఖ్యలో ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రకరకాల పేర్లతో లక్షల రూపాయల ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీలతో ప్రభుత్వ అధినేతలు కుమ్మక్కయ్యారని, అందుకే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఇంటర్‌లోనూ డిగ్రీ తరహాలో కేంద్రీకృత అడ్మిషన్ల విధానం ప్రవేశపెట్టాలన్నారు. సమావేశంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోధనాసుపత్రుల ప్రొఫెసర్లకు వరం

- పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు
- కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు నేపథ్యంలో నిర్ణయం
- ఆరోగ్య శాఖ ప్రతిపాదనకు సీఎం కేసీఆర్ ఆమోదం
- వ్యతిరేకిస్తున్న జూనియర్ డాక్టర్లు

శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య అధ్యాపకులు (ప్రొఫెసర్ల) ఉద్యోగ విరమణ వయసు 58 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు పెంచుతున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలు, సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల కొరత తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ విరమణ వయసు పెంపు నిర్ణయం ఈ ఏడాది నుంచే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇప్పటికే నల్లగొండ, సూర్యాపేట, సిద్దిపేట, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మరిన్ని మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే మహబూబ్‌నగర్, సూర్యాపేట మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో కొత్తగా 3 వేల పడకలు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ విరమణ వయసు పెంపు ప్రతిపాదన ఫైలుపై సీఎం కేసీఆర్ ఆమోదముద్ర వేసినట్లు సమాచారం.

ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ ఆసుపత్రులు

వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై శుక్రవారం హైదరాబాద్‌లోని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఈటల సమీక్షించారు. గిరిజన ప్రాంతాలకు చెందిన జిల్లాల కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా, డెంగీ వంటి వ్యాధులతో పాటు, విష జ్వరాలను అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 'వర్షాకాలంలో ప్రబలుతున్న విష జ్వరాల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనే 50 నుంచి 60 శాతం కేసులు నమోదవుతున్నాయి. గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ 10 జిల్లాల్లోని 1,697 గ్రామాలను హైరిస్క్‌గా గుర్తించాం. ఈ గ్రామాల్లో 6,52,314 మంది నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక మొబైల్ ఆస్పత్రులు అందుబాటులో ఉంచండి' అని సూచించారు. ఈ ప్రాంతాల్లో దోమల నివారణకు జూన్ నుంచి ఆగస్టు వరకు రెండు సార్లు దోమల నివారణ మందు పిచికారీ చేయాలని చెప్పారు. హైరిస్క్ గ్రామాల్లో 7.18 లక్షల బెడ్ నెట్లను పంపిణీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక దశలోనే దోమ లార్వాలను నాశనం చేయాలని, ఇళ్లలో దోమల నివారణ మందులు పిచికారీ చేయాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాలకు వైద్య బృందాలను పంపి, క్షేత్ర స్థాయి పరిస్థితులపై ప్రతివారం సమీక్షించి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి ఈటల ఆదేశించారు.

అందరికీ వర్తింపు చేయాలి: డాక్టర్స్ అసోసియేషన్

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో పనిచేసే వైద్యులతో పాటు, ఇతర ప్రభుత్వ వైద్యులకూ ఉద్యోగ విరమణ వయసు పెంచాలని తెలంగాణ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పుట్ల శ్రీనివాస్, వి.రవిశంకర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విధాన పరిషత్‌తో పాటు, ఈఎస్ఐ, ప్రజారోగ్య శాఖలోనూ అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని చెప్పారు. టీచింగ్, నాన్ టీచింగ్ అనే వివక్ష లేకుండా అందరికీ ఉద్యోగ విరమణ వయసు పెంచాలని డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

నిరవధిక సమ్మెకు దిగుతాం: జూనియర్ డాక్టర్స్ జేఏసీ

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంచాలనే ప్రభుత్వ నిర్ణయం నిరుద్యోగ యువ వైద్యులకు తీరని అన్యాయం చేస్తుందని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ జేఏసీ ప్రకటించింది. పదేళ్ల పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలకు అవకాశం ఉండదనే ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు జేఏసీ నేతలు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శాంతికుమారికి వినతిపత్రం అందజేశారు. మెడికల్ కాలేజీలు, సీట్ల పెంపు నేపథ్యంలో ఉద్యోగ విరమణ పెంపు ద్వారా సమస్య పరిష్కారమవుతుందనే అపోహను ప్రభుత్వం వీడాలని జేఏసీ హితవు పలికింది. ఉద్యోగ విరమణ పెంపుదల జీవో ఉపసంహరించుకోకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని జేఏసీ ప్రకటించింది.

వారం, పది రోజుల్లో సర్పంచ్‌లకు చెక్‌పవర్

- పంచాయతీల నిధులతో వాటర్ ట్యాంకులకు మరమ్మతు
- 'మిషన్ భగీరథ'పై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

శుక్రవారం హైదరాబాద్‌లో మిషన్ భగీరథ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

సాక్షి, హైదరాబాద్: వారం, పదిరోజుల్లో సర్పంచ్‌లకు చెక్ పవర్‌తోపాటు అధికారాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మిషన్ భగీరథ పథకం పనుల పురోగతిపై మంత్రి శుక్రవారం హైదరాబాద్‌లో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. సమీక్షాసమావేశంలో ఈఎన్‌సీ కృపాకర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు, కన్సల్టెంట్లు పాల్గొన్నారు. రోజువారీ నీటి సరఫరా, ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, గ్రామాల్లో అంతర్గత నీటి సరఫరా పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఇంటింటికీ శుద్ధమైన తాగునీటి పంపిణీలో ఇబ్బందుల్లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నీటి సరఫరాలో అవాంతరాలు ఉండొద్దని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పథకం కోసం కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు తెచ్చుకునేలా ప్రయత్నిద్దామని చెప్పారు. మిషన్ భగీరథ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వ సమావేశంలోనూ ఇతర రాష్ట్రాలు, కేంద్ర ప్రతినిధులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారని చెప్పారు.

జూలై 15లోపు పూర్తి చేయాలి

'మిషన్ భగీరథ పనులు బాగా జరుగుతున్నాయి. ఇప్పటికే దాదాపుగా పూర్తయ్యాయి. మీ పని తీరువల్లే ఇది సాధ్యమైంది. మిగిలిపోయిన పనులను కూడా జూలై 15 లోపు పూర్తి చేసి ఇంకా మంచిపేరు తెచ్చుకోవాలి. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ఎంతో గొప్పది. టీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఇదే. నా 33 ఏళ్ల రాజకీయ అనుభవంతో చెబుతున్నా. ఎప్పుడు ప్రచారానికి వెళ్లినా బిందెలు, కుండలతో నీళ్ల కోసం మహిళలు ఎదురుపడేవారు. మిషన్ భగీరథతో ఇలాంటి పరిస్థితి లేకుండా పోయింది. ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా విషయంలో ప్రభుత్వంపై సానుకూలత ఏర్పడింది..' అని మంత్రి అన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా ప్రక్రియను మరింత పటిష్టం చేయాలని, వారం, పది రోజుల్లో సర్పంచ్‌లకు చెక్‌పవర్, అధికారాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. 'గ్రామపంచాయతీ నిధులతో వాటర్‌ట్యాంకుల మరమ్మతు పనులు చేయించండి. సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుంటూ వేగంగా పనులు పూర్తి అయ్యేలా చూడండి. ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం గడువులోపు పూర్తి కావాలి. గ్రామాల్లో అంతర్గత నీటి సరఫరా పనులు కీలకం. ఈ పనుల కోసం తవ్విన సిమెంట్ రోడ్లను వెంటనే పునరుద్ధరించాలి. పాత రోడ్డు తరహాలోనే ఈ మరమ్మతులుండాలి.. గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీలకు కచ్చితంగా నీటి సరఫరా చేయాలి. దీనికి తగినట్టుగా పనులు చేయాలి''అని అధికారులకు మంత్రి దయాకర్‌రావు సూచించారు.

రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానం ఎత్తేయండి

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనర్ చిరంజీవులుకు బీజేపీ విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సిబ్బంది కొరతను తీర్చాలని, అవసరమైన నియామకాలను వెంటనే చేపట్టాలని బీజేపీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు సర్సింహారెడ్డి, కాంతారావు, సుధాకరశర్మలతో కూడిన ప్రతినిధి బృందం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనర్ టి.చిరంజీవులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఐదుగురు సిబ్బంది ఉండేలా చూడాలని కోరారు. రోజుకు వందల రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉండగా.. స్లాట్ విధానం వల్ల 20కి మించి జరగడంలేదని వివరించారు. మరోవైపు స్లాట్ బుకింగ్ తేదీలు ఆగస్టుకు చేరాయని, దీంతో రిజిస్ట్రేషన్ల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందువల్ల స్లాట్ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి, భువనగిరి, సిద్దిపేట తదితర జిల్లాల్లో డాక్యుమెంట్ల సంఖ్యకు అనుగుణంగా కార్యాలయాల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఏరోజు రిజిస్ట్రేషన్లు ఆ రోజు చేయాలని, సర్వర్ డౌన్ వంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.

అందరికీ వేతనాలు అందించండి

దేవాదాయ మంత్రికి తెలంగాణ అర్చక సమాఖ్య వినతి

సాక్షి, హైదరాబాద్: గతంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించినట్లుగా దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగుల్లో అర్హులైన అందరికీ కొత్త వేతనాలు అందేలా చూడాలని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని తెలంగాణ అర్చక సమాఖ్య కోరింది. కొత్త విధానం ప్రకారం వేతనాలు ఇంకా 1,200 మందికి అందటం లేదని, ధూపదీప నైవేద్యాలు కూడా అన్ని దేవాలయాలకు రావటం లేదని పేర్కొంది. ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రభుత్వం వెంటనే ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేంద్ర శర్మ, దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మోహన్, బ్రాహ్మణ ఫ్రంట్ కన్వీనర్ పవన్‌కుమార్ తదితరులు మంత్రిని కోరారు. శుక్రవారం ఉదయం యాదాద్రి భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మంత్రిని కలిసి విన్నవించారు.

కాళేశ్వరం డీపీఆర్ ఏమైంది?

- కమీషన్‌ల కోసమే జాతీయ హోదా కోసం పోరాడలేదు
- కాళేశ్వరాన్ని కామధేనువుగా మార్చుకున్నారు
- రాష్ట్ర నేతలను పిలవకుండా పక్క రాష్ట్రాల సీఎంలను పిలుస్తారా?
- ప్రభుత్వ వైఖరిపై సీఎల్పీ నేత భట్టి విమర్శలు

శుక్రవారం అసెంబ్లీ హాలులో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం పేరు మీద కార్పొరేషన్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ప్రతి ఒక్క ఎమ్మెల్యేకు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హామీ ఏమైందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ప్రజల ముందు డీపీఆర్‌ను ఎందుకు పెట్టలేదని అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ వల్లే సాధ్యమైందని ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి అంబేడ్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పేరుతో గతంలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారని గుర్తుచేశారు. అదే ప్రాజెక్టును కేసీఆర్ రీడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ హాల్‌లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జాతీయ హోదా కోసం పోరాడితే 95 శాతం నిధులు కేంద్రమే ఇచ్చేదని, కానీ కమీషన్ల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అందుకు పోరాడలేదని ఆరోపించారు. రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.38 వేల కోట్ల నుంచి ఏకంగా రూ.లక్ష కోట్లకు పెంచారని విమర్శించారు. ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.50 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని దుయ్యబట్టారు. దీనికి ఏటా రూ.5 వేల కోట్ల విద్యుత్ ఖర్చు అవుతుందన్నారు. ప్రాజెక్టు టెండర్లన్నీ ఇరిగేషన్ వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు డీపీఆర్‌ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు ప్రారంభానికి రాష్ట్ర నేతలను పిలవకుండా పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను పిలుస్తున్నారని, ఇదెక్కడి సంప్రదాయమని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును పూర్తిగా పార్టీ అవసరాలకు ఆర్థిక వనరులు సమకూర్చే వనరుగా మార్చారని మండిపడ్డారు. పార్టీకి, డబ్బులు కావాల్సినప్పుడల్లా కాళేశ్వరాన్ని కామధేనువులా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులో అవినీతి చిట్టా బయటపెడతారన్న భయంతోనే ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను అవినీతి సొమ్ముతో కొనుగోలు చేశారన్నారు. పార్టీ ఫిరాయింపులపై ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాటలు రాజ్యాంగాన్ని కాపాడేలా ఉన్నాయని కితాబిచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా టీఆర్ఎస్‌లో చేర్చుకోవడం దుస్సంప్రదాయమని మండిపడ్డారు. ప్రాణహిత చేవెళ్ల ద్వారా చేవెళ్లకు నీళ్లు రావాలని గతంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాదయాత్ర చేశారని, ఈ ప్రాజెక్టు నుంచి రావాల్సిన నీటి వాటా ఇస్తామని టీఆర్ఎస్ వాళ్లు చెప్పారా అని ఆమెను భట్టి ప్రశ్నించారు. నీళ్లివ్వనప్పుడు టీఆర్ఎస్‌లో ఎందుకు చేరారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

3 పంపులతో ఆరంభం!

- మేడిగడ్డ పంప్‌హౌస్‌లో 11 పంపుల్లో ఇప్పటికే 9 సిద్ధం
- బ్యారేజీ వద్ద గోదావరికి అడ్డుకట్ట వేసి నిల్వ నీటితో ఎత్తిపోతలు
- వరద పెరిగిన కొద్దీ ఒక్కొక్కటిగా మోటార్ల ఆరంభం
- వచ్చే నెల చివరి నాటికి ఎస్సారెస్పీ కింది ఆయకట్టుకు తొలి తడి

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ ప్రతిష్టాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని 3 పంపులతో ఆరంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాణహిత నదిలో వరద ప్రవాహాలు ఇంకా పుంజుకోని నేపథ్యంలో ఈ నెల 21న ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా 3 పంపులను ప్రారంభించి, అనంతరం వరద ప్రవాహాలకు అనుగుణంగా పంపులను ఒక్కొక్కటిగా ఆరంభిస్తూ పోవాలని నిర్ణయించింది. జూలై నుంచి ప్రవాహాలు ఉధృతంగా ఉండే నేపథ్యంలో ఆ నెల 20 నాటికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో అన్ని పంపులను సిద్ధం చేసి బ్యారేజీలను నింపుతూనే ఆయకట్టుకు నీటి విడుదల చేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది.

వరద రాకున్నా పంపింగ్‌కు ఏర్పాట్లు..

కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత ప్రధానమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, వాటి గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తయింది. పంప్‌హౌస్‌ల్లో మోటార్ల బిగింపు ప్రక్రియ మాత్రం కొనసాగుతోంది. అత్యంత ముఖ్యమైనదీ, తొలి పంప్‌హౌస్ అయిన మేడిగడ్డలో 40 మెగావాట్ల సామర్థ్యం ఉన్న 11 పంపు మోటార్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే 9 సిద్ధమయ్యాయి. మరో రెండింటినీ వచ్చే నెలలో పూర్తి చేసేలా పనులు కొనసాగిస్తున్నారు. ఒక్కో పంపు గరిష్టంగా 2,118 క్యూసెక్కులు (0.182 టీఎంసీ) నీటిని తోడే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మేడిగడ్డ పంప్‌హౌస్‌లోని పంపులత

మొదలైన ఎస్సై, కానిస్టేబుల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్..

సాక్షి, హైదరాబాద్: రాతపరీక్షలు పాసైన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు శుక్రవారం నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు (టీఎస్ఎల్పీఆర్బీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17 సెంటర్లలో దాదాపు లక్షకుపైగా అభ్యర్థులకు సర్టిఫికేట్ వెరికేషన్ మొదలైంది. ఇటీవల 4వ తేదీ నుంచి 7వ తేదీవరకు అభ్యర్థుల డేటాలో తప్పులను సరిచేసేందుకు అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికీ.. పలువురు అభ్యర్థుల నుంచి వస్తున్న వినతి మేరకు ఎడిట్ ఆప్షన్ అవకాశాన్ని పెంచుతూ బోర్డు నిర్ణయించింది. సర్టిఫికేట్ వెరిఫికేషన్ సెంటర్ల వద్దే 14 నుంచి 22 వరకు తప్పుల సవరణకు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు టీఎస్ఎల్పీఆర్బీ బోర్డు చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖలో ఉద్యోగాలిప్పిస్తామంటూ పలువురు వ్యక్తులు మభ్యపెట్టేందుకు యత్నిస్తారంటూ బోర్డు హెచ్చరించింది. ఇలాంటి వ్యక్తులు ఎవరైనా వస్తే..ఈ వ్యవహారాలపై ఫిర్యాదు చేయడానికి 9393711110, 9391005006 నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని బోర్డు సూచించింది. అలా పట్టించిన వారికి రూ.లక్ష రివార్డు కూడా ఇస్తామని ప్రకటించింది.

'చేనేత రంగాన్ని ఆదుకోవాలి'

సాక్షి, హైదరాబాద్: కేంద్రం జీఎస్టీని రద్దు చేసి చేనేత రంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యపూరిత విధానాలతో చేనేత రంగం తీవ్ర సంక్షోభానికి గురై కార్మికులు అప్పులు, ఆకలి చావులు, ఆత్మహత్యల బారిన పడుతున్నారని పేర్కొంది. ప్రభుత్వాలు నూలుపై ఇస్తున్న సబ్సిడీ కార్మికులకు అందడం లేదని, సంక్షేమ పథకాలు కింది స్థాయి వరకు చేరడం లేదని విమర్శించింది. ఈనెల 24న నేత కార్మికుల హక్కుల సాధనకు చేపడుతున్న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి చేనేత కార్మిక సంఘం మద్దతు ప్రకటించింది.

24న ధర్నాకు పిలుపునిచ్చిన రైతు సంఘం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో సమగ్ర పద్ధతుల్లో భూ ప్రక్షాళన కోసం భూ సర్వేతోపాటు భూమి హద్దు, నక్షా సమగ్ర రూపంతో పాస్ పుస్తకాలు సరిచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రైతు సంఘం ప్రకటించింది. గత మూడేళ్లలో పంపిణీ చేసిన పాస్ పుస్తకాల్లో జరిగిన అవకతవకల కారణంగా రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సమగ్ర భూ సర్వే నిర్వహించి భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టాలని సంఘం నాయకులు టి.విశ్వేశ్వరరావు, పశ్య పద్మ డిమాండ్ చేశారు.

'హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తిలో శిక్షణ'

సాక్షి, హైదరాబాద్: హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తిలో నూతన పరిజ్ఞానంపై తెలంగాణలో శిక్షణ ప్రాజెక్టులను చేపడతామని చైనా లాంగ్‌పింగ్ యూనివర్సిటీ వ్యవసాయ వృత్తి నైపుణ్య కేంద్రం డైరెక్టర్ హంగ్‌దాహు వెల్లడించారు. 2016లో ప్రారంభమైన లాంగ్‌పింగ్ యూనివర్సిటీ వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో విస్తృతంగా పరిశోధనలు చేస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు వర్సిటీ ద్వారా 60 వేల మంది శిక్షణ పొందారని వెల్లడించారు. చైనాకు చెందిన లాంగ్‌పింగ్ యూనివర్సిటీ, లాంగ్‌పింగ్ హైటెక్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రతినిధి బృందం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థను సందర్శించింది. ఈ సందర్భంగా విత్తనోత్పత్తి, విత్తన పరిశ్రమ, విత్తన రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను రాష్ట్ర విత్తన ధృవీకరణ, విత్తనాభివృద్ధి సంస్థ డైరక్టర్ డాక్టర్ కేశవులు వివరించారు. అనంతరం చైనా బృందం జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీని కూడా సందర్శించింది. తెలంగాణ రైతులకు అవసరమైన అధునాతన పరిజ్ఞానం అందించేందుకు ఫ్లోరిడా యూనివర్సిటీతో పాటు అనేక అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వీసీ ప్రవీణ్‌రావు వెల్లడించారు.

గ్రామీణాభివృద్ధి పథకాల పర్యవేక్షణకు సాధికారిక కమిటీ

సాక్షి, హైదరాబాద్: గ్రామీణాభివృద్ధికి సంబంధించి అమలవుతున్న అన్ని పథకాలపై వివిధ శాఖల మధ్య మరింత లోతైన సమన్వయంతోపాటు మెరుగైన పద్ధతుల్లో అమలు, పర్యవేక్షణకు సమగ్ర రాష్ట్రస్థాయి సాధికారిక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఏర్పాటు చేసింది. కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి సన్సద్ ఆదర్శ గ్రామ యోజన, నేషనల్ రూర్బన్ మిషన్, నీరాంచల్, అడ్మినిస్ట్రేషన్ వంటి వాటిపై గతంలో వేర్వేరుగా నాలుగు కమిటీలు ఉండేవి. ఈ నేపథ్యంలో వాటన్నింటినీ మెరుగైన సమన్వయం, అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు పీఆర్‌శాఖ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్ తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పరిధిలోని అన్ని పథకాలను మరింత మెరుగ్గా అమలు చేసేందుకు అవసరమైన సూచనలను ఈ కమిటీ చేస్తుందని తెలియజేశారు. సాధికారిక కమిటీకి పీఆర్‌శాఖ ముఖ్యకార్యదర్శి సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారు. పీఆర్ కమిషనర్, ఢిల్లీలోని నీతిఆయోగ్ కమిటీ ప్రతినిధి సభ్యులుగా ఆర్థిక, ఐటీ, బీసీ, సాంఘిక, గిరిజన సంక్షేమ, రెవెన్యూ, అటవీ, పర్యావరణ, విద్యుత్, వ్యవసాయశాఖల ముఖ్యకార్యదర్శులు ఉంటారు.

17న వైద్యసేవలు నిలిపేస్తాం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధుల వెల్లడి

హైదరాబాద్: దేశవ్యాప్తంగా వైద్యులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. వైద్యులపై దాడులకు నిరసనగా శుక్రవారం కోఠిలోని ఐఎంఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వైద్యులకు భద్రత కల్పించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం డాక్టర్ ప్రతాప్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 17న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేసి భారత్‌బంద్‌ను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా వైద్యులు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యసేవలు నిలిపివేసి వైద్యుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. కోల్‌కతాలో వైద్యుడిపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులకు భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైద్యులు 99 శాతం సేవాభావంతో పనిచేస్తారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని గుర్తించాలన్నారు. అలాగే వైద్యులపై దాడిచేసినవారిపై శిక్షలు కఠినంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ రవిశంకర్, ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సంజీవ్‌సింగ్ యాదవ్, డాక్టర్ రఘురామ్, డాక్టర్ రంగనాథ్, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ దయాల్‌సింగ్‌తో పాటు పెద్ద ఎత్తున వైద్యులు పాల్గొన్నారు.

గురుకుల డీఎల్ ప్రాథమిక జాబితా విడుదల

సాక్షి, హైదరాబాద్: గురుకుల డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ప్రాథమిక జాబితాను శుక్రవారం గురుకుల బోర్డు విడుదల చేసింది. ఇప్పటికే 1:2 పద్ధతిలో ప్రాథమిక జాబితా విడుదల చేసినప్పటికీ.. అందులో పలువురు అనర్హులు, గైర్హాజరీలుండటంతో వారి పేర్లను బోర్డు తొలగించింది. ఇప్పుడు ఆయా స్థానాల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ నూతన జాబితాను విడుదల చేసింది. గురుకుల బోర్డు వెబ్‌సైట్‌లో ఈ జాబితా అందుబాటులో ఉంచారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 18, 19వ తేదీల్లో రాణిగంజ్‌లోని బుద్ధభవన్‌లో ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తామని బోర్డు కన్వీనర్ నవీన్ నికోలస్ తెలిపారు.

17 నుంచి ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్)లలో ప్రవేశాలకు తెరలేచింది. ఈనెల 17 నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించేందుకు కార్మిక ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఆ శాఖ సంచాలకుడు కేవై నాయక్ శుక్రవారం విడుదల చేశారు. ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈనెల 20 నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన చేపడతారు. ఈనెల 28న దివ్యాంగ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించి విద్యార్హత 8వ తరగతి పాస్, 10వ తరగతి పాస్ ఉండాలని కార్మిక ఉపాధి కల్పన శాఖ స్పష్టం చేసింది. ఐటీఐలలో అడ్మిషన్ల ప్రక్రియంతా ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహిస్తారు. దరఖాస్తుల అనంతరం ఐటీఐల ఎంపికకు ఆప్షన్లు ఇవ్వాలి. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆన్‌లైన్‌లోనే విద్యార్థులకు కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈమేరకు వారి యూజర్ ఐడీలకు సమాచారం, అలాట్‌మెంట్ ఆర్డర్‌ను పంపిస్తారు. ఈనెల 17 నుంచి ఐటీఐ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం వైబ్‌సైట్‌లో వివరాలు అందుబాటులో ఉంటుందని కార్మిక ఉపాధి కల్పన శాఖ స్పష్టం చేసింది.

చట్టం ఉల్లంఘిస్తే ఇంటికే...

సాక్షి, హైదరాబాద్

మున్సిపల్ చట్టానికి ప్రభుత్వం పదునుపెడుతోంది. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఏకంగా పాలకవర్గాలనే రద్దు చేసేలా తెలంగాణ మున్సిపల్ యాక్ట్-2019లో నిబంధనలను పొందుపరుస్తోంది. అధికార దుర్వినియోగానికి పాల్పడినా, నిధులు పక్కదారి పట్టినా ఇకపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. ఈ మేరకు ముసాయిదా పురపాలక చట్టంలో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలిసింది. ఈ నెలాఖరులో ఈ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ముసాయిదా ప్రతులను న్యాయశాఖ పరిశీలనకు పంపింది. న్యాయశాఖ సూచనలు, సలహాల అనంతరం ముసాయిదా చట్టం కేబినెట్ ఆమోదానికి వెళ్లనుంది.

సమర్థంగా పనిచేయకపోతే...

పట్టణాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే మున్సిపాలిటీల్లో అవినీతికి ముకుతాడు వేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ క్రమంలోనే అక్రమాలకు పాల్పడే ప్రజాప్రతినిధులపై కొరడా ఝుళిపించాలని, అవినీతికి పాల్పడ్డట్లు తేలితే పాలకవర్గాలను రద్దు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కొత్త చట్టం రూపకల్పనపై కసరత్తు చేసిన నిపుణుల కమిటీ... సమర్థ పాలన అందించలేకపోయినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, ఆర్థిక స్థిరత్వానికి ముప్పు వాటిల్లినా సదరు మున్సిపాలిటీని రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి కట్టబెడుతూ నూతన చట్టాన్ని రూపొందించింది. దీంతో పాలకవర్గం రద్దు కాగానే.. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు (వార్డు సభ్యులు), కో ఆప్షన్ సభ్యుల పదవి కూడా ఊడనుంది. ఈ మేరకు నోటిఫికేషన్‌ను కూడా చట్టసభల్లో ప్రవేశపెట్టనున్నారు. అదేవిధంగా ఒకవేళ పాలకవర్గానికి ఆరు నెలల కంటే ఎక్కువ కాలపరిమితి ఉంటే రద్దయిన తేదీ నుంచి ఆరు నెలల్లో నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తారు. పాలకవర్గం స్థానంలో ప్రత్యేక అధికారిని నియమించి పాలన కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను దూరంగా ఉంచనుంది. పురపాలకశాఖ విచక్షణ మేరకు స్థానిక కమిషనర్ లేదా ఇతర అధికారులను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించేలా చట్టంలో పేర్కొంటున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

ఆర్నెళ్లపాటు అనర్హత వేటు...

నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించలేదని తేలితే చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లను తొలగించే అధికారం కూడా ప్రభుత్వానికి ఉంది. చట్టంలోని నిబంధనలను పాటించపోయినా, ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించినా, నిధుల దుర్వినియోగానికి పాల్పడినా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లను తొలగించే విధంగా చట్టం ఉండనుంది. అదేవిధంగా ఒకసారి ఉద్వాసనకు గురైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లు ఆ తేదీ నుంచి ఆరేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు కానున్నారు.

వార్డుల హేతుబద్ధీకరణ!

సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్న సర్కారు.. వార్డుల ఏర్పాటులో హేతుబద్ధత పాటించాలని నిర్ణయించింది. ప్రస్తుతం 1,500 నుంచి 15 వేల వరకు వార్డులు ఉన్నాయి. అయితే నిర్దేశిత జనాభా ప్రాతిపదికన కాకుండా అడ్డగోలుగా విభజించడంతో అభివృద్ధిలో అసమానతలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త చట్టంలో వార్డుల వర్గీకరణపైనా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జనాభాకు అనుగుణంగా కౌన్సిలర్ల సంఖ్యను ముసాయిదా చట్టంలో ప్రతిపాదించింది.

మున్సిపల్ చట్టానికి పదును

- జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల తొలగింపు
- ఆరేళ్లపాటు తిరిగి పోటీ చేయకుండా అనర్హత!
- కొత్త మున్సిపల్ చట్ట నిబంధనల్లో పొందుపరచనున్న ప్రభుత్వం
- న్యాయశాఖకు ముసాయిదా.. ఆ తర్వాత కేబినెట్ ఆమోదానికి!

జనాభా ప్రాతిపదికన మున్సిపాలిటీల్లో ఉండే వార్డుల సంఖ్య ఇలా.. (అంచనా)

జనాభా	కనిష్టం	గరిష్టం
1.5 లక్షలు-2.5 లక్షల వరకు	45	49
లక్ష నుంచి లక్షన్నర వరకు	40	45
75 వేల నుంచి లక్ష వరకు	30	40
30 వేల నుంచి 75 వేల వరకు	20	30
10 వేల నుంచి 30వేలు వరకు	10	20

బీసీల్లోకి మరో 30 కులాలు!

సాక్షి, హైదరాబాద్

వెనుకబడిన తరగతుల (బీసీ) కేటగిరీలోకి మరో 30 కులాలను చేర్చేందుకు బీసీ కమిషన్ కసరత్తు వేగిరం చేసింది. ప్రస్తుతం బీసీల్లో 112 కులాలున్నాయి. వీటికి అదనంగా 30 కులాలను చేర్చే అంశంపై బీసీ కమిషన్... గతేడాది ఆయా కులాల నుంచి వినతులు స్వీకరించింది. వీటిని పరిశీలించిన బీసీ కమిషన్ తాజాగా నిర్దిష్ట ఆధారాలు, విజ్ఞప్తుల స్వీకరణకు ఉపక్రమించింది. వాస్తవానికి కొత్త కులాల చేర్పు ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాలి. కానీ గతేడాది సెప్టెంబర్ నుంచి వరుసగా ఎన్నికలుండటంతో ఈ ప్రక్రియను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపేసింది. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోవడంతో బీసీ కమిషన్ ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.

ఈనెల 17 నుంచి విజ్ఞప్తుల స్వీకరణ

బీసీ జాబితాలో చేర్చాలని భావిస్తున్న 30 కులాల నుంచి బీసీ కమిషన్ ఇదివరకే విజ్ఞప్తులు, సూచనలు స్వీకరించింది. అయితే మరోసారి నిర్దిష్ట పద్ధతిలో విజ్ఞప్తులు, సూచనలు సమర్పించే వీలు కల్పిస్తోంది. ఈ మేరకు ఈనెల 17వ తేదీ నుంచి 27వ తేదీ వరకు బీసీ కమిషన్ కార్యాలయంలో నిర్దిష్ట విజ్ఞప్తులు, వినతులు స్వీకరించనుంది. కులాల మనుగడ, వారి జీవన విధానం, సంస్కృతితో పాటు సంబంధిత అంశాలను ఆధారాలతో జోడించి కమిషన్‌కు ఇవ్వాల్సి ఉంటుంది.

రెండు నెలల్లో పూర్తి..!

బీసీల్లో కొత్త కులాల చేర్పునకు సంబంధించిన గరిష్టంగా రెండు నెలల్లో పూర్తి చేయాలని బీసీ కమిషన్ భావిస్తోంది. ఈనెల 27 వరకు విజ్ఞప్తులు స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించనుంది. ఆ తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి అభిప్రాయాల స్వీకరణ, ఆ తర్వాత అభ్యంతరాలను స్వీకరించి పరిశీలిస్తుంది. చివరగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి తుది నివేదికను తయారు చేయనుంది. రెండు నెలల పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, ఆగస్టు చివరికల్లా పూర్తవుతుందని బీసీ కమిషన్ సభ్యులు ఒకరు సాక్షితో చెప్పారు.

- ఆగస్టు చివరికల్లా తుది జాబితా ఖరారు
- వరుస ఎన్నికలతో జాప్యమైన ప్రక్రియ
- 17 నుంచి 27 వరకు మరోసారి వినతుల స్వీకరణ

బీసీ కేటగిరీలో చేర్చాలనుకుంటున్న కులాలు

బీసీల్లో 112 కులాలున్నాయి. కొత్తగా కాకి పగడాల, మందెచ్చుల, సన్నాయోళ్లు/బత్తిన, కుల్ల కడగి, బొల్ కమ్మర, బాగోతుల, బొప్పల, తోలుబొమ్మలాట, గంజికూటి, శ్రీ క్షత్రియ రామజోగి, ఏనూటి, గుర్రపు, అద్దపు, కడారి సైదరోళ్లు, సరగాని, ఓడ్, మాసయ్యలు/పటం, సాధనాశూరులు, రుంజ, పాపల, పనస, పెక్కర, పాండవుల, గౌడ జెట్టి, ఆదికొడుకులు, తెర చీరల, సారోళ్లు, అరవకోమటి, అహీర్ యాదవ్, గొవిలి కులాలను బీసీలో చేర్చేందుకు బీసీ కమిషన్ పరిశీలన చేస్తోంది.

భూనిర్వాసితులకు మరో రైతు భూమా?

సర్కార్ భూమినే బాధితులకివ్వాలని హైకోర్టు సూచన

మల్లన్నసాగర్ ఆర్ఆర్ ప్యాకేజీపై దాఖలైన పిటిషన్ విచారణ

సాక్షి, హైదరాబాద్: ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసినప్పుడు భూనిర్వాసితులకు పునరావాసం, పునర్నిర్మాణం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలుకు ప్రభుత్వ భూమినే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్కార్‌కు హైకోర్టు సూచించింది. ఇంకొకరి భూమి తీసుకుని వాళ్ల ఉపాధి దెబ్బతీయడం సబబు కాదని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ల ధర్మాసనం అభిప్రాయపడింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ముత్రాజ్‌పల్లి గ్రామంలో 30 ఎకరాల భూమిని మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిమిత్తం సేకరించడాన్ని డి.కిషన్‌రెడ్డి సహా 9 మంది దాఖలు చేసిన రిట్‌ను శుక్రవారం హైకోర్టు విచారించింది. 'ఆర్ఆర్ ప్యాకేజీకి ప్రభుత్వ భూములున్నా రైతుల పట్టా భూములు తీసుకోవడం అన్యాయం. ఈ ఏడాది మార్చి 15న 77 ఎకరాల్ని సేకరిస్తామని అధికారులు భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రాజెక్టుల కోసం రైతుల భూములు తీసుకుని వారికి పునరా వాసం పేరుతో మరో రైతు ఉపాధి దెబ్బతీసేలా ఈ చర్య ఉంది' అని పిటిషనర్ల తరపు న్యాయవాది హనుమంతరావు వాదించారు. కొంత భూమి తగ్గడం వల్ల ఈ భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సంజీవ్‌కుమార్ వివరించారు. ప్రభుత్వ భూమి ఉన్న చోటే పునరావాసం కల్పిస్తామంటే కొంతమంది రైతులు ఒప్పుకోవడం లేదన్నారు. సర్కార్ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తమకు తెలియజేయాలని, ఈలోగా పిటిషనర్ల భూముల్ని స్వాధీనం చేసుకోరాదంటూ విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందజేస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

'హోదా' ఇచ్చేలా మోదీని ఒప్పించండి

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఒప్పించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయి, ఇబ్బందులు పడుతున్న ఏపీకి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ శుక్రవారం ఢిల్లీలో అమిత్ షాతో భేటీ అయ్యారు. ముందుగా విజయవాడ నుంచి సాయంత్రం 4.20 గంటలకు ఢిల్లీకి చేరుకున్న వైఎస్ జగన్ విమానాశ్రయం నుంచి నేరుగా తన అధికారిక నివాసమైన నంబర్ 1, జన్‌పథ్‌కు చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి సాయంత్రం 5.15 గంటలకు నార్త్ బ్లాక్‌లోని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కార్యాలయానికి చేరుకొని ఆయనతో సమావేశమయ్యారు. దాదాపు 40 నిమిషాలపాటు ఈ భేటీ జరిగింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంట వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, అవినాశ్ రెడ్డి, రఘురామ కృష్ణంరాజు, మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి, సీఎం ప్రత్యేక ప్రధానకార్యదర్శి పీవీ రమేష్ ఉన్నారు.

హోదా ఆవశ్యకతను వివరించాం..

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాల్సిన ఆవశ్యకతను అమిత్ షాకు వివరించినట్టు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అమిత్ షాతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న విభజన చట్టంలోని పలు అంశాలపై చర్చించామని పేర్కొన్నారు. ''ఏపీకి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అంశాల అమలు వంటివి కేంద్ర హోం శాఖ పరిధిలోనే ఉన్నాయి. వీటి అమలుకు సంబంధించి అమిత్ షాకు ఒక లేఖ సమర్పించాం. ప్రత్యేక హోదా ఆవశ్యకతను తెలియజేశాం. హోదా అవసరం రాష్ట్రానికి ఎంత ఎక్కువగా ఉందో వివరించాం. అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్రానికి కేంద్ర సాయం కావాలని అభ్యర్థించాం. ఏపీకి ప్రత్యేక హోదా అమలు విషయంలో ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించాలని, విభజన సమయంలో ఇచ్చిన హామీ అమలుకు సానుకూల ప్రతిపాదన చేయాలని అమిత్ షాను కోరాం''అని వైఎస్ జగన్ తెలిపారు.

ప్రత్యేక హోదానే మా ఎజెండా

ప్రధాని అధ్యక్షతన శనివారం జరిగే నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ప్రత్యేక హోదానే తమ ప్రధాన అజెండా అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాల్సిన అవసరాన్ని నీతి ఆయోగ్ సమావేశంలో వివరిస్తామన్నారు. దేవుడి దయతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే వరకూ అడుగుతూనే ఉంటామన్నారు.

డిప్యూటీ స్పీకర్‌పై ఊహాగానాలు అనవసరం

వైఎస్సార్‌సీపీకి కేంద్రం లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ఆఫర్ చేసిందంటూ జరుగుతున్న ప్రచారంపై మీడియా ప్రశ్నించగా.. ఈ ఊహాగానాలు అనవసరం అని వైఎస్ జగన్ బదులిచ్చారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ గానీ, తాము గానీ ఎలాంటి ప్రతిపాదన చేయలేదని అన్నారు. అమిత్ షాతో సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగలేదన్నారు.

- విభజన సమయంలో ఇచ్చిన హామీ అమలుకు సానుకూల ప్రతిపాదన చేయాలి
- దేవుడి దయతో హోదా వచ్చే వరకు అడుగుతూనే ఉంటాం
- నీతి ఆయోగ్ సమావేశంలో తమ ఎజెండా ఇదేనని స్పష్టీకరణ

నేడు పార్లమెంటరీ పార్టీ భేటీ

వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం శనివారం ఉదయం 9.30 గంటలకు ఢిల్లీలోని ఏపీ భవన్‌లో జరుగుతుందని పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. పార్టీ ఎంపీలందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని విజయసాయిరెడ్డి కోరారు. ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు జగన్ దిశానిర్దేశం చేస్తారని వివరించారు. శనివారం ఉదయం పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం మధ్యాహ్నం రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో జగన్ పాల్గొంటారు.

ఆలయాల లీజు భూములప

సాక్షి
శనివారం, జూన్, 15

వికటించిన మమతాగ్రహం

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా భారీయెత్తున హింస చెలరేగిన పశ్చిమబెంగాల్ ఇప్పుడిప్పుడే దాన్నుంచి తేరుకుంటోంది. ఇంతలోనే మరో వివాదం ఆ రాష్ట్రాన్ని చుట్టుముట్టింది. గత సోమవారం రాత్రి కోల్‌కతాలోని ఎన్ఆర్ఎస్ వైద్యకళాశాలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో వైద్యులపై రోగి బంధువులు, ఇతరులు దాడి చేసి పలువురిని గాయపర్చడం తాజా వివాదానికి కారణం. వైద్యులు తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. దాడి కారకులపై కఠిన చర్య తీసుకోవాలంటున్నారు. ఉన్న సమస్యను జటిలం చేసుకోవడంలో, అది మరింత తీవ్రరూపం దాల్చే పరిస్థితి తెచ్చుకోవడంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సిద్ధహస్తులు. వైద్యుల సమ్మె విషయంలోనూ ఆమె వ్యవహార శైలి ఇందుకు భిన్నంగా లేదు. పర్యవసానంగా వైద్యుల సమ్మె రాష్ట్ర సరిహద్దులు దాటి జాతీయ స్థాయి ఉద్యమంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలోని ఉన్నతశ్రేణి ఆసుపత్రి ఎయిమ్స్ మొదలుకొని పలు రాష్ట్రాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే లక్షలాదిమంది వైద్యులు బెంగాల్‌లో తమ సహచరులకు సంఘీభావంగా శుక్రవారం ప్రదర్శనలు నిర్వహించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోనట్టయితే వచ్చే సోమవారం దేశవ్యాప్త సమ్మె చేస్తామని కూడా హెచ్చరించారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ కేసరినాథ్ త్రిపాఠీ ఎన్ఆర్ఎస్ ఆసుపత్రిని సందర్శించి దాడుల్లో గాయపడిన వైద్యులను పరామర్శించారు. ఇంతా జరిగాక శనివారం తాను వైద్యులతో చర్చలు జరుపుతానని మమత ముందుకొచ్చారు.

దేశంలో దాదాపు 90 శాతంమంది ప్రజానీకానికి సర్కారీ దవఖానాలే దిక్కు. రోగమొచ్చినా, అనుకోని ప్రమాదం వచ్చిపడినా ప్రైవేటు ఆసుపత్రులకు పోయే స్థోమత వారికుండదు. కనుక ప్రభుత్వ వైద్యులు, జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తే నిరుపేదలు ఇబ్బంది పడతారు. అర్ధరాత్రీ అపరాత్రీ వైద్య సేవలందించేవారిపై దాడులు జరగడం ఆందోళనకరమే. పైగా కోల్‌కతా ఉదంతంలో అక్కడే ఉన్న పోలీస్ ఔట్‌పోస్టుకు సమాచారం ఇచ్చినా సరిగా స్పందన లేదని వైద్యులు ఆరోపిస్తున్నారు. చికిత్స పొందుతున్న రోగి కన్నుమూశాక అతని బంధువులు ఇద్దరు మహిళా జూనియర్ డాక్టర్లపై చేయి చేసుకోవడం, అడ్డొచ్చినవారిపై కూడా దౌర్జన్యం చేయడం జరిగాక పోలీసులు సర్దిచెప్పి పంపేశారని, కానీ ఆ తర్వాత 200మంది ఆసుపత్రిలోకి ప్రవేశించి రాళ్లు, కర్రలతో దాడులు చేశారని, ఇద్దరిని తీవ్రంగా గాయపరిచారని వైద్యుల ఆరోపణ. సక్రమంగా వైద్యం చేయకపోవడమేకాక, నిలదీసినందుకు తమపై దాడి చేశారని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. సమ్మె మొదలయ్యాక మమతా బెనర్జీ వివిధ ఆసుపత్రులు సందర్శించి, రోగులతో మాట్లాడారు. కానీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని, విధులు నిర్వర్తించే వైద్యులకు తగిన భద్రత కల్పిస్తామని ఆమె చెప్పి ఉంటే అక్కడితో సమస్య సమసి పోయేది. కానీ రోగుల అవస్థలు ప్రత్యక్షంగా చూడటం వల్లనో, సరైన సమాచారం లేకనో ఆమె తీవ్రంగా స్పందించారు. జూనియర్ డాక్టర్లతో వాదులాటకు దిగారు. సమ్మెలో 'బయటి శక్తులు' ఉన్నాయని, నాలుగు గంటల్లో వైద్యులు విధులకు హాజరు కాకపోతే హాస్టళ్లనుంచి గెంటేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ప్రాణాపాయంలో ఉన్నవారెవరైనా చికిత్స అందక కన్నుమూస్తే వైద్యులనే బాధ్యుల్ని చేస్తామన్నారు. ఆమె ఒక ఆసుపత్రి దగ్గర ఇలా హెచ్చరించిన కొద్దిసేపటికే వివిధ ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు 43మంది రాజీనామాలు సమర్పించారు. మరికొందరు రాజీనామాలకు సిద్ధపడ్డారు.

మన ఆసుపత్రుల్లో వైద్యులపై దాడులు జరగడం కొత్తగాదు. మారుమూల ఆసుపత్రి మొదలుకొని ఢిల్లీలో ఎయిమ్స్ వరకూ తరచు ఇలా జరుగుతున్నాయి. విధినిర్వహణలో ఉంటున్న వైద్యుల్లో 75 శాతంమంది ఏదో రకమైన హింసకు గురవుతున్నారని రెండేళ్లక్రితం ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తెలిపింది. చావుబతుకుల్లో ఉన్న రోగులను ఆసుపత్రులకు తీసుకొచ్చినప్పుడు వారి బంధువుల్లో సహజంగానే ఆందోళన ఉంటుంది. జరగరానిది జరిగితే సరైన వైద్యం లభించలేదని ఆ భావోద్వేగ పరిస్థితుల్లో అనుకుంటారు కూడా. అటువంటప్పుడే పోలీసుల అవసరం పడుతుంది. దౌర్జన్యానికి దిగేవారిని సకాలంలో అదుపు చేయడం, సర్ది చెప్పడం వారు చేయాల్సిన పనులు. పేరుకు ఆస్పత్రుల్లో ఔట్ పోస్టులుంటున్నా వైద్యులపై తరచు దాడులు జరుగుతూనే ఉన్నాయి. వారికి తగిన రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. కోల్‌కతా ఉదంతంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతోంది. ఆ విషయంలో తమవైపుగా ఉన్న లోటుపాట్లను సరిదిద్దుతామని, ఇకపై ఇటువంటివి జరగకుండా చూస్తామని మమతా బెనర్జీ చెప్పి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదు. కానీ ఆమె అందుకు భిన్నంగా ఆమె ఒకరకమైన నిస్సహాయతలోకి జారుకున్నారు. స్వరం పెంచి వైద్యులను బెదిరించడం, ఆగ్రహావేశాలు ప్రదర్శించడం సమస్య పరిష్కారానికి ఏ మాత్రం ఉపకరించకపోగా అది మరింత ఉగ్రరూపం దాలుస్తుందని మమత గ్రహించలేకపోయారు. గవర్నర్ చొరవ తీసుకుని సమ్మె చేస్తున్న వైద్యులతో మాట్లాడటం, తాను ఈ సమస్య విషయమై ఫోన్ చేస్తే మమత అందుబాటులోకి రాలేదని చెప్పడం రాజకీయంగా ఆమెకు నష్టం చేకూర్చే పరిణామాలే. బహుశా ఇది గ్రహించబట్టే ఆమె వైద్యులతో శనివారం సమావేశమై చర్చలు జరపాలని నిర్ణయించారు. ఈ పని ముందే చేసి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదు. అటు వైద్యులు కూడా తమ సమ్మె కారణంగా సమస్యతో అసలు సంబంధం లేని నిరుపేద రోగులు నానా అగచాట్లూ పడుతున్నారని గుర్తించాలి. ఏ నిరసన రూపం ఉద్దేశమైనా అంతిమంగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడమే. అది నెరవేరినట్టే గనుక వైద్యులు ఆందోళన విరమించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, తిథి శు.త్రయోదశి ప.2.44 వరకు తదుపరి చతుర్దశి, నక్షత్రం విశాఖ ఉ.10.36 వరకు తదుపరి అనూరాధ, వర్జ్యం ప.2.34 నుంచి 4.11 వరకు దుర్ముహూర్తం ఉ.5.28 నుంచి 7.12 వరకు అమృతఘడియలు... రా.12.06 నుంచి 1.43 వరకు.

సూర్యోదయం : 5.29
సూర్యాస్తమయం: 6.29
రాహుకాలం : ఉ. 9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

'గుజరాత్ మోడల్' మారేనా?

శేఖర్ గుప్తా

బీజేపీ వెలుపల ఉన్న ప్రతిభావంతులను కూడా ప్రభుత్వ శాఖల్లోకి ఆహ్వానించే సంస్కృతికి గతంలో వాజ్‌పేయి పాలన నిదర్శనం కాగా మోదీ, షా ద్వయం పార్టీ వెలుపలి రాజకీయ శక్తులకు కేంద్రంలో చోటు కల్పించలేదు. పైగా ప్రొఫెషనల్స్, స్పెషలిస్టులు, టెక్నోక్రాట్స్ పట్ల వీరు పూర్తి అవిశ్వాసంతో ఉండేవారు. చక్కటి అకడమిక్ ప్రతిష్ఠ ఉన్న ఇద్దరు ఆర్బీఐ గవర్నర్లకు మోదీ పాలనలో పట్టిన గతి దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. కానీ తొలిదఫా పాలన మూడేళ్లు పూర్తయ్యాక, ఆర్థిక వ్యవస్థ బీటలువారటం, కొన్ని రాష్ట్రాల శాసనసభల్లో, ఉపఎన్నికల్లో వెనుకంజ వేయడంతో మోదీ పాలనలో కొన్ని మార్పు సంకేతాలు కనిపించాయి. పార్టీతో సంబంధంలేని బ్యురోక్రాట్లు అత్యంత కీలక స్థానాల్లోకి రావడం దీంట్లో భాగమే. కానీ విశ్వాసం, విధేయత కలిగిన వారికి మాత్రమే చోటిచ్చే గుజరాత్ మోడల్ పాలన ప్రాథమికంగా మారబోవడం లేదు.

మోదీ-షాల నేతృత్వంలోని బీజేపీ పాలనా వ్యవస్థ అనేకమందికి ఏహ్య భావాన్ని కలిగిస్తుండవచ్చు కానీ వారి విధానాలను విశ్వసించేవారు మాత్రం దాన్ని 'గుజరాత్ మోడల్' అని ముద్దుగా పిలుచుకుంటున్నారు. ఈ విధానాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో మనం స్పష్టంగా తిలకించవచ్చు. మోదీ విమర్శకులు ఈ పరిణామాన్ని 2002 తదుపరి విభజన రాజకీయాలు అని ముద్రవేసేశారు. అయితే గుజరాత్ నమూనా గురించి కాస్త తక్కువ వివాదాస్పదమైన వ్యక్తీకరణను కూడా మనం చూడవచ్చు. అదేమిటంటే కేంద్రీకృత పాలన. కావాలంటే ప్రధానమంత్రి కార్యాలయంలో తాజా మార్పుల కేసే చూడండి. మోదీ ముఖ్య సహాయకులలో ముగ్గురికి ఇప్పుడు కేబినెట్ ర్యాంక్ కల్పించడం మునుపెన్నడూ జరగని, చూడని వ్యవహారం.

మోదీ గుజరాత్ పాలనకు ఇది సహజ క్రమాభివృద్ధి మాత్రమే. కానీ, ఎవరికీ ఇబ్బంది లేకుండా ఈ పరిణామాన్ని మోదీ పాలన నమూనాగా చెప్పుకుందాం. ఇది 2001-02లో గుజరాత్‌లో ఆవిష్కృతమైంది. 2002 నుంచి 2014 వరకు ఈ నమూనా పరిణమిస్తూ వచ్చింది. ఈ నమూనాను 2014లో మోదీ ఢిల్లీకి వెంటబెట్టుకుని వచ్చారు. ప్రధానిగా రెండో దఫాలో అది మరింత ప్రబలంగా మారనుంది.

మోదీ నమూనాకు సంబంధించినంత వరకు అయిదు ముఖ్యమైన మూలస్తంభాలు కనిపిస్తున్నాయి. 1. విశ్వసనీయమైన లెఫ్టినెంట్ల ద్వారా పార్టీని పూర్తిగా అజమాయిషీ చేయగల సుప్రీమో చీఫ్ ఎగ్జిక్యూటివ్. 2. ఎంపిక చేసుకున్న కొద్దిమంది ప్రభుత్వ అధికారుల ద్వారా పాలించడం, వీరికి రిటైర్మెంట్ అనేదే ఉండదు. 3. ఒక దఫా పాలనలో సాధ్యమయ్యే ఫలితాలను ఇవ్వగల కొన్ని ఆలోచనలతో నడిచే మెషీన్-మోడ్ పాలన. దీన్ని కొద్ది మంది వ్యక్తులు మాత్రమే నడుపుతుంటారు. 4. సైద్ధాంతిక బహుళ చిత్రాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సడలనివ్వకపోవడం. 5. పార్టీ లోపల, వెలుపల ప్రతిపక్షాన్ని మొత్తంగా తటస్థం చేయడం, దీనికి సామ దాన భేద దండోపాయాలన్నింటినీ ఉపయోగిస్తారు.

ఈ నమూనా గుజరాత్‌లో అద్భుతంగా పనిచేసింది. ఎందుకంటే గుజరాత్ ఒక మధ్య స్థాయి, సాపేక్షికంగా తక్కువ వైవిధ్యతలతో కూడిన రాష్ట్రం. ఇలాంటి నమూనా భారతదేశ వ్యాప్తంగా పనిచేయగలుగుతుందా అని చాలా అనుమానాలున్నాయి. ఇప్పటికే కొన్ని సార్లు ఈ నమూనా హెచ్చరికలు పంపింది. పెద్దనోట్ల రద్దు, విదేశీ విధానంలో కొన్ని వెనుకంజలు (ప్రత్యేకించి ఇరుగుపొరుగు దేశాల్లో ప్రారంభ విజయాల తర్వాత), వృద్ధి క్షీణత, ఉద్యోగాలు కోల్పోవడం, 2017 గుజరాత్ ఎన్నికల ఫలితం వంటివి వీటిలో కొన్ని. కానీ అంతిమంగా వచ్చిన ఫలితాలే ముఖ్యమైనవి. కేంద్రంలో బీజేపీ పార్టీ 303 స్థానాలతో కుదురుకుంది.

అన్ని రాజధానీ నగరాలకు మల్లే, ఢిల్లీ మొట్టమొదటి లక్షణం బ్యురోక్రటిక్ తత్వం. అందుకే మోదీకి కూడా తన ముగ్గురు సహాయకులకు పదోన్నతి కల్పించక తప్పలేదు. మాజీ ఐఎఫ్ఎస్ అధికారి ఎస్. జైశంకర్‌ను విదేశీ వ్యవహారాల మంత్రిగా ఎంచుకున్నాక, ర్యాంకుల పరమైన అవరోధాన్ని అధిగమించడానికి మాజీ ఐపీఎస్ అధికారి అజిత్ దోవల్‌ను జాతీయ భద్రతా సలహాదారుగా ప్రమోట్ చేయక తప్పింది కాదు. ఆ విధంగా దోవల్‌ని ప్రమోట్ చేశాక, ఐఏఎస్ నుంచి నృపేంద్ర మిశ్రా, పీకే మిశ్రాలకు సమాన స్థాయిని ఇవ్వక తప్పలేదు. ప్రొటోకాల్‌కి సంబంధించిన ఈ అనివార్యతలను మీరు జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరముంది. గతంలో కూడా మంత్రుల స్థాయి లేని వారికి కేబినెట్ ర్యాంకు కల్పించక పోలేదు. ప్రత్యేకించి ప్లానింగ్ కమిషన్, నీతి అయోగ్ అధిపతుల విషయంలో ఇలాగే జరిగింది. ఇక యూపీఏ-2 హయాంలోనూ నందన్ నీలేకనికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) అధిపతిగా స్థానం కల్పించారు. అయితే ఇలాంటి వివరణ మూడు అంశాలను తప్పించుకోలేదు. మొదటగా, మోదీ ప్రపంచంలో వివరణ అనే భావనే తార్కిక విరుద్ధమైనది. రెండోది, మోదీ అనివార్యతకు గురై ఈ మార్పులను చేయాల్సి వచ్చిందని ఇది సూచిస్తోంది. పైగా బ్యురోక్రాటిక్ ప్రొటోకాల్ విషయంలో తప్పితే మోదీకి ఏ సందర్భంలోనూ బలవంతపు నిర్ణయాలను తీసుకున్న చరిత్ర లేదు. అద్భుత విజయాన్ని సాధించిన తర్వాత ఇలాంటి మార్పులను ఆయన ఎందుకు చేపట్టారు? మూడు, జైశంకర్‌కి ప్రథమ స్థాయిని కల్పించడంలో మోదీ ఎలాంటి ఒత్తిడికి, అనివార్యతకులోను కాలేదు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా మోదీ ఆ మార్పుకు సిద్ధమయ్యారు. దానికనుగుణంగానే మిగతా మార్పులు కూడా సంభవించాయి.

ప్రధానిమంత్రి కార్యాలయం అమెరికా అధ్యక్షుడి కార్యనిర్వాహక కార్యాలయాన్ని తలపిస్తోంది. ఇక్కడినుంచే కీలకమైన కేబినెట్ అధికారులు (మంత్రులు) పనిచేస్తుంటారు. విదేశీ వ్యవహారాల నుంచి స్వచ్ఛ భారత్ వరకు మోదీ కీలకంగా భావించిన మంత్రివర్గాలను ఆజమాయిషీ చేయడం ద్వారానే మోదీ తొలి దఫా పాలనలో పీఎంఓ ఎదుగుతూ వచ్చింది. ఇప్పుడు ఈ శాఖలకు చెందిన ముఖ్య అధికారులు ఎదిగారు నేరుగా తమ బాస్‌కే జవాబుదారీగా ఉండే కేబినెట్ మంత్రుల స్థాయికి ఎదిగారు. కాబట్టే ప్రధాని సమానులలో ప్రథముడు అనే వెస్ట్ మినిస్టర్ శైలి కేబినెట్ వ్యవస్థ ఇక అవసరం లేదు. అమెరికా అధ్యక్షుడు వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్థాయి కలిగిన ఇద్దరు శక్తివంతమైన ఎన్ఎస్ ఏలపై విశ్వాసముంచి విదేశీ, రక్షణ శాఖలను నిర్వహిస్తుండగా, మన ప్రధానికి ఇప్పుడు ఇద్దరు చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తోడుగా ఉంటున్నారు.

మోదీ రెండో పాలనలో కొన్ని వ్యత్యాసాలు ఉంటున్నాయి. మొదటగా, ఆయన పార్టీని నేరుగా కాకుండా అమిత్ షా ద్వారా నడిపిస్తున్నారు. రెండు ఇందిరాగాంధీలాగా కొనసాగింపును ఒక సైద్ధాంతిక విషయంగా మోదీ భావించరు. ఆయన మార్పును కోరుకునే మనిషి. ఇక మూడోది ఏమిటంటే మోదీకి కుటుంబం కానీ వారసత్వం కానీ లేవు. ఈ ప్రాతిపదికన కూడా మోదీని అమెరికన్ అధ్యక్షుడితో పోల్చవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే మోదీ తర్వాత బీజేపీకి చెందిన మరొక నాయకుడు వెలుగులోకి వస్తాడు తప్ప మరికొందరు నరేంద్ర మోదీలు ఆవిర్భవించలేరు.

మోదీ తొలి దఫా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక తార్కిక విమర్శ ఏమంటే ప్రతిభ లోపించిందనే. నేనుకూడా ఈ విషయాన్నే చెబుతూ, స్వతంత్ర భారత్‌లోకెల్లా అత్యంత ప్రతిభా రాహిత్య ప్రభుత్వంగా చాలా సార్లు చెబుతూ వచ్చాను. మోదీకి చాలా సన్నిహితంగా ఉన్న వారు దీన్నే సవాలు చేస్తూ ప్రతిభ, అనుభవం లేకుంటే ఏం.. మేం క్రమంగా నేర్చుకుంటాం అని సమర్థించుకునేవారు. కానీ మేం అధికారం గెల్చుకుని దాన్ని ఇతరులకు బహుమతిగా ఇవ్వబోమని వారు చెప్పేవారు.

ఇది వాజ్‌పేయి తరహా టీమ్-బిల్డింగ్‌ను పరిత్యాగం చేయడమే అవుతుంది. వాజ్‌పేయి ప్రతిభను ప్రతి చోటనుంచి వెలికి తీసేవారు. ఉదా. జస్వంత్ సింగ్ ఆరెస్సెస్‌తో సంబంధం లేని వ్యక్తి. యశ్వంత్ సిన్హా, రంగరాజన్ కుమార మంగళం బీజేపీలోకి చాలా లేటుగా ప్రవేశించారు. ఇక జార్జి ఫెర్నాండజ్ మొదటి, చివరి బీజేపీయేతర, కాంగ్రెసేతర మంత్రిగా రక్షణ శాఖను నిర్వహించారు. అరుణ్ శౌరీ శక్తివంతమైన మార్పు ఏజెంటు. తన శాఖలోకి ఆయన వెలుపలినుంచి మేధస్సును, సమగ్రతను తీసుకొచ్చారు.

వాజ్‌పేయితో పోలిస్తే మోదీ, షాలు తమ తొలి దఫా పాలనలో పూర్తి వ్యతిరేక దిశలో నడిచారు. పార్టీ వెలుపలి ఏ రాజకీయ శక్తులకూ ప్రభుత్వంలో వీరు చోటు కల్పించలేదు. పైగా ప్రొఫెషనల్స్, స్పెషలిస్టులు, టెక్నోక్రాట్స్ పట్ల వీరు పూర్తి అవిశ్వాసంతో ఉండేవారు. అత్యున్నతమైన అకడమిక్ ప్రతిష్ఠ కలిగిన ఇద్దరు ఆర్బీఐ గవర్నర్లకు మోదీ పాలనలో పట్టిన గతి దీనికి ప్రత్యక్ష సాక్ష్యం.

మనలాంటి విమర్శకులను కాలం చెల్లిపోయినవారని మోదీ-షా ద్వయం తోసిపుచ్చేవారు. ఆంగ్లేయతత్వం కలిగిన ఢిల్లీ కులీనుల పాత్ర లేకున్నా కేంద్రప్రభుత్వం నడవగలదనే వాస్తవాన్ని మాలాంటి వారు అంగీకరించరని వారు విమర్శించేవారు. కానీ నాలుగో సంవత్సరం నాటికి ఆర్థిక వ్యవస్థ బీటలువారటం, కొన్ని రాష్ట్రాల శాసనసభల్లో, ఉపఎన్నికల్లో వెనుకంజ వేయడం జరిగిన తర్వాత కేంద్రంలో కొన్ని మార్పు సంకేతాలు కనిపించాయి. దీంట్లో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆర్కే సింగ్, హర్దీప్ పురి వంటివారు ప్రభుత్వ శాఖల్లో ప్రవేశించారు. వారు తమ స్థానాలను మరింత మెరుగుపర్చుకున్నారు కూడా. జైశంకర్ వంటివారిని అత్యున్నత పదవుల్లోకి తీసుకోవడం కూడా దీంట్లో భాగమే. ఇప్పుడు పీఎంఓలో ముగ్గురికి ప్రమోషన్ ఇచ్చారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నుంచి ఉన్నతాధికారులను వెనక్కి రప్పించి కీలక పదవుల్లో నిలిపారు.

మోదీ నమూనాను ఇప్పటికీ గుజరాత్ నమూనాగానే మనం చూస్తున్నాం. కానీ గుజరాత్‌ను పాలించడం కంటే భారతదేశాన్ని పాలించడం సవాలుతో కూడుకున్నదని గ్రహించాక, బీజేపీలో లభ్యం కాని ప్రతిభావంతులు కూడా ప్రభుత్వానికి అవసరం అవుతున్నారు. మోదీ ఇప్పుడు పార్టీ వెలుపలి ప్రతిభ కోసం చూస్తున్నారు కానీ తమ కెరీర్‌లో అత్యంత విశ్వసనీయత సాధించిన వారినే మోదీ ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సూపర్ బ్యూరోక్రాట్లతో కూడిన 'కేబినెట్' ద్వారా పాలన సాగించనున్న ప్రధాని మోదీ రెండో దఫా పాలనపై ఈ దృష్టితోనే మనం నిశిత పరిశీలన చేయాల్సి ఉంది.

వ్యాసకర్త ద ప్రింట్ చైర్మన్, ఎడిటర్-ఇన్-చీఫ్
Twitter@ShekarGupta

జాతిహితం

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

కె ట్యాక్స్

"కోడెల శివప్రసాద్ కె ట్యాక్స్ వసూళ్ల పుట్ట బద్దలవుతోంది. తండ్రికి ఉన్న పదవిని అడ్డం పెట్టుకుని కొడుకు, కూతురు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని బతికే వారిని దోచుకోవడంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుంది. కుటుంబ సభ్యుల దోపిడీని ప్రోత్సహించిన మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌పై ఎబెట్‌మెంట్ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి"

– విజయసాయిరెడ్డి
వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

నిరూపణ

"ఫేస్‌బుక్‌లో కామెంట్స్ చేసినందుకు బీజేపీ పాలనలో లేని కేరళ, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో పలువురిని అరెస్ట్ చేస్తున్నారు. కీలకమైన ఈ అయిదేళ్లూ ప్రతిపక్షాలన్నీ తాము బీజేపీ కంటే ఉత్తమమైనవని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తే బాగుండును"

– షెహ్లా రషీద్, రాజకీయ కార్యకర్త

వృత్తి

"గోరఖ్‌పూర్‌లో చిన్నారులు చనిపోయినప్పుడు ఈ డాక్టర్లు ఎవరూ ఎందుకు నిరసన ప్రదర్శించలేదో అర్థం కాదు. కానీ, ఇప్పుడు డాక్టర్ల సమ్మె కారణంగా నూతన శిశువు మరణించింది. డాక్టర్లపై దాడులు సరికాదు, అలాగే వృత్తికి న్యాయం చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది"

– గౌరవ్ పాంథీ, రాజకీయ విశ్లేషకుడు

సేవ్ డాక్టర్స్

"నయం చేసే చేతులు నెత్తురోడకూడదు. డాక్టర్లకు జీవన్మరణ సమస్య. డాక్టర్లను కాపాడండి"

– డాక్టర్ ఎ. మహమ్మద్ హకీమ్



పక్వత

"యూపీలో ఓటమికి కార్యకర్తలే కారణమని ప్రియాంకా అనడం రాజకీయ అపరిపక్వతకు నిదర్శనం. బిహార్, ఢిల్లీల్లో బీజేపీ ఓడిపోయినా బహిరంగంగా కార్యకర్తలపై విమర్శలు చేయలేదు. కార్యకర్తల ఆత్మవిశ్వాసమే ఎప్పటికీ కీలకం" – అమన్ శర్మ, జర్నలిస్ట్

గంజాయిపూత పండితే..!


శ్రీరమణ

ఆనాడు కురుక్షేత్ర మహా సంగ్రామంలో కౌరవులదే ఘోర పరాజయ మని సుయోధనుడికి మినహా అందరికీ తెలుసని చెబుతారు. సజ్జనులు, యోగులు, జ్ఞానులు ఈ భూమ్మీద ధర్మపక్షంఏదైతే, అదే విజయపతాకం ఎగురవేస్తుందని గట్టిగా విశ్వసించారు. సొంత మీడియాలు, అస్మదీయుల సర్వేలు కోళ్లై కూసినా ధర్మపక్షం, నిశ్శబ్ద విప్లవాన్ని అధర్మ పక్షానికి రుచి చూపించింది. మన చేతలు జనంలోకి వెళ్లి ఏ మాత్రం నష్టం చేయలేదని, మన నాయకుడి కబుర్లు పిచ్చి జనం చెవుల్లో అమృతం పోసినట్టు ఆనందపరిచి తెగ నమ్మించిందనీ తెగ నమ్మారు తెలుగుదేశం తమ్ముళ్లు. అదే చివరకు కొంప ముంచింది. 'పచ్చజెండా మొన్నటి దెబ్బతో ఎక్కడో గుంటలోకి వెళ్లింది. అది పైకొచ్చి తలెత్తి చూసే ఎత్తుకి చేరడానికి ఎన్ని ఎన్నికల వ్యవధి పడుతుందో ఇప్పుడిప్పుడే చెప్పలేం. ఎన్టీఆర్ తర్వాత టీడీపీకి నమ్మినబంట్లు లేనే లేరు. ఉన్నదల్లా అధికార దాహార్తులు మాత్రమే. చూరునీళ్లకి ఆశపడే వారితో గుండెలమీద చేయి వేసుకుని గుడ్ గవర్నెన్స్‌ని అందించడం అసాధ్యం. చంద్రబాబు గదినిండా కంప్యూటర్ పెట్టెలుంటే సుపరిపాలన ఆటోమాటిక్‌గా అందుతుందని అనుకున్నారో,లేదా అందర్నీ బ్రహ్మాండమని నమ్మించవచ్చని పథక రచన చేశారో తెలియదు' అంటూ వయసుపండిన అనుభవజ్ఞుడు విడమరచి చెప్పిన మాటలు. ఎన్నికలు కోసెడు దూరంలో ఉన్నాయనగానే బాబు రకరకాల తంత్రాలు ఆరంభించారు. 'చూడండి... చూడండి... ప్రజల్లో నా పరిపాలన పట్ల 75 శాతం మంది సంతృప్తిగా ఉన్నారు.ఇంకా కృషి చేస్తా. కనీసం ఇంకో 15 శాతం మందిని సంతృప్తిలో ముంచకలు వేయిస్తా. ఇదే నా తక్షణ కర్తవ్యం' అంటూ నినదించేవారు. అసలా కొలతలేమిటో, సంతృప్తి అనగా ఏ సందర్భంలో, ఏ విషయంలో... ఇవి ఎవరికీ తెలియదు. జనాన్ని అయోమయంలో పడేద్దామని బాబే అయోమయంలో పడ్డారు. చివరి దశలో మోదీని తిట్టడం, జగన్‌మోహన్‌రెడ్డి, కేసీఆర్‌ని కలగలిపి విమర్శించడం మాత్రమే మిగిలింది. ఒకప్పుడు చంద్రబాబు పెద్ద కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ అని అభివర్ణిస్తూ సోనియాని, వైఎస్సార్‌ని కలగలిపి విమర్శించారు. అదేమీ లాభించలేదు. ఆ నినాదాన్ని తర్వాత వదిలేశారు. మొన్న పూర్తిగా దిగజారి సోనియా హస్తంతో చేయికలిపి మరో అరిష్టం కొని తెచ్చుకున్నారు. నాయకుడైన వాడికి 'స్వస్వరూప జ్ఞానం' ఉండాలి. లేదా ఎవరైనా చెబితే విని ఆచరించాలి. చంద్రబాబు ఎన్నిసార్లు హౌస్‌లో కూర్చున్నారన్నది కాదు పాయింటు. ఎప్పుడైనా ఒక్కసారైనా పూర్తి స్వశక్తితో గెలిచినట్టు దాఖలాలున్నాయా? వాజ్‌పేయితో, ఇంకా వారితో వీరితో కలిసి గట్టెక్కిన సందర్భాలు మాత్రమే చంద్రబాబుకి ఉన్నాయ్‌గానీ స్వయంప్రకాశం లేదు.

అక్షర తూణీరం

ఓడిపోయిన పాలకపక్షం, మేము చేసిన గొప్ప పనులను ప్రజల్లోకి సక్రమంగా తీసుకెళ్లలేకపోయాం – అని వాపోతుంటారు. ఇలా వారిని వారు ఓదార్చుకుంటారు. పంటకాల్వలోకి సకాలంలో నీళ్లొస్తే దానికి మళ్లీ ప్రచారం దేనికి? తీగెల్లో నాణ్యమైన కరెంటు సదా ప్రవహిస్తుంటే తిరిగి ఆ విషయాన్ని బాజా భజంత్రీలు వాయించి ప్రచారం చేయాల్సిన అగత్యం ఏముంది? అలాగే రోడ్లు, వంతెనలు, ఆసుపత్రులు, పాఠశాల భవనాలు ఇలాంటి ప్రజాహిత పనులు ఏవి చేసినా వాటి గురించి కంఠశోషతో ప్రజల ముందుకు వెళ్లక్కర్లేదు. ఆ సదుపాయాలు, ఆ సంస్థలే మౌనంగా ప్రచారం చేసుకుంటాయి. ఎక్కడో ఒక పొదలో సంపెంగ పువ్వు వికసిస్తుంది. పచ్చని ఆకుల్లో కలిసిపోయి నిరాడంబరంగా తళుకుబెళుకులు లేని ఆ సంపెంగ ఎంతోమేర సువాసనలు వెదజల్లుతుంది. కనిపించకుండా తన ఉనికిని చాటుతుంది. ప్రజాహిత చర్యలు జరిగినప్పుడు కూడా ఇలాగే పరిమళిస్తాయ్. గంజాయి పుట్టినప్పుడు అచ్చం బంతి మొక్కలా ఉంటుంది. పెరిగి పెద్దయి పూతకి వస్తుంది. అయినా గంజాయి లోగుట్టు ఎవరికీ తెలియదు. పూత కొద్దిరోజులకి పక్వానికొస్తుంది. దాన్నే 'కళ్లెకి రావడం' అంటారు. ఇహ చూడండి కొన్ని మైళ్ల దూరం ఆ వాసన వ్యాపిస్తుంది. తె

1 ఇంగ్లండ్ తరఫున ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు చేసిన క్రికెటర్‌గా రూట్ (3 సెంచరీలు) నిలిచాడు. పీటర్సన్ (2) పేరిట ఉన్న రికార్డును రూట్ బద్దలు కొట్టాడు.

2 ఒకే మ్యాచ్‌లో కనీసం రెండు వికెట్లు తీసి, రెండు క్యాచ్‌లు పట్టి, సెంచరీ కూడా చేసిన రెండో క్రికెటర్ జో రూట్. గతంలో ఈ ఘనత అరవింద డిసిల్వా (శ్రీలంక-1996లో ఆస్ట్రేలియాపై; 107 నాటౌట్, 3/42, 2 క్యాచ్‌లు) పేరిట ఉంది.

6 ప్రపంచకప్ చరిత్రలో వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ జట్టుకిది వరుసగా ఆరో విజయం. చివరిసారి వెస్టిండీస్ 1979 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌ను ఓడించింది. ఆ తర్వాత ఇంగ్లండ్ 1987 (రెండు సార్లు), 1992, 2007, 2011, 2019 ప్రపంచకప్‌లలో వెస్టిండీస్‌పై గెలిచింది.

వాన లేకపోతే... బోణీ గ్యారంటీ!

- దక్షిణాఫ్రికా, అఫ్గాన్ మ్యాచ్ నేడు
- ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని ఇరు జట్లు
- సాయంత్రం 6 గంటల నుంచి స్టార్‌స్పోర్ట్స్-3లో ప్రత్యక్ష ప్రసారం

కార్డిఫ్: ఈ ప్రపంచకప్‌లో ఇప్పటివరకు అసలు గెలవలేకపోయిన జట్లు దక్షిణాఫ్రికా, అఫ్గానిస్తాన్. ఎట్టకేలకు ఈ రెండు జట్ల మధ్య పోరు జరుగనుండటంతో ఖాతా తెరిచే అవకాశం వచ్చినట్లయింది. శనివారం వానే లేకపోతే... అట్టడుగు స్థానాల్లో ఉన్న ఈ జట్లలో ఏదో ఒక జట్టు గెలుపుబాట పడుతుంది. ఈ మెగా ఈవెంట్ సఫారీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎప్పుడైనా క్వార్టర్స్, సెమీస్‌లోనో దురదృష్టంతో దూరమయ్యే దక్షిణాఫ్రికా ఈసారి ఆరంభం నుంచే కష్టాలు ఎదుర్కొంటుంది. వరుసగా ఇంగ్లండ్, బంగ్లాదేశ్, భారత్ చేతిలో ఓడిన సఫారీ జట్టు విండీస్‌తో వర్షం వల్ల ఆడలేకపోయింది. ఆడాల్సిన 9 మ్యాచ్‌ల్లో నాలుగు మ్యాచ్‌లు పూర్తయినా గెలవని ఈ జట్టు సెమీస్ అవకాశాల్ని దాదాపు కోల్పోయింది. మరోవైపు క్రికెట్ కూన అఫ్గానిస్తాన్ కూడా వరుసగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఓడింది. ఆసీస్, లంక, కివీస్‌లను ఎదుర్కోలేకపోయింది. అయితే దక్షిణాఫ్రికాలాంటి పటిష్ఠ జట్టును ఓడిస్తుందన్న నమ్మకం లేకపోయినా... రోజు కలిసొస్తే, సఫారీకి దురదృష్టం వెంటాడితే మాత్రం అఫ్గాన్ గెలిచే అవకాశాల్ని కొట్టిపారేయలేం. పైగా నిలకడలేని బ్యాటింగ్ లైనప్ సఫారీని నిండా ముంచుతోంది. ఆమ్లా వరుసగా విఫలమవుతున్నాడు. కెప్టెన్ డు ప్లెసిస్, ఓపెనర్, కీపర్ డికాక్ బాధ్యతను తీసుకుంటే పరుగుల వరద పారించొచ్చు. బౌలింగ్‌లో రబడపైనే జట్టు ఆధారపడింది. మరోవైపు కెప్టెన్ గుల్బదిన్ నైబ్, హజ్రతుల్లా, ఆల్‌రౌండర్ నబీ బ్యాటింగ్‌లో రాణిస్తే దక్షిణాఫ్రికాను ఎదుర్కోవచ్చు. రషీద్ ఖాన్, ముజీబ్ బౌలింగ్‌లో సత్తాచాటితే... ప్రత్యర్థి ఫామ్ దృష్ట్యా అనూహ్య ఫలితాన్ని ఆశించవచ్చు.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	నె.ర.రే.	పా
న్యూజిలాండ్	4	3	0	1	2.163	7
ఇంగ్లండ్	4	3	1	0	1.557	6
ఆస్ట్రేలియా	4	3	1	0	0.570	6
భారత్	3	2	0	1	0.539	5
శ్రీలంక	4	1	1	2	-1.517	4
వెస్టిండీస్	4	1	2	1	0.666	3
బంగ్లాదేశ్	4	1	2	1	-0.714	3
పాకిస్తాన్	4	1	2	1	-1.654	3
దక్షిణాఫ్రికా	4	0	3	1	-0.952	1
అఫ్గానిస్తాన్	3	0	3	0	-1.493	0

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు, నె.ర.రే-నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు

రూట్ సెంచరీ అభివాదం

ఆడుతూ... పాడుతూ

హార్డ్ హిట్టర్లు... మెరుపు పేసర్లతో నిండిన ఇంగ్లండ్ జట్టులో హంగు ఆర్భాటాలు లేకుండా, తన పని తాను చేసుకుంటూ పోతూ, సాత్వికంగా కనిపించే ఆటగాడు జో రూట్. ఓ దశలో ఆ జట్టు దూకుడైన ఆటతో రూట్ అవసరం ఇక లేదనిపించింది. కానీ, అతడో వెలకట్టలేని ఆభరణం. అందుకే... ఎందరు విధ్వంసక బ్యాట్స్‌మెన్ పోటీకి వచ్చినా రూట్‌ను మాత్రం ఇంగ్లండ్ పక్కన పెట్టలేదు. ఈ నమ్మకానికి తగ్గట్లే... వన్డేలకు సరిగ్గా సరిపోయే సొగసైన ఆటతో వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో తన విలువను మరోసారి చాటాడతడు. పార్ట్‌టైమ్ స్పిన్‌తో ప్రత్యర్థిని కీలక సమయంలో కోలుకోలేని దెబ్బకొట్టి... జట్టు అవసరాల రీత్యా ఓపెనింగ్‌కు దిగి అజేయ సెంచరీతో గెలిపించాడు. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘనవిజయం • జో రూట్ ఆల్‌రౌండ్ ప్రతిభ
మెరిసిన ఆర్చర్, వుడ్ • బ్యాటింగ్ వైఫల్యంతో తేలిపోయిన కరీబియన్లు

సౌతాంప్టన్: జో రూట్ (94 బంతుల్లో 100 నాటౌట్; 11 ఫోర్లు; 2/27; 2 క్యాచ్‌లు) ఆల్‌రౌండ్ ప్రదర్శన మినహా... భారీ స్కోర్లు, మెరుపు ఇన్నింగ్స్ ఏమీ లేకుండా ఇంగ్లండ్-వెస్టిండీస్ మ్యాచ్ సాదాసీదాగా సాగిపోయింది. రెండు జట్ల మధ్య శుక్రవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్లతో సునాయాస విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కరీబియన్ జట్టు బ్యాట్స్‌మెన్ పేలవ షాట్లతో వికెట్లు పారేసుకోవడంతో 44.4 ఓవర్లలో 212 పరుగులకే ఆలౌటైంది. నికోలస్ పూరన్ (78 బంతుల్లో 63; 3 ఫోర్లు, సిక్స్) టాప్ స్కోరర్. ఓపెనర్ క్రిస్ గేల్ (41 బంతుల్లో 36; 5 ఫోర్లు, సిక్స్), హెట్‌మైర్ (48 బంతుల్లో 39; 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. ఆతిథ్య జట్టు పేసర్లు మార్క్ వుడ్ (3/18), జోఫ్రా ఆర్చర్ (3/30) కట్టుదిట్టంగా బంతులేయగా, రూట్ కీలక సమయంలో రెండు వికెట్లు తీశాడు. అనంతరం అతడు బెయిర్‌స్టో (46 బంతుల్లో 45; 7 ఫోర్లు)తో కలిసి ఛేదనలో శుభారంభం అందించాడు. దీంతో జట్టు ఏ దశలోనూ ఇబ్బంది పడకుండా 33.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.

సమష్టి వైఫల్యంతో...

మ్యాచ్‌లో వెస్టిండీస్ పరాజయానికి ఇంగ్లండ్ బౌలింగ్ ప్రతిభ కంటే బ్యాట్స్‌మెన్ చెత్త షాట్లే కారణం. కాస్త నిలదొక్కుకుంటే పరుగులు చేసే వీలున్నా... అడ్డదిడ్డంగా బాది వారు ఔటయ్యారు. అధ్వాన ఫామ్ కొనసాగిస్తూ ఓపెనర్ ఎవిన్ లూయిస్ (2) మూడో ఓవర్లోనే బౌల్డయ్యాడు. గేల్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా... షై హోప్ (11) పూర్తిగా తడబడ్డాడు. వీరిద్దరూ రెండు బంతుల వ్యవధిలో వెనుదిరగడంతో జట్టు బాధ్యతంతా హెట్‌మైర్, పూరన్‌పై పడింది. ఈ కుర్రాళ్లు సమన్వయంతో బ్యాటింగ్ చేస్తూ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. రన్‌రేట్‌ను పెంచుకుంటూ పోతూ వీరు నాలుగో వికెట్‌కు 89 పరుగులు జోడించి పరిస్థితి చక్కదిద్దుతుండగా రూట్ దెబ్బకొట్టాడు. వరుస ఓవర్లలో హెట్‌మైర్, కెప్టెన్ హోల్డర్ (9)లను రిటర్న్ క్యాచ్‌లతో పెవిలియన్ చేర్చాడు. రసెల్ (16 బంతుల్లో 21; ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుకు వుడ్ తెరదించాడు. ఆర్చర్ పదునైన పేస్‌తో పూరన్‌ను ఔట్ చేశాక విండీస్ ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎంతోసేపు పట్టలేదు.

ఆతిథ్య జట్టు అలవోకగా...

అడపాదడపా షార్ట్ పిచ్ బంతులు వేయడం మినహా విండీస్ పేసర్లు ప్రభావవంతంగా లేకపోవడంతో ఛేదన ఇంగ్లండ్‌కు నల్లేరుపై నడకే అయింది. బౌండరీలు బాదుతూ బెయిర్‌స్టో, రూట్ ఓవర్‌కు 6 పైగా పరుగులు చేస్తూ పోయారు. తొలి వికెట్‌కు 95 పరుగులు జోడించాక బెయిర్ స్టో ఔటయ్యాడు. రూట్‌తో రెండో వికెట్‌కు 104 పరుగులు జోడించిన క్రిస్ వోక్స్ (54 బంతుల్లో 40; 4 ఫోర్లు) లక్ష్యానికి చేరువలో వెనుదిరిగాడు. ఈ క్రమంలో రూట్ 50 బంతుల్లో అర్ధ సెంచరీ, 93 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కెరీర్‌లో అతడికి 16వ వన్డే సెంచరీ కాగా, ఈ ప్రపంచ కప్‌లో రెండోది. స్టోక్స్ (6 బంతుల్లో 10 నాటౌట్; 2 ఫోర్లు) విజయ లాంఛనం పూర్తి చేశాడు.

స్కోరు వివరాలు

వెస్టిండీస్ ఇన్నింగ్స్: గేల్ (సి) బెయిర్‌స్టో (బి) ప్లంకెట్ 36; లూయిస్ (బి) వోక్స్ 2; హోప్ (ఎల్బీడబ్ల్యూ) (బి) వుడ్ 11; పూరన్ (సి) బట్లర్ (బి) ఆర్చర్ 63; హెట్‌మైర్ (సి అండ్ బి) రూట్ 39; హోల్డర్ (సి అండ్ బి) రూట్ 9; రసెల్ (సి) వోక్స్ (బి) వుడ్ 21; బ్రాత్‌వైట్ (సి) బట్లర్ (బి) ఆర్చర్ 14; కాట్రెల్ (ఎల్బీడబ్ల్యూ) (బి) ఆర్చర్ 0; థామస్ (నాటౌట్) 0; గాబ్రియెల్ (బి) వుడ్ 0; ఎక్స్‌ట్రాలు 17; **మొత్తం (44.4 ఓవర్లలో ఆలౌట్) 212.**

వికెట్ల పతనం: 1-4, 2-54, 3-55, 4-144, 5-156, 6-188, 7-202, 8-202, 9-211, 10-212. **బౌలింగ్:** వోక్స్ 5-2-16-1; ఆర్చర్ 9-1-30-3; ప్లంకెట్ 5-0-30-1; వుడ్ 6.4-0-18-3; స్టోక్స్ 4-0-25-0; రషీద్ 10-0-61-0; రూట్ 5-0-27-2.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: బెయిర్‌స్టో (సి) బ్రాత్‌వైట్ (బి) గాబ్రియెల్ 45; జో రూట్ (నాటౌట్) 100; వోక్స్ (సి) సబ్ (అలెన్) (బి) గాబ్రియెల్ 40; స్టోక్స్ (నాటౌట్) 10, ఎక్స్‌ట్రాలు 18; **మొత్తం (33.1 ఓవర్లలో 2 వికెట్లకు) 213.**

వికెట్ల పతనం: 1-95, 2-199.

బౌలింగ్: కాట్రెల్ 3-0-17-0, థామస్ 6-0-43-0, గాబ్రియెల్ 7-0-49-2, రసెల్ 2-0-14-0, హోల్డర్ 5.1-0-31-0, బ్రాత్‌వైట్ 5-0-35-0, గేల్ 5-0-22-0.

వుడ్

ఆర్చర్

ఇంగ్లండ్‌కు గాయాల బెడద

హోట్ ఫేవరెట్ ఇంగ్లండ్‌కు ప్రపంచ కప్‌లో గాయాల బెడద తీవ్రమవుతోంది. కీలక బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ కండరాల గాయం నుంచి కోలుకున్నాడని ఊరట చెందుతుండగానే, స్టార్ ఓపెనర్ జేసన్ రాయ్, కెప్టెన్ ఇయాన్ మోర్గాన్‌లు వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడ్డారు. విండీస్ ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో ఫీల్డింగ్ చేస్తూ తొడ కండరాలు పట్టేయడంతో మైదానాన్ని వీడిన రాయ్ తిరిగి రాలేదు. నిబంధనల ప్రకారం అతడు మైదానం బయట ఎంత సమయమైతే ఉన్నాడో అంత సమయం, లేదంటే ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడిన తర్వాత బ్యాటింగ్‌కు రావాల్సి ఉంటుంది. దీంతో రాయ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీల్లేకపోయింది. ఇక మోర్గాన్... విండీస్ ఇన్నింగ్స్ 40వ ఓవర్లో వెన్నునొప్పితో తప్పుకొన్నాడు. ఈ నేపథ్యంలో బెయిర్‌స్టోతో కలిసి రూట్ ఓపెనింగ్‌కు దిగగా, వోక్స్‌ను వన్‌డౌన్‌లో పంపాల్సి వచ్చింది. మరోవైపు పేసర్ మార్క్ వుడ్ మోకాలి నొప్పితో ఇబ్బంది పడుతున్నాడు. అతడు శుక్రవారం ఫిట్‌నెస్ టెస్ట్ ఎదుర్కొని మరీ మ్యాచ్ ఆడటం గమనార్హం.

రమణ్‌దీప్ గోల్ సంబరం

భారత్ గర్జన

- సెమీస్‌లో ఆసియా క్రీడల చాంపియన్ జపాన్‌పై 7-2తో ఘనవిజయం
- టోక్యో ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీకి బెర్త్ ఖరారు
- రేపు జరిగే ఫైనల్లో దక్షిణాఫ్రికాతో అమీతుమీ

భువనేశ్వర్: తాడోపేడో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టు గర్జించింది. ఆసియా క్రీడల చాంపియన్ జపాన్‌ను 7-2 గోల్స్ తేడాతో ఓడించింది. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) సిరీస్ ఫైనల్స్ హాకీ టోర్నమెంట్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. భారత్ తరఫున రమణ్‌దీప్ సింగ్ రెండు గోల్స్ చేయగా... హార్దిక్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, వివేక్ ప్రసాద్, గురుసాహిబ్జిత్ సింగ్ ఒక్కో గోల్ సాధించారు. జపాన్ జట్టు తరఫున కెంజి కిటజాటో, కొటా వతనాబె గోల్స్ చేశారు. జపాన్‌పై విజయంతో భారత్ ఈ ఏడాది చివర్లో జరిగే టోక్యో ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌కు బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మరో సెమీఫైనల్లో దక్షిణాఫ్రికా 2-1తో అమెరికాను ఓడించి ఆదివారం జరిగే ఫైనల్లో భారత్‌తో అమీతుమీకి సిద్ధమైంది. భారత్‌తోపాటు దక్షిణాఫ్రికా కూడా టోక్యో ఒలింపిక్స్ అర్హత టోర్నీకి బెర్త్‌ను దక్కించుకుంది.

లీగ్ దశలో అజేయంగా నిలిచిన భారత్ అదే దూకుడును సెమీఫైనల్లోనూ కొనసాగించింది. తొలి క్వార్టర్‌లో జపాన్ నుంచి ప్రతిఘటన ఎదురైనా ఆ తర్వాత ఒక్కసారిగా విజృంభించింది. ఆట రెండో నిమిషంలోనే కెంజి కిటజాటో గోల్‌తో జపాన్ ఖాతా తెరిచింది. ఈ షాక్ నుంచి భారత్ వెంటనే తేరుకుంది. ఏడో నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలిచాడు. దాంతో స్కోరు 1-1తో సమమైంది. 14వ నిమిషంలో వరుణ్ కుమార్ మరో పెనాల్టీ కార్నర్‌ను లక్ష్యానికి చేర్చాడు. దాంతో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే 20వ నిమిషంలో కొటా వతనాబె గోల్‌తో జపాన్ స్కోరును 2-2తో సమం చేసింది. కానీ వారి ఆనందం ఎక్కువసేపు నిలువలేదు. భారత్ రెండు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ చేసి 4-2తో ముందంజ వేసింది. ఆ తర్వాత అదే జోరును కొనసాగించి పది నిమిషాల వ్యవధిలో మరో మూడు గోల్స్ చేసి ఆధిక్యాన్ని 7-2కు పెంచుకొని విజయాన్ని ఖాయం చేసుకుంది.

శ్రీలంకకు పరీక్ష

- పటిష్ఠమైన ఆసీస్‌తో పోరు నేడు
- నిలకడలేమి అసలు ప్రత్యర్థి
- మధ్యాహ్నం 3 గంటల నుంచి స్టార్‌స్పోర్ట్స్-1లో ప్రత్యక్షప్రసారం

లండన్: రెండు మ్యాచ్‌లు వర్షార్పణంతో డీలా పడిన శ్రీలంక శనివారం డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. ఈ ప్రపంచ కప్‌లో లంక జూన్ 4 తర్వాత బరిలోకే దిగలేదు. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో జరగాల్సిన మ్యాచ్‌లు కనీసం టాస్ అయిన పడకుండానే రద్దయ్యాయి. నాలుగు మ్యాచ్‌ల్లో ఒకటి మాత్రమే గెలిచిన ఈ జట్టు 4 పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది. జట్టు పరిస్థితి అధోగతిలో ఉంది. నిలకడే లేని బ్యాటింగ్ జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. కివీస్‌తో చేతులేత్తేసిన బ్యాట్స్‌మెన్... అఫ్గాన్ ధాటికీ ఆపసోపాలు పడ్డారు. ఏదో బౌలర్ల పుణ్యమాని ఆ మ్యాచ్ గెలిచింది. బ్యాటింగ్‌లో కెప్టెన్ కరుణరత్నే, కుశాల్ పెరీరా మాత్రమే ఫామ్‌లో ఉన్నారు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ మిగతావారంతా మూకుమ్మడిగా విఫలమయ్యారు. ఆల్‌రౌండర్ మ్యాథ్యూస్ రెండు సార్లు డకౌటయ్యాడు. బౌలింగ్‌లో మలింగ, నువాన్ ప్రదీప్‌లు ఆకట్టుకునే ప్రదర్శన ఇచ్చారు. మరోవైపు ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో దూసుకెళుతోంది. ఒక్క భారత్ చేతిలో ఓడిన కంగారూ సేన మూడింట గెలిచి పట్టికలో రెండో స్థానంలో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా ఏ రకంగా చూసినా కూడా ఇపుడున్న లంక కంటే టోర్నీ ఫేవరెట్ ఆస్ట్రేలియా ఎన్నో రెట్లు ముందంజలో ఉంది. వార్నర్, స్మిత్, ఫించ్, ఖాజా, క్యారీ అందరూ టచ్‌లోకి వచ్చేశారు. జట్టుకు అవసరమైనపుడు కూల్టర్ నైల్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆదుకుంటున్నాడు. బౌలింగ్‌లో స్టార్క్, కమిన్స్ ప్రత్యర్థుల వెన్నువిరుస్తున్నారు. పటిష్ఠమైన ఫించ్ సేనను ఎదుర్కోవాలంటే శ్రీలంక సర్వశక్తులు ఒడ్డాల్సిందే.

ముఖాముఖి...

ఇప్పటివరకు ఆస్ట్రేలియా, శ్రీలంక జట్ల మధ్య 96 మ్యాచ్‌లు జరిగాయి. 60 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా గెలుపొందగా... శ్రీలంకకు ఖాతాలో 32 విజయాలు చేరాయి. నాలుగు మ్యాచ్‌లు రద్దయ్యాయి. ప్రపంచకప్ చరిత్రలో ఈ రెండు జట్లు తొమ్మిదిసార్లు తలపడ్డాయి. ఏడు సార్లు ఆస్ట్రేలియాను విజయం వరించగా... ఒకసారి మాత్రమే శ్రీలంక (1996 ఫైనల్లో) గెలిచింది. మరో మ్యాచ్ రద్దయింది.

అవేం పిచ్‌లు... ఇదేం వివక్ష!

'టోర్నీ ఆడేందుకు వచ్చిన పది దేశాలను సమానంగా చూడాలి. కానీ ఏ విషయంలోనూ మమ్మల్ని అలా చూడట్లేదు. పిచ్, నెట్స్, బస, బస్సు ఇలా అన్నింటా సవతి తల్లి ప్రేమే చూపిస్తున్నారు. మేం ఇప్పటి వరకు ఆడిన మ్యాచ్‌ల్లో అన్ని బౌన్సీ వికెట్లే! బ్యాటింగ్‌కు అవకాశమున్న పిచ్‌లే ఇవ్వలేదు. ప్రాక్టీస్‌లోనూ వివక్షే. బస ఏర్పాట్లూ అరకొరే! అందరికీ మూణ్నాలుగు నెట్స్ ఇస్తే... మాకు రెండింటితో సరిపెట్టారు. అందరికి సౌకర్యవంతమైన డబుల్ డెక్కర్ బస్సులిస్తే మాకేమో తక్కువ సీట్లున్న బస్సుతో లాగిస్తున్నారు. స్విమ్మింగ్ పూల్ లేని హోటల్లో బస ఏర్పాటు చేశారు. పేసర్లు సేదతీరేందుకు కొలను అవసరం లేదా' అని శ్రీలంక జట్టు మేనేజర్ అశాంత డి మెల్ ఐసీసీకి ఫిర్యాదు చేశారు.

లంక కెప్టెన్ కరుణరత్నే

జట్లు (అంచనా)

శ్రీలంక: కరుణరత్నే (కెప్టెన్), కుశాల్ పెరీరా, తిరిమన్నె, కుశాల్ మెండిస్, మాథ్యూస్, డిసిల్వా, తిసారా పెరీరా, ఉదాన, లక్మల్, ప్రదీప్, మలింగ. **ఆస్ట్రేలియా:** ఫించ్ (కెప్టెన్), వార్నర్, ఖాజా, స్మిత్, మ్యాక్స్‌వెల్, మార్ష్, క్యారీ, కూల్టర్ నైల్, కమిన్స్, స్టార్క్, జంపా.

సిరిసిల్లకు 'సింగరేణి' వస్త్రాల ఆర్డర్లు

- నేతన్నలకు చేతినిండా పని
- ఇప్పటికే బతుకమ్మ చీరల పనితో బిజీబిజీ
- టెక్స్‌టైల్ పార్క్‌లో రూ. 60 కోట్లతో సీఎఫ్‌సీకి ప్రతిపాదనలు
- పార్క్‌లో మౌలిక వసతులకోసం పనులు

సిరిసిల్ల: సిరిసిల్లలో నేతన్నలకు ప్రస్తుతం చేతినిండా పని లభిస్తోంది. తాజాగా సింగరేణి కార్మికులకు సంబంధించిన యూనిఫాం వస్త్రాల తయారీ ఆర్డర్లు వచ్చాయి. గతంలో ఎన్నడూలేని విధంగా సింగరేణి సంస్థ నుంచి రూ.3 కోట్ల విలువైన 3 లక్షల మీటర్ల వస్త్రోత్పత్తి ఆర్డర్లు సిరిసిల్లకు లభించాయి. ఇంత భారీ ఆర్డర్లు సింగరేణి నుంచి రావడం ఇదే తొలిసారి. పట్టణ శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్రాల ఉత్పత్తి నిరంతరం సాగుతోంది. ఇప్పటికే మహిళలు, యువతులు బతుకమ్మ చీరలు నేస్తున్నారు. ఇవే కాక క్రిస్మస్, రంజాన్ వంటి పండుగలు, కేసీఆర్ కిట్లు, రాజీవ్ విద్యామిషన్ యూనిఫాంలు, సాంఘిక సంక్షేమ శాఖకు కావాల్సిన వస్త్రాలను ఇక్కడి నేత కార్మికులు తయారు చేస్తున్నారు.

ఆధునిక మగ్గాలపై తయారీ..

ఆధునిక మగ్గాలపై సింగరేణి వస్త్రాలను తయారు చేసి అందిస్తున్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లో ఆధునికమైన ర్యాపియర్ లూమ్స్‌పై వస్త్రోత్పత్తి సాగుతోంది. ఇక్కడ నాణ్యమైన వస్త్రం తయా రు అవుతుండటంతో మరిన్ని ప్రభుత్వ ఆర్డర్లు వచ్చేందుకు అవకాశం ఉందని నేతన్నలు అంటున్నారు. ఇప్పటికే పట్టణంలో 23,500 మరమగ్గాలపై 6.23 కోట్ల మీటర్ల బతుకమ్మ చీరల వస్త్రాన్ని తయారు చేస్తున్నారు. 94 లక్షల చీరల ఉత్పత్తి లక్ష్యాన్ని ఆగస్టులోగా సాధించే దిశగా శ్రమిస్తున్నారు. పాతిక వేల మంది కార్మికులు ఈ పనుల్లో బిజీగా ఉన్నారు.

టెక్స్‌టైల్ పార్క్‌లో రూ. 60 కోట్లతో సీఎఫ్‌సీ..

ఇదిలా ఉండగా సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో రూ.60 కోట్లతో కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. సీఎఫ్‌సీలో ఆధునికమైన సైజింగ్, ప్రాసెసింగ్, యార్న్ డయింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటుతోపాటు, డిజిటల్ ప్రింటింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తారు. దీంతో సిరిసిల్లలో తయారయ్యే వస్త్రాన్ని విదేశాలకు ఎగుమతి చేసే విధంగా ఇక్కడే ప్రాసెసింగ్ చేసేందుకు అవకాశం ఉంది. జూలై, లేదా ఆగస్టులో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా సీఎఫ్‌సీకి శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది.

పార్క్‌లో మౌలిక వసతులకోసం పనులు ..

సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో మౌలిక వసతుల కల్పనకు చురుగ్గా పనులు సాగుతున్నాయి. ఆధునిక హంగులతో పరిపాలన భవనం, శిక్షణ కేంద్రం ఆధునీకీకరణకు ప్రభుత్వం రూ.4.39 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం ఈ పనులు సాగుతున్నాయి. అలాగే రోడ్ల నిర్మాణానికి రూ.3.76 కోట్లు మంజూరు చేశారు. మొత్తంగా రూ.13.47 కోట్లతో వివిధ పనులు కొనసాగుతున్నాయి.

అధిక టారిఫ్‌తో ఉత్పత్తిదారుల ఇబ్బంది..

కాగా, సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో విద్యుత్ టారిఫ్ రేట్లు ఎక్కువగా ఉండటంతో వస్త్రోత్పత్తిదారులు ఇబ్బంది పడుతున్నారు. యూనిట్ విద్యుత్ రేటు రూ.7 ఉండగా.. పొరుగు రాష్ట్రాల్లో చాలాతక్కువగా ఉంది. ఈ విషయాన్ని గుర్తించిన సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 2014 వరకు విద్యుత్ బిల్లులను రీయింబర్స్‌మెంట్ చేశారు. ప్రస్తుతం వస్త్రపరిశ్రమకు 50 శాతం రాయితీపై విద్యుత్ సరఫరా అవుతోంది. అదే టెక్స్‌టైల్ పార్క్‌లో ఎక్కువ రేట్లు ఉండడంతో వస్త్రోత్పత్తిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సీఎఫ్‌సీతో మెరుగైన ఫలితాలు

సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో సీఎఫ్‌సీ ఏర్పాటుతో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో చాలాపనులు సాగుతున్నాయి. సీఎఫ్‌సీ ఏర్పాటు చేస్తే.. సిరిసిల్లలోనే వస్త్రాలను ఫినిషింగ్ చేసి ఎగుమతి చేయవచ్చు. కార్మికులకు మెరుగైన ఉపాధి లభిస్తుంది.

– అన్నల్‌దాస్ అనిల్‌కుమార్, పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు

జైలు ఉత్పత్తులకు ఉచిత డెలివరీ

- రూ. 5 వేల పైన వస్తువులకు వర్తింపు
- కంది జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్

సంగారెడ్డి అర్బన్: కందిలో ఉన్న సంగారెడ్డి జిల్లా జైలులో ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసిన వారికి అధికారులు ఉచిత డెలివరీ సదుపాయాన్ని కల్పించారు. రూ.5 వేలు.. ఆపైన ఆర్డర్ ఇస్తే వారి ఇంటి వద్దకే వస్తువులను ఉచితంగా డెలివరీ చేస్తున్నామని జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ తెలిపారు. కాగా, ఈ నెల 11న జైలులో ఎఫ్ఎం రేడియో ప్రారంభం సందర్భంగా మీడియాలో జైలు ఉత్పత్తులకు ముమ్మరంగా ప్రచారం లభించిందన్నారు. దీంతో జైలు ఉత్పత్తుల గురించి ప్రజలకు తెలిసిందన్నారు. బయట మార్కెట్‌లో నకిలీ వస్తువులను ఎక్కువగా విక్రయిస్తున్నారని చెప్పారు. తమ వద్ద ఖైదీలు తయారు చేసిన నాణ్యమైన వస్తువులు తక్కువ ధరకే లభిస్తాయని చెప్పారు. ఖైదీల్లో మార్పు రావడానికి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

తెలంగాణ హౌసింగ్ బోర్డ్

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హౌసింగ్) కార్యాలయం
వినాయక్‌నగర్, నిజామాబాద్, తెలంగాణ

ప్రకటన నం: 523/EM/EE-NZB/2019 **బహిరంగ ప్రకటన** తేది: 31.05.2019

G.O.Ms.No.67(Hg) (HB-II) Dept., తేది 08.09.2001 నిబంధనల మేరకు మూడవ పార్టీల పేరున అనగా కేటాయింపు పొందనివారు **మరియు** కేటాయింపు పొందిన మరియు మూడవ పార్టీల మధ్య అనధీకృత లావాదేవి జరిగిన ప్రాతిపదికన కూడా బదిలీ రుసుమును సేకరించుట ద్వారా అనధీకృత లావాదేవిని క్రమబద్ధీకరించే క్రమంలో దిగువ ఇళ్లను బదిలీచేసి మరియు నమోదు చేయాలని తెలంగాణ హౌసింగ్ బోర్డ్, నిజామాబాద్ డివిజన్ ప్రతిపాదించింది.

క్ర. సం.	ఇంటి నం.	ప్రాంతం	కేటాయింపు పొందినవారి పేరు (శ్రీ/శ్రీమతి)	కొనుగోలుదారు (3వ)పార్టీ పేరు (శ్రీ/శ్రీమతి)	ప్రకటన చార్జీలు రూ.20000/- చెల్లించిన తేది
			నిజామాబాద్ జిల్లా		
1	17 LIG	కంఠేశ్వర్	ఎ.సుదర్శన్	వజ్రేరె జయశీల	రూ.20000 తేది:12.4.19
2	29 LIG	కంఠేశ్వర్	ఎ.లక్ష్మారెడ్డి	మదగౌని ఆనంద్	రూ.20000 తేది:27.3.19
3	33 LIG	కంఠేశ్వర్	ఎన్.ఎం.సరళ	రమాపతి శర్మ	రూ.20000 తేది:13.4.19
4	41 LIG	కంఠేశ్వర్	ఎన్.కవిత	ఎం.పద్మ	రూ.20000 తేది:8.4.19
5	46 LIG	కంఠేశ్వర్	షేక్ మహబూబ్	మూటూరి జ్యోతి	రూ.20000 తేది:3.5.18
6	51 LIG	కంఠేశ్వర్	టి.ముత్తన్న	అంబటి భూదేవి	రూ.20000 తేది:8.4.19
7	81 LIG	కంఠేశ్వర్	ఎం.విజయకుమార్	కె.సునీతా దేవి	రూ.20000 తేది:3.5.18
8	86 LIG	కంఠేశ్వర్	జి.లింబయ్య	కాసరి లక్ష్మి	రూ.20000 తేది:3.5.18
9	115 LIG	కంఠేశ్వర్	జి.నర్సిములు	ఎ.లింగం	రూ.20000 తేది:4.4.18
10	131 LIG	కంఠేశ్వర్	సయ్యద్ అహ్మద్ పాషా	ఎం.శకుంతల	రూ.20000 తేది:30.5.19
11	140 LIG	కంఠేశ్వర్	సయ్యద్ రఫీక్ అహ్మద్ హష్మి	షేక్ మిల్కామీరా	రూ.20000 తేది:3.4.19
12	141 LIG	కంఠేశ్వర్	ఎం.లక్ష్మీకాంతమ్మ	1) డి.హరీష్ కుమార్ 2) ఎన్.కె.జోయల్ మొగులాలి	రూ.20000 తేది:3.4.19
13	148 LIG	కంఠేశ్వర్	ఇ.సత్యమ్మ	అంబిడి భారతి	రూ.20000 తేది:3.5.18
14	240 LIG	కంఠేశ్వర్	బొల్లివర్ గాయత్రి జ్యోతి	గంగోని నాగమణి	రూ.20000 తేది:29.3.19
15	248 LIG	కంఠేశ్వర్	గోపి జయలక్ష్మి	ఏలూరి విజయలక్ష్మి	రూ.20000 తేది:4.4.19
16	257 LIG	కంఠేశ్వర్	జి.స్వర్ణలత	ఎన్.రవి	రూ.20000 తేది:3.5.18
17	259 LIG	కంఠేశ్వర్	ఎల్.శోభారాణి	నడిపల్లి స్వప్న	రూ.20000 తేది:3.5.18
18	268 LIG	కంఠేశ్వర్	కోనేరు లక్ష్మి	కల్పన బొగుడె	రూ.20000 తేది:12.4.19
19	274 LIG	కంఠేశ్వర్	బొమ్మదేవర నాగసుధ	పిట్ల రమణి	రూ.20000 తేది:16.5.19
20	289 LIG	కంఠేశ్వర్	పొద్దుటూరి శ్రీనివాస్ రెడ్డి	బరిగెల అనిల్ కుమార్	రూ.20000 తేది:22.4.19
21	310 LIG	కంఠేశ్వర్	మహానంద్	షిండే విష్ణు	రూ.20000 తేది:4.4.19
22	314 LIG	కంఠేశ్వర్	ఎ.సులోచన	గౌలీకర్ భాస్కర్	రూ.20000 తేది:3.5.18
23	322 LIG	కంఠేశ్వర్	బి.వెంకట్‌రావు	షకీనా	రూ.20000 తేది:3.5.18
24	337 LIG	కంఠేశ్వర్	ముప్పనేని వెంకటరాఘవయ్య	మామిడి నర్సింహారెడ్డి	రూ.20000 తేది:3.5.18
25	349 LIG	కంఠేశ్వర్	బి.వసంత	పి.మహేందర్ రెడ్డి	రూ.20000 తేది:3.5.18
26	374 LIG	కంఠేశ్వర్	ఎం.నర్సింహారెడ్డి	ఎం.రామేశ్వర్ రెడ్డి	రూ.20000 తేది:3.5.18
27	390 LIG	కంఠేశ్వర్	బి.రాంచందర్ రావు	1) బి.నరేష్ 2) ఎ.సుదర్శన్	రూ.40000 తేది:23.4.19
28	414 LIG	కంఠేశ్వర్	బాసర్కర్ సులోచన	గోనెబ్బ హరీష్‌గౌడ్	రూ.20000 తేది:23.4.19
29	433 LIG	కంఠేశ్వర్	బి.గంగాధర్	ప్రొద్దుటూర్ స్వప్న	రూ.20000 తేది:3.5.18
30	445 LIG	కంఠేశ్వర్	కె.రాజ్‌కుమార్	బొమ్మెర వర్షశ్రీ	రూ.20000 తేది:3.5.18
31	477 LIG	కంఠేశ్వర్	అతియా సుల్తానా	చల్లా రాజ్‌కుమార్	రూ.20000 తేది:3.5.18
32	550 LIG	కంఠేశ్వర్	బి.గంగారామ్	ఉటుకూరి రోజారాణి	రూ.20000 తేది:3.5.18
33	455 LIG	కంఠేశ్వర్	బి.వసంతసేన	కూరపాటి గంధాధర్	రూ.20000 తేది:3.5.18
34	410 LIG	కంఠేశ్వర్	ముప్కలర్ ప్రేమలత	పి.మమత	రూ.20000 తేది:3.5.18
35	316 LIG	కంఠేశ్వర్	జి.పోషవ్వ	చౌకి పరంధాములు	రూ.20000 తేది:3.5.18
36	335 LIG	కంఠేశ్వర్	కె.శివాజీరావ్	కుషంగి జీవారత్నం	రూ.20000 తేది:3.5.18
37	417 LIG	కంఠేశ్వర్	సెందేశి లింగయ్య	కోషినం హన్మండ్లు	రూ.20000 తేది:3.5.18
38	336 LIG	కంఠేశ్వర్	ఎన్.గంగారామ్	ఆలేటి రాజేశ్ రెడ్డి	రూ.20000 తేది:3.5.18
39	333 LIG	కంఠేశ్వర్	ఆర్.ఉమేష్‌బాబు	గంధం బాల్‌రాజ్	రూ.20000 తేది:3.5.18
40	503 LIG	కంఠేశ్వర్	డి.రమేష్‌బాబు	1) ఎల్.సునీతారెడ్డి 2) బశెట్టి విజయలక్ష్మి	రూ.20000 తేది:30.3.19
41	537 LIG	కంఠేశ్వర్	ఎం.లలితాబాయి	వెంకట్ రావు షిండే	రూ.20000 తేది:22.3.19
42	557 LIG	కంఠేశ్వర్	జి.రాజశేఖర్	కమ్మరి సందీప్‌కుమార్	రూ.20000 తేది:13.3.19
43	567 LIG	కంఠేశ్వర్	చామకూర జయలత	ఎన్.చిత్రాదేవి	రూ.20000 తేది:8.5.19
44	594 LIG	కంఠేశ్వర్	సి.రాజేశ్వర్	బర్కుంట గంగాధర్	రూ.20000 తేది:4.4.19
45	440 LIG	కంఠేశ్వర్	మహ్మద్ యకీనుద్దీన్	టి.రాజేందర్	రూ.20000 తేది:29.5.19
46	4 MIG-II	కంఠేశ్వర్	కె.సుదర్శన్ రెడ్డి	జి.పద్మావతి @ పద్మ	రూ.20000 తేది:17.4.19
47	23 MIG-II	కంఠేశ్వర్	సూర్య సరస్వతి	పాశం శంకుంతల @ యాత శంకుంతల	రూ.20000 తేది:3.5.18
48	34 MIG-II	కంఠేశ్వర్	సత్యనారాయణ శర్మ	పి.పుష్పలత	రూ.20000 తేది:3.5.18
49	66 MIG-II	కంఠేశ్వర్	ఎ.దేవేందర్ రెడ్డి	ఎ.సామ్రాజ్యం	రూ.20000 తేది:7.1.19
50	71 MIG-II	కంఠేశ్వర్	బి.విత్తోబా	1) బి.మంజులత 2) మంచిర్యాల అరుణ	రూ.40000 తేది:8.4.19
51	98 MIG-II	కంఠేశ్వర్	జి.రాజశేఖర్ రెడ్డి	కె.శివాజీ గణేష్	రూ.20000 తేది:3.5.19
52	35 MIG-I	కంఠేశ్వర్	ఎం.అమర్‌నాథ్ బాబు	ఎం.విజయలక్ష్మి	రూ.20000 తేది:12.4.19
53	39 HIG	కంఠేశ్వర్	పి.వీరవెంకట సత్యనారాయణ రాజు	ఎం.ప్రవీణ్‌కుమార్	రూ.20000 తేది:16.5.19
54	264 LIG-I	మెదక్	సయ్యద్ మసూద్ పాషా	దొంత నరేందర్	రూ.20000 తేది:18.4.19
55	127 LIG-I	మెదక్	సమీదా బేగం	నిజాంపురం ప్రభాకర్	రూ.20000 తేది:12.4.19
56	17 LIG-II	మెదక్	మ్యాదం బల్‌రాం	కాశిరెడ్డి భాగ్యలక్ష్మి	రూ.20000 తేది:20.4.19
			ఆదిలాబాద్ జిల్లా		
57	72 LIG	నవర్గాప్	రిజ్వానా బేగం@ రిజ్వానా అంజుమ్	ఎం.ఉమాదేవి	రూ.20000 తేది:7.2.19
58	237 LIG	నవర్గాప్	ఫర్జానా ఖానమ్	అసూరి కరుణ	రూ.20000 తేది:3.5.18
59	208 LIG	నవర్గాప్	సి.హెచ్.గృహలక్ష్మి	సామ రజిత	రూ.20000 తేది:29.5.19
60	201 EWS	ఆదిలాబాద్	అజీజా బేగం	తస్లీం ఫాతిమా	రూ.20000 తేది:6.8.18

అందువలన, పైన తెలిపిన కేటాయింపు పొందని వ్యక్తుల పేరున సదరు బదిలీకి సంబంధించి ఎవరేని కేటాయింపు పొందిన వ్యక్తి / నామినీ / మూడవ పార్టీ లేదా ఏ ఇతర వ్యక్తి లేదా వ్యక్తులకైనా ఏదేని అభ్యంతరం(లు) ఉంటే సంబంధిత డాక్యుమెంట్లతో తమ అభ్యంతరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (హౌసింగ్), నిజామాబాద్ డివిజన్ వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి పదిహేను (15) రోజులలోగా దాఖలు చేయవలెను. పైన తెలిపిన సమయం తర్వాత అభ్యంతరాలు ఏమైనా ఉంటే అవి పరిశీలించబడవు మరియు అభ్యంతరాలు ఏమీ లేవని భావించబడును మరియు పరిగణించబడును. అందువలన, భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలకు తెలంగాణ హౌసింగ్ బోర్డ్ బాధ్యత వహించదు, మరియు 3వ పార్టీలు / కొనుగోలుదారులచే కుదుర్చుకోబడిన అమ్మకం ఒప్పందం ప్రాతిపదికన ఇళ్లు/ఫ్లాట్లు 3వ పార్టీలు / కొనుగోలుదారుల పేరున బదిలీచేయబడి, నమోదు చేయబడతాయి.

DIPR RO.No.149-PP/CL/Advt/1/2019-20, Dt: 13.06.2019 సం/– ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (Hg), T.H.B, నిజామాబాద్ డివిజన్

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ, ఆదిలాబాద్
ఇ–ప్రొక్యూర్‌మెంట్ నోటీస్

NIT.No. SE/R&B/ADB/1to9/2019-20 తేది: 10.06.2019
ఆదిలాబాద్, R&B సర్కిల్‌లో (09) అభివృద్ధి పనులు చేపట్టుట కొరకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం ECV: రూ. 208.07 లక్షలు. టెండరుదారులు టెండర్ షెడ్యూళ్ళను మరియు ఇతర వివరాలను ఇ–హెర్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుండి 14.06.2019 నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. మొదటి పిలుపు పనుల కోసం టెండర్ స్వీకరణకు చివరి తేది: 28.06.2019 మ. 03.30 గం. వరకు మరియు 2వ పిలుపు పనుల కోసం 21.06.2019 మ. 03.30 గం. వరకు.
సం/– సూపరింటెండింగ్ ఇంజినీర్, (R&B) సర్కిల్, ఆదిలాబాద్
DIPR Ro. No. 309-DP/CL/Advt/1/2019-20, Dt: 14/06/2019.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనాల శాఖ, జాతీయ రహదారులు
ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT No.01/TS/EE/R&B/NHK/2019-2020/51, తేది : 10.06.2019
ఖమ్మం జిల్లాలో 2019–20 సంవత్సరానికి రోడ్డు వార్షిక నిర్వహణ పనులు (03) చేపట్టుట కోసం దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం ECV : రూ.25.75 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ల జారీ : 17.06.2019 మ.1.30గం. నుండి 01.07.2019 మ.2.00గం. వరకు. బిడ్ దాఖలుకు ఆఖరు తేది మరియు సమయం : 01.07.2019 మ.2.30గం. తెరుచు తేది : 02.07.2019 ఉ.11.00గం.కు. ఫోన్ నం. 8333923755. తదుపరి వివరాల కొరకు www.tender.telangana.gov.in
సం/– ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B), NH – డివిజన్, ఖమ్మం
DIPR RO.No.318-DP/CL/Advt/1/2019-20, Dt:14.06.2019.

తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి
SE-III సర్కిల్
ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

Adv. No.9/SE-IV/TTD/TPT/2019-20 తేది: 12–06–2019
SE-III సర్కిల్‌లో (21) పనుల కోసం ఇ–ప్రొక్యూర్‌మెంట్‌పై ఇ–టెండర్లు కోరబడుచున్నవి. NIT నంబర్లు దిగువ విధంగా ఉన్నవి:

SE-III	NIT నం.28/SE-IV/TTD/2019-20 (1 పని)
EE-III	NIT నం.13/EE-III/TTD/2019-20 నుండి NIT నం.24/EE-III/TTD/2019-20 (12 పనులు)
EE-XI	NIT నం.28/EE-XI/TTD/2019-20 నుండి NIT నం.35/EE-XI/TTD/2019-20 (8 పనులు)

వివరాల కోసం www.tirupati.orgకి లేదా www.tirumala.orgకి లాగాన్ చేయండి. పని వివరాల కోసం https://tender.apeprocurement.gov.inకు లేదా http://www.apeprocurement.gov.inకు లాగిన్ చేయండి.
Roc. No.PR4/13907/Adv.No.115/PRO/2019, Dt: 14-06-2019 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ
ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఇ–ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నం. 51/SE/TS/TUFIDC/Thorrur/General/2019-20/67 తేది: 13.06.2019
పని పేరు: తొర్రూర్ మున్సిపాలిటీలోని వివిధ ప్రదేశాల వద్ద జంక్షన్ నుండి జంక్షన్ వరకు ఇంటర్నల్ మెయిన్ రోడ్లు అభివృద్ధి. అంచనా కాంట్రాక్ట్ విలువ (ECV): రూ. 280.70 లక్షలు, బిడ్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15.06.2019. బిడ్ల డౌన్‌లోడ్ ముగింపు తేది : 22.06.2019. తదుపరి వివరాల కొరకు www.tender.telangana.gov.in దర్శించండి.
సం/– సూపరింటెండింగ్ ఇంజినీర్ (PH), TUFIDC, UNIT-I, వరంగల్
DIPR Ro. No.307-DP/CL/Advt/1/2019-20, Dt: 14.06.2019

GOVERNMENT OF ANDHRA PRADESH
Sarva Shiksha Abhiyan, Patamata, Vijayawada, A.P.
e-PROCUREMENT TENDER - CANCELLED

SSA, Amaravati has requested tenders through e-procurement vide No. SSA-20021/9/2019-MIS SEC-SSA for supply of approximately 1000 Interactive Digital Black Boards across 13 districts of Andhra Pradesh.
The e-procurement Tender notification is cancelled on Administrative grounds.
Sd/- State Project Director, Sarva Shiksha Abhiyan, Andhra Pradesh.

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD – 500 082.

T.No.e-04/CGM(IS&ERP)/TSGENCO/2019-20
Supply, Installation, Testing and Commissioning of Data Center for TSGENCO at TSGENCO Building, GTS Colony, Hyderabad. Value of work: ₹.5.24 Crs. Scheduled extended up to : 26.06.2019 at 14:00 Hrs.

T.No.e-16/CE(C&C)/SE(C&C)/DE(C)/A1/16/2019-20
Transportation of 5000 MT of Coal Mill rejects from KTPS-V & VI Stages mill reject yard to Bhadradri Thermal Power Station, Manuguru, Bhadradri Kothagudem Dist by road for a period of one month. Scheduled open and Closing Date: 11.06.2019 at 17:00 Hrs & 25.06.2019 at 12:00 Hrs.

T.No.e-31/CE/O&M/KTPS-V&VI/SE(A&P)/DEP1/P21/T/2019-20
KTPS-V&VI Stages - Surveillance Cameras and accessories for KTPS-V & VI Stages, Paloncha, Bhadradri Kothagudem Dist - Fixing up of Agency. Scheduled open and Closing Date: 24.05.2019 at 17:00 Hrs & 19.06.2019 at 15:30 Hrs.

For further details: "www.tsgenco.co.in & https://tender.telangana.gov.in"

శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానము, నాంపెల్లి గుట్ట, రాజన్న సిరిసిల్ల జిల్లా
బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నం. NT/1528/2017 తేది: 31.05.2019
శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ వారి దత్తత దేవాలయము శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానము, నాంపెల్లి గుట్ట సంబంధించిన నాగఫణి వద్ద ఇన్‌స్టాంట్ ఫోటోలు తీయు లైసెన్స్ హక్కు లీజు కాలము తేది: 01.07.2019 నుండి తేది: 31.03.2020 వరకు రూ. 3,00,000/–లు నగదు డిపాజిట్ లేదా డి.డి. శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానము, నాంపెల్లి పేరిట చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనవలయును ఇట్టి బహిరంగ వేలములో పాల్గొను వారు తేది: 25.06.2019 రోజున ముందస్తు నగదు డిపాజిటు లేదా డి.డి. దేవస్థానము కార్యాలయము నందు చెల్లించవలయును. బహిరంగ వేలము రోజున డిపాజిట్లు స్వీకరించబడవు. తేది: 26.06.2019 రోజున ఉ. 11.00 గం.లకు ఓపెన్ స్లాట్ నందు బహిరంగ వేలము జరుపబడును. ఇట్టి వేలము వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు కార్యనిర్వహణాధికారి గారికి పూర్తి అధికారము కలదు. డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు గుర్తింపు కార్డు ద్వారా మాత్రమే బహిరంగ వేలము నందు పాల్గొనుటకు అనుమతించబడును.
పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించగలరు. సెల్ నం. 9849882202, 8121819290.
సం/– ప్రత్యేక నిర్వహణాధికారి
DIPR RO.NO. 156-PP/CL/ADVT/1/2019-20, dt 14/06/2019

'బల్క్' పంపారో బుక్కవుతారు

- వాట్సాప్ కొత్త నిబంధనలు
- దుర్వినియోగపరిచినా చట్టపరమైన చర్యలు

న్యూఢిల్లీ: వాట్సాప్‌లో చాలా మందికి ఒకేసారి మెసేజ్‌లు పంపుతున్నారా..? నిబంధనలకు విరుద్ధంగా వాట్సాప్‌ను దుర్వినియోగం చేస్తున్నారా? కాస్త ఆలోచించండి. అలా చేస్తే మీపై చట్టపరమైన చర్యలు తీసుకునే చాన్సుంది. జైలుశిక్షా పడొచ్చు. వ్యక్తులుగానీ, సంస్థలుగానీ ఒకేసారి చాలా మెసేజ్‌లు పంపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాట్సాప్ తెలిపింది. ఈ నిబంధనలు డిసెంబర్ 7 నుంచి అమల్లోకొస్తాయంది. 'కంపెనీ నిబంధనలు ఉల్లంఘించినా వారిపై, అందుకు సహకరించినా, ఆటోమేటిక్‌గా మెసేజ్‌లు పంపినా, ఒకేసారి ఎక్కువ మెసేజ్‌లు పంపినా చర్యలు తీసుకుంటాం' అని తెలిపింది. ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్న విషయంపై స్పష్టతనివ్వలేదు. ఒకేసారి, ఆటోమేటిక్‌గా మెసేజ్‌లు పంపేందుకు వాట్సాప్‌ను తయారు చేయలేదని పేర్కొంది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికల సమయంలో వాట్సాప్‌ను దుర్వినియోగపరిచి, ఫ్రీ క్లోన్ యాప్స్ ద్వారా ఓటర్లకు పెద్ద సంఖ్యలో సందేశాలు పంపినట్లు వార్తలు వచ్చాయి. దీంతో కేంద్రం వాట్సాప్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో వాట్సాప్ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది.

లిచీ పండ్లకు.. పిల్లల ప్రాణాలు హరీ!

ముజఫర్ పూర్: బీహార్‌లోని ముజఫర్ నగర్ ప్రాంతంలో ఇటీవల జరిగిన బాలల మరణాలకు లిచీ పండ్లు కారణమా? అవునంటున్నారు శాస్త్రవేత్తలు. మెదడువాపును పోలిన వ్యాధి కారణంగా ఈ ప్రాంతంలో గత 12 రోజుల్లో దాదాపు 50 మంది పదేళ్ల వయసు లోపు పిల్లలు మరణించిన సంగతి తెలిసిందే. ఈ పిల్లలు అక్యూట్ ఎన్‌సెఫలైటీస్ వ్యాధి లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరినా.. చాలా మంది రక్తంలో చక్కర మోతాదులు అకస్మాత్తుగా తగ్గిపోయాయని రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారి అశోక్ కుమార్ సింగ్ అంటున్నారు. ఈ నేపథ్యంలో తాము ఇప్పటికే తల్లిదండ్రులకు కొన్ని సూచనలు చేశామని.. వేసవి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పామని అశోక్ కుమార్ వివరించారు. ప్రస్తుతం శ్రీక్రిష్ణ మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌లో 40 మంది పిల్లలు ఇదే రకమైన లక్షణాలతో చికిత్స పొందుతున్నారు.

లిచీ పంటకు పేరు..

బీహార్‌లోని ముజఫర్‌పూర్ ప్రాంతం లిచీ పండ్లకు పెట్టింది పేరు. గతంలోనూ ఈ ప్రాంతంలో అకస్మాత్తుగా పెద్ద సంఖ్యలో పిల్లలు మరణించిన సంఘటనలు ఉన్నాయి. వేసవిలో పిల్లలు తోటల్లో ఆడుకుంటూ ఈ పండ్లను ఎక్కువగా తింటూ ఉంటారని.. ఈ క్రమంలో రాత్రి భోజనం మానేస్తూంటారు. అయితే లిచీ పండ్లలో ఉండే హైపోగ్లైసిన్ సైక్లోప్రొపైల్ అసిటిక్ ఆసిడ్ రాత్రి పూట రక్తంలోని చక్కెర మోతాదులను గణనీయంగా తగ్గించి వేస్తుందని లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జరిపిన ఒక అధ్యయనం చెబుతోంది. పదేళ్ల లోపు పిల్లలు ఉదయాన్నే ఇతర ఆహారం ఏదీ తీసుకోకముందు లిచీ పండ్లు తినకూడదని బీహార్ ఆరోగ్యశాఖ సూచించింది. ఒకవేళ పిల్లలు ఉదయం అల్పాహారం తీసుకోకుండా లిచీ పండ్లు తిని ఉంటే రాత్రి వేళలో వీలైనంత తొందరగా ఆహారం తీసుకోవాలని సూచించింది.

ఆ దేశాలే బాధ్యులు

ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశాలపై ప్రధాని మోదీ

షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు సందర్భంగా సభ్య దేశాల అగ్రనేతలతో ప్రధాని మోదీ

బిష్కెక్: షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్‌సీవో) సదస్సు వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదానికి ఊతమిస్తున్న దేశాలపై విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న, ఆర్థిక సహాయం చేస్తున్న దేశాలను తప్పనిసరిగా బాధ్యుల్ని చేయాలని శుక్రవారం ఇక్కడ జరిగిన సదస్సులో మోదీ ఎస్‌సీవో నేతలకు స్పష్టం చేశారు.ఆహుతుల్లో ఉన్న పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను ఉద్దేశించి పరోక్షంగా మోదీ ఈ వ్యాఖ్య చేశారు.ఉగ్రవాదాన్ని అరికట్టే విషయమై అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని భారత ప్రధాని పిలుపునిచ్చారు.ఉగ్రవాదంపై పోరులో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడంతో ఎస్‌సీవో ప్రదర్శిస్తున్న స్ఫూర్తిని మోదీ కొనియాడారు.ఉగ్రవాద రహిత సమాజం కావాలన్నదే భారత్ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరుకు దేశాలన్నీ సంకుచితత్వాన్ని విడనాడి ఐక్యంగా ముందుకు రావాలన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇటీవల శ్రీలంకలో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రస్తావించారు.'గత ఆదివారం నేను శ్రీలంక వెళ్లినప్పుడు సెయింట్ ఆంథోనీ చర్చిని చూశాను.ఉగ్రవాదం వికృత ముఖం నాకక్కడ కనిపించింది'అని మోదీ అన్నారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహాని తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఉగ్రవాదానికి ఊతమిస్తున్న దేశాలను తప్పకుండా జవాబుదారుల్ని చేయాలని మోదీ ఉద్ఘాటించారు. ఎస్‌సీవో ప్రాంతీయ తీవ్రవాద వ్యతిరేక విధానం(ర్యాట్స్)కింద ఉగ్రవాదంపై పోరుకు సహకరించాలని ఆయన ఎస్‌సీవో నేతలను కోరారు.సాహిత్యం ,సంస్కృతి మన సమాజాలకు సానుకూల దృక్పథాన్ని అందించాయని, సమాజంలో యువత చెడుమార్గం పట్టకుండా ఇవి నిరోధించాయని మోదీ అన్నారు. ఎస్‌సీవో సుస్థిరత, భద్రతలకు శాంతియుతమైన, ప్రగతిశీలమైన, భద్రతాయుతమైన ఆఫ్ఘనిస్తాన్ కీలకమని భారత ప్రధాని అన్నారు.ఆఫ్ఘన్ శాంతి ప్రక్రియకు మద్దతివ్వడమే మన లక్ష్యమన్నారు. భారత దేశం ఎస్‌సివోలో సభ్యురాలై రెండేళ్లు అయిందని,ఈ రెండేళ్లలో ఆ సంస్థ చేపట్టిన కార్యక్రమాల్లో సానుకూల సహకారం అందించామని మోదీ అన్నారు. చైనా నాయకత్వంలో ఎనిమిది దేశాలతో ఎస్‌సీవో ఏర్పాటయింది.2017లో భారత, పాకిస్తాన్‌లకు దీనిలో సభ్యత్వం లభించింది. భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్తాన్ మద్దతిస్తోందని భారత్ ఆరోపిస్తోంది.2016లో పఠాన్‌కోట్‌లోని భారత వైమానిక స్థావరంపై ఉగ్రదాడి జరిగింది. పాక్ కేంద్రంగా గల ఉగ్రవాదులే ఈ దాడి చేశారని ఆరోపించిన భారత్, పాకిస్తాన్‌తో సంబంధాలను తెంచుకుంది. మరోవైపు, బిష్కెక్ పర్యటన ముగించుకున్న ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.

మోదీ-ఇమ్రాన్ పలకరింపులు

ఎస్‌సీవో సదస్సు సందర్భంగా అనూహ్య ఘటన చోటుచేసుకుంది. వేర్వేరు దేశాధినేతలు ఉన్న లాంజ్‌లో శుక్రవారం ప్రధాని మోదీ, పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. భారత సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మోదీకి ఈ సందర్భంగా ఇమ్రాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు మోదీ ధన్యవాదాలు చెప్పారు. మోదీ-ఇమ్రాన్‌ఖాన్‌ల మధ్య ఎస్‌సీవో సదస్సు సందర్భంగా భేటీ ఉండదని విదేశాంగశాఖ గతంలోనే స్పష్టం చేసింది.

దౌత్య మర్యాదకు ఇమ్రాన్ భంగం

షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీవో) సదస్సులో పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దౌత్య మర్యాదలను పాటించకుండా దేశాన్ని అపఖ్యాతి పాలు చేశారు.సదస్సు ప్రారంభ సమావేశానికి ఎస్‌సీవో అధినేతలందరూ వస్తుండగా అప్పటికే హాజరయిన దేశాధినేతలంతా మర్యాద పూర్వకంగా లేచి నిలబడితే ఇమ్రాన్ ఖాన్ మాత్రం కూర్చునే ఉన్నారు.మోదీ సహా వివిధ దేశాధినేతలు నిలబడి ఉండగా, పాకిస్తాన్ ప్రధాని కూర్చుని ఉన్న వీడియో వైరల్ అయింది.ఇమ్రాన్ పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ అధికార ట్విట్టర్‌లో కూడా ఈ వీడియో వచ్చింది.సమావేశంలో నేతలందరినీ పరిచయం చేస్తున్నసమయంతో తన పేరు ప్రకటించగానే లేచి నిలబడిన ఇమ్రాన్ ఖాన్ వెంటనే కూర్చుండిపోయారు.ఇమ్రాన్ తీరుపై నెటిజన్లు రకరకాల వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

జేఈఈ టాపర్ కార్తికేయ

- జేఈఈ (అడ్వాన్స్‌డ్) ఫలితాలు విడుదల.. 38,705 మంది అర్హత
- తక్కువ సంఖ్యలో ఉత్తీర్ణులైన విద్యార్థినులు
- విద్యార్థిని విభాగంలో షబ్నమ్ సహాయ్ టాప్

కార్తికేయ

షబ్నమ్ సహాయ్

న్యూఢిల్లీ: జేఈఈ (అడ్వాన్స్‌డ్) 2019 ఫలితాల్లో గుజరాత్‌కు చెందిన గుప్తా కార్తికేయ చంద్రేశ్ 372కు గాను 346 మార్కులతో మొదటి ర్యాంకు సాధించారు. ఐఐటీల్లో ప్రవేశ అర్హతను కల్పించే జేఈఈ ఫలితాలను ఐఐటీ- రూర్కీ శుక్రవారం విడుదల చేసింది. అలహాబాద్‌కు చెందిన గౌరవ్‌సింగ్ 340 మార్కులతో, ఢిల్లీకి చెందిన అర్చిత్ బుబ్నా 335 మార్కులతో రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. వీరిద్దరూ మిత్రులు కావడం గమనార్హం. ఒకరి నోట్స్ ఒకరు పంచుకొని చదువుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ జోన్‌కు చెందిన ఆకాశ్ రెడ్డి, కార్తికేయ బత్తెపాటి నాలుగు, అయిదు స్థానాల్లో నిలిచారు. మొత్తం 1,61,319 విద్యార్థులు పరీక్ష రాయగా 38,705 మంది అర్హత సాధించారు. అందులో 5,356 మంది మాత్రమే విద్యార్థినులు ఉన్నారు. జనరల్ కేటగిరీ నుంచి 15,556, ఆర్థికంగా వెనుకబడిన వర్గం నుంచి 3,636, బీసీ నుంచి 7,651, ఎస్సీ నుంచి 8,758, ఎస్టీ నుంచి 9,034 మంది ఉత్తీర్ణులయ్యారు. జూన్ 16 నుంచి సీట్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

విద్యార్థినుల విభాగంలో సహాయ్ టాప్

కామన్ ర్యాంక్ లిస్టు (సీఆర్ఎల్)లో గుప్త కార్తికేయ మొదటిస్థానం సాధించగా, 308 మార్కులతో పదో ర్యాంక్ సాధించిన షబ్నమ్ సహాయ్ విద్యార్థిని విభాగంలో టాప్‌గా నిలిచారు. ఈమెకు నృత్యంతోపాటు పియానో వాయించడంలో కూడా నైపుణ్యం ఉంది. రోజుకు ఎనిమిది గంటలపాటు చదివానని ఆమె అన్నారు. ఉపాధ్యాయులతో, మిత్రులతో మాట్లాడటానికి మాత్రమే వాట్సప్ వినియోగించానని తెలిపారు. సహాయ్ తండ్రి ఐఐఎం-అహ్మదాబాద్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. మాదాపూర్‌కు చెందిన సూరపనేని సాయి వంగ, ముంబైకి చెందిన తులిప్ పాండే విద్యార్థినుల విభాగంలో రెండు, మూడు ర్యాంకులు సాధించారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉన్నా: గుప్తా

సోషల్ మీడియాకు దూరంగా ఉండి, కష్టపడి చదవడం వల్లే మొదటి ర్యాంకు సాధించగలిగానని గుప్తా కార్తికేయ అన్నారు. తన తల్లిదండ్రులు స్మార్ట్‌ఫోన్ ఇస్తామని చెప్పినప్పటికీ తానే తిరస్కరించానని అన్నారు. చదువులో ఎదురయ్యే ఒత్తిడి తగ్గించుకోవడానికి బాడ్మింటన్ ఆడటంతోపాటు మిత్రులతో కలసి ఆహారం తినేవాడినని అన్నారు. గుప్తా తండ్రి ఓ పేపర్ తయారీ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. గుప్తా రెండు సంవత్సరాలుగా ముంబైలో ఉంటూ కోచింగ్ తీసుకుంటున్నాడని అతడి తల్లి పూనమ్ తెలిపారు. క్లాసులు ముగిశాక కూడా ఆరేడు గంటలు చదువుకునేవాడని ఆమె అన్నారు. టాప్-10లో తమ కుమారుడు నిలుస్తాడన్న నమ్మకం ముందు నుంచీ ఉందని తెలిపారు.

రాజీనామా యోచనలో సురవరం!

న్యూఢిల్లీ: సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. జూలై 19-20 తేదీల్లో ఢిల్లీలో జరిగే సీపీఐ జాతీయ మండలి సమావేశాల్లో ఆయన రాజీనామా సమర్పిస్తారని వెల్లడించాయి. ఈ విషయమై సీపీఐ సీనియర్ నేత ఒకరు మాట్లాడుతూ..'సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ కేవలం రెండు లోక్‌సభ స్థానాలకు పరిమితం కావడంతో పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ సుధాకర్‌రెడ్డి రాజీనామా చేయాలని నిర్ణయించారు. పార్టీ కోసం పనిచేసేందుకు తన ఆరోగ్యం సహకరించడం లేదనీ, ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి తప్పుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పారు.

తమిళం వద్దు.. హిందీ, ఇంగ్లీష్ ముద్దు

సాక్షి ప్రతినిధి, చెన్నై: తమిళనాడు రాజధాని చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న దక్షిణ రైల్వే ఇటీవల జారీచేసిన ఆదేశాలు ఆ రాష్ట్రంలో పెనుదుమారాన్ని రేపాయి. 'చెన్నై డివిజన్‌లో రైల్వేస్టేషన్ మాస్టర్లు, కంట్రోల్ రూమ్ సిబ్బంది, లోకోపైలెట్లు హిందీ లేదా ఇంగ్లీష్‌లోనే సంప్రదింపులు జరుపుకోవాలి. తమిళం వంటి ప్రాంతీయ భాషల్లో మాట్లాడుకోరాదు' అని చెన్నై సీనియర్ డివిజన్ ఆపరేటింగ్ మేనేజర్ శివ జూన్ 12న ఉత్తర్వులు జారీచేశారు. ఉత్తర్వులకు కారణాన్ని రైల్వేశాఖ ఉన్నతాధికారి వివరించారు.'ఇటీవల తమిళనాడులో ఓ రైల్వేస్టేషన్‌లో స్టేషన్‌మాస్టర్‌కు తమిళం రాకపోవడంతో సంప్రదింపులు సాగక రెండు రైళ్లు ఒకే ప్లాట్‌ఫామ్‌పైకొచ్చాయి. 2 రైళ్ల లోకోపైలెట్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో హిందీ లేదా ఇంగ్లీష్ ఉత్తర్వులు జారీచేసింది' అని తెలిపారు. తమిళనాడుపై హిందీని రుద్దుతున్నారని తమిళపార్టీలు భగ్గుమనడంతో దక్షిణరైల్వే తన ఉత్తర్వులను ఉపసంహరించుకుంది.

నాణేలకు బ్యాంకుల్లో చోటు లేదు!

షిర్డీ: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన షిర్డీలో కానుకల రూపంలో వచ్చిన నగదు లెక్కింపును శుక్రవారం ఆపేశారు. ఇందుకు కారణం నాణేల రూపంలో ఉన్న వీటిని బ్యాంకుల్లో దాచడానికి చోటు లేదని బ్యాంకు అధికారులు చెప్పడమేనని శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ (ఎస్ఎస్ఎస్‌టీ) సీఈవో దీపక్ తెలిపారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాల్సిందిగా బ్యాంకులకు, రిజర్వు బ్యాంకుకు లేఖ రాశామన్నారు. 'బ్యాంకు అధికారుల సమక్షంలో కానుకల రూపంలో వచ్చిన నగదును వారంలో రెండు సార్లు లెక్కిస్తాం. లెక్కించిన ప్రతి సెషన్‌లో సుమారు రూ.2 కోట్ల నగదు వస్తుంది. వీటిలో రూ.5 లక్షల వరకు నాణేలే ఉంటాయి. వీటిని 8 జాతీయ బ్యాంకుల్లో రొటేషన్ పద్ధతిలో డిపాజిట్ చేస్తాం'అని ఆయన వివరించారు.

కర్ణాటక కేబినెట్‌లో ఇద్దరు స్వతంత్రులు

సాక్షి బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి మంత్రివర్గ విస్తరణను చేపట్టారు. కాంగ్రెస్-జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యేలు హెచ్.నగేశ్, ఆర్.శంకర్ లను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కర్ణాటక గవర్నర్ వాజూభాయ్ వాలా రాజ్‌భవన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నగేశ్, శంకర్‌ల చేత మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం కుమారస్వామి, డిప్యూటీ సీఎం డా.జి.పరమేశ్వరతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ మంత్రివర్గ విస్తరణలో చోటుదక్కకపోవడంతో కాంగ్రెస్ నేతలు రామలింగారెడ్డి (బీటీఎం లేఅవుట్), రమేశ్ జార్కిహోళి(గోకాక్), సుధాకర్(చిక్కబళ్లాపుర ఎమ్మెల్యే), మహేశ్ కుమటళ్లి(అథణి), ప్రతాప్‌గౌడ పాటిల్(మస్కి), నాగేంద్ర (బళ్లారి రూరల్) తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

మన ప్రతిష్టను పెంచేదే!: నాయర్

హైదరాబాద్: ఇస్రో నిర్మించ తలపెట్టిన అంతరిక్ష కేంద్రం ఆ రంగంలో భారత్ ప్రతిష్టను ఇనుమడింపజేసేదేనని ఇస్రో మాజీ చైర్మన్, ప్రఖ్యాత అంతరిక్ష శాస్త్రవేత్త జి. మాధవన్ నాయర్ తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులకు ఆలోచన చేయడం, డిజైన్ చేయడం, ఆచరణలో పెట్టడం కొంత సమయం పట్టే విషయమన్నారు. ఇస్రో అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మన అవసరాలకు తగ్గట్టుగా చిన్నసైజు అంతరిక్ష కేంద్రం ఏర్పాటును తాను ప్రతిపాదించానన్నారు. తక్కువ ఖర్చుతో సాధారణ శాస్త్రవేత్తలు అక్కడకు వెళ్లి ప్రయోగాలు చేసుకునేలా కొత్త కేంద్రాన్ని నిర్మించుకోవడం మేలని అన్నారు. ఇస్రో రాకెట్ జీఎస్ఎల్వీ మార్క్-3 ద్వారా పది టన్నుల బరువును మోసుకెళ్లవచ్చని దీన్ని బట్టి 20 టన్నుల అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం భారత్‌కు కష్టమేమి కాదని స్పష్టం చేశారు.

తెలుగు రచయితలకు సాహిత్య అవార్డులు

- గడ్డం మోహన్‌రావుకు యువ పురస్కారం
- భీమేశ్వరరావు బాల సాహిత్యంలో అవార్డు

అవార్డు అందుకుంటున్న కృష్ణారావు

భీమేశ్వరరావు

గడ్డం మోహన్‌రావు

సాక్షి, న్యూఢిల్లీ /పార్వతీపురం: కేంద్ర సాహిత్య అకాడమీ శుక్రవారం ఈ ఏడాదికి గాను బాల సాహిత్య పురస్కారాలు, యువ పురస్కారాలు ప్రకటించింది. పురస్కార గ్రహీతల ఎంపికకు అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర్ కంబర్ నేతృత్వంలోని ఎగ్జిక్యూటివ్ బోర్డు అగర్తలాలో ఆమోదముద్ర వేసింది. ఇద్దరు తెలుగు రచయితలు అకాడమీ పురస్కారాలకు ఎంపికయ్యారు. డాక్టర్ గడ్డం మోహన్‌రావుకు 'కొంగవాలు కత్తి' తెలుగు నవలా రచనకు గాను సాహిత్య అకాడమీ యువ పురస్కారం-2019 లభించింది. 'తాత మాట వరాల మూట' కథా సంపుటి రచించిన బెలగం భీమేశ్వరరావును బాల సాహిత్య పురస్కారం దక్కింది.

చిందు 'కళ'కు అక్షర రూపమిచ్చిన గడ్డం

నల్గొండ జిల్లాకు చెందిన గడ్డం మోహన్‌రావు ఉస్మానియా యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. చిందు భాగవతం కళాకారుల జీవితాలకు అక్షర రూపం ఇస్తూ మోహన్‌రావు కొంగవాలు కత్తి, చిందు జాంబవ పురాణం, నేను చిందేస్తే.. అనే మూడు పుస్తకాలను రచించారు. అంతరించిపోతున్న చిందు కళను, ఈ కళను వృత్తిగా స్వీకరించిన వారి జీవితాలను ఈ పుస్తకాల ద్వారా భావితరాలకు పరిచయం చేశారు.

బాల సాహిత్యంలో 'భీముడు': విజయనగరం జిల్లా పార్వతీపురం పట్టణానికి చెందిన భీమేశ్వరరావు నాలుగు దశాబ్దాలుగా బాల సాహిత్యంపై విశేష కృషి చేస్తున్నారు. ఈయన గతంలో మంచిపల్లి సత్యవతి స్మారక బాల సాహిత్య పురస్కారం, డాక్టర్ ఎన్.మంగాదేవి బాల సాహిత్య పురస్కారం, విజ్ఞాన వివర్ధిని బాల సాహిత్య పురస్కారం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి బాల సాహిత్య కీర్తి పురస్కారాలను అందుకున్నారు. భీమేశ్వరరావు రచించిన కొన్ని రచనలను మహారాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలుగా చేర్చింది.

పురస్కారాన్ని అందుకున్న కృష్ణారావు

ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు ఎ.కృష్ణారావు కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని అందుకున్నారు. 2018 ఏడాదికి గానూ కృష్ణారావు అనువదించిన 'గుప్పెడు సూర్యుడు మరికొన్ని కవితలు' కవితాసంపుటికి కేంద్ర సాహిత్య అనువాద పురస్కారం వరించింది. శుక్రవారం త్రిపుర రాజధాని అగర్తలాలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ చంద్రశేఖర్ కంబర్ చేతుల మీదుగా కృష్ణారావు అవార్డుతో పాటు రూ.50 వేల నగదు బహుమానాన్ని అందుకున్నారు.

గల్ఫ్‌లో 'ట్యాంకర్' వార్

- రెండు నౌకలపై ఇరానే దాడి చేసింది: అమెరికా
- ప్రపంచశాంతికి అమెరికా ప్రమాదంగా మారింది: ఇరాన్

దుబాయ్: 'గల్ఫ్ ఆఫ్ ఒమన్' ప్రాంతంలో రెండు చమురు నౌకలపై దాడి నేపథ్యంలో అమెరికా-ఇరాన్‌ల మధ్య మాటలయుద్ధం ముదిరింది. ఈ రెండు చమురు నౌకలపై ఇరానే దాడి చేసిందని అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో ఆరోపించారు. అవసరమైతే తమ ప్రాంతీయ ప్రయోజనాలకు కాపాడుకునేందుకు రంగంలోకి దిగుతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మీదుగా వెళుతున్న నార్వే నౌక ఫ్రంట్ ఆల్టైర్, సింగపూర్‌కు చెందిన కొకువా కరేజియస్ చమురు నౌకలపై గురువారం ఉదయం గుర్తుతెలియని దుండగులు దాడిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 44 మంది సిబ్బందిని ఇరాన్ నేవీ కాపాడింది. ఈ నేపథ్యంలో అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ శుక్రవారం ఓ వీడియోను విడుదల చేసింది. అందులో కొకువా కరేజియస్ నౌకకు అమర్చిన లింపెట్ మైన్లను ఇరాన్ నేవీ సిబ్బంది తొలగిస్తున్నారు. ఈ విషయమై పాంపియో స్పందిస్తూ.. చమురు నౌకలపై దాడి ఘటనలో సాక్ష్యాలను మాయం చేసేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. కాగా, పాంపియో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఇరాన్ విమర్శించింది. ప్రపంచశాంతికి అమెరికా పెనుప్రమాదంగా మారిందని ఇరాన్ అధ్యక్షుడు హసన్‌రౌహానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని ఈయూ కోరింది.

జార్ఖండ్‌లో మావోల పంజా

- మావో కాల్పుల్లో అయిదుగురు పోలీసుల మృతి
- ఛత్తీస్‌లో ఇద్దరు మావోల ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టులు

సిరాయికెలా-ఖర్సవాన్: జార్ఖండ్‌లో మావోయిస్టులు రెచ్చిపోయారు. పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసులను కాల్చి చంపారు. శుక్రవారం జార్ఖండ్‌లోని తిరుల్డిహ్ పోలీస్ స్టేషన్ పరిధి (జార్ఖండ్-బెంగాల్ సరిహద్దు)లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు కానిస్టేబుళ్లు మృతి చెందారని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అవినాశ్ తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మావోయిస్టులు పోలీసు అధికారులను చంపారని అడిషనల్ డీజీపీ మురారి లాల్ మీనా తెలిపారు. అమరుల కుటుంబాలకు రాష్ట్రమంతా అండగా ఉంటుందని జార్ఖండ్ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ అన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

చర్ల/రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో శుక్రవారం ఉదయం మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. తడోకి ఠాణా పరిధిలోని మున్నార్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మున్నార్ అటవీ ప్రాంతంలో తారసపడిన మావోయిస్టులు పోలీస్ బలగాలపై కాల్పులు జరిపారు. పోలీసుల కాల్పుల్లో ఇద్దరు మావోలు మృతి చెందారని డీజీపీ గిర్ధార్ తెలిపారు.

17న వైద్యుల దేశవ్యాప్త సమ్మె

- ధర్నాలు, శాంతియాత్రలకు ఐఎంఏ పిలుపు
- కొనసాగుతున్న పశ్చిమ బెంగాల్ జూడాల ఆందోళనలు



రాంచీలో సమ్మెలో పాల్గొన్న జూనియర్ వైద్యులు

న్యూఢిల్లీ/కోల్‌కతా: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మూడురోజుల పాటు జరిగే వైద్యుల దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలను శుక్రవారం ప్రారంభించింది. పశ్చిమ బెంగాల్‌లోని ఎన్ఆర్ఎస్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రిలో జూనియర్ వైద్యులపై దాడిని నిరసిస్తూ ఆందోళనలకు దిగిన వైద్యులకు సంఘీభావంగా ఈ ప్రదర్శనలు చేపట్టింది. అదేవిధంగా ఈ నెల 17న దేశవ్యాప్తంగా వైద్యుల సమ్మెకు పిలుపునిచ్చింది. అన్ని ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో అవుట్ పేషంట్ విభాగాలతో పాటు అత్యవసరం కాని వైద్య సేవలన్నిటినీ 24 గంటల పాటు నిలిపివేయాలని సూచించింది. అయితే అత్యవసర, క్యాజువాలిటీ సేవలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపింది.

సాక్షి బిజినెస్
శనివారం
15-6-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
289 ▼	91 ▼
39,452	11,823

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం.లకు)

నాస్‌డాక్	7,793	▼ 45
డోజోన్స్	26,071	▼ 35
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,346	▼ 23
డాక్స్	12,096	▼ 73
షాంఘై	2,882	▼ 29
నికాయ్	21,117	▲ 85

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎన్‌జీఎ	68.78	70.42
£	బ్రిటన్ పౌండ్	ఎన్‌జీఎ	86.63	89.79
€	యూరో	ఎన్‌జీఎ	77.00	79.93
¥	జపాన్ ఎన్ (100)	ఎన్‌జీఎ	63.05	65.48
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎన్‌జీఎ	46.98	49.15
S$	సింగపూర్ డాలర్	ఎన్‌జీఎ	50.00	51.76
SAR	సౌదీ రియాల్	భామన్‌కుక్	17.84	19.60
UAE D	యూఏఈ దిర్హామ్	భామన్‌కుక్	18.27	19.82
¥	చైనా యువాన్	భామన్‌కుక్	9.46	10.81

లీజుకు షి'కారు'!!

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో

డౌన్ పేమెంటేమీ లేకుండా నచ్చిన కారు చేతికొస్తే..!! అదీ నిర్వహణ, బీమా వంటి ఖర్చులు లేకుండా జస్ట్ నెలవారీ అద్దెతో!!. చాలామందికి ఇది నచ్చే వార్తే. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకునే ఇపుడు వాహన తయారీ కంపెనీలు కార్ల లీజింగ్ వ్యాపారంలోకి ఎంట్రీ ఇస్తున్నాయి. కార్ల విక్రయాలు తగ్గుతున్న నేపథ్యంలో కస్టమర్లను ఆకట్టుకోవటానికి అవి లీజు మార్గాన్ని ఎంచుకుంటున్నాయి.

లీజు ప్రయోజనం ఏంటంటే...

కస్టమర్‌పై ముందస్తు (డౌన్ పేమెంట్) చెల్లింపు భారం ఉండదు. బీమా, రోడ్ ట్యాక్స్, యాక్సిడెంటల్ రిపేర్లు, మెయింటెనెన్స్ అంతా కార్ల కంపెనీయే చూసుకుంటుంది. ఓ ఐదేళ్ల పాటు నెలవారీ కంపెనీ నిర్దేశించిన సొమ్మును చెల్లిస్తే చాలు. ఐదేళ్ల తరువాత వాహనాన్ని తిరిగి కంపెనీకి అప్పగించాల్సి ఉంటుంది. అంతే!!. కాల పరిమితి, ఈఎంఐ మొత్తం అనేవి మోడల్‌ను బట్టి మారుతాయి. ఈ విధానంలో కంపెనీలు కనీసం 2 ఏళ్ల నుంచి 5 ఏళ్ల వరకు కార్లను లీజుకిస్తున్నాయి. లీజు పూర్తి కాకముందే కస్టమర్ మరో మోడల్‌కు అప్‌గ్రేడ్ కావొచ్చు కూడా!!.

డౌన్ పేమెంట్ లేకుండానే చేతికి కారు

- హ్యుందాయ్ క్రెటాకు నెలకు రూ.17,640 చాలు అదే స్కోడా సూపర్బ్ అయితే రూ.19,856
- ఫియట్, జీప్ మోడళ్లను అందిస్తున్న ఎఫ్‌సీఏ ఇండియా లీజు మోడల్ అమలు చేస్తున్న కార్ల కంపెనీలు
- అమ్మకాలు పెంచుకునేందుకు కొత్త వ్యూహం
- నిర్వహణ బాదరబందీలు కూడా మనకుండవు
- పరిస్థితిని గమనిస్తున్నామన్న మారుతీ, టాటా

వినియోగదారు తనకు నచ్చిన మోడళ్లను తరచూ మార్చుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని వరుణ్ మోటార్స్ ఎండీ వరుణ్ దేవ్ చెప్పారు. లీజు విధానం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోందన్నారు.

రిటైల్ కస్టమర్లకు సైతం..

దేశీయంగా 2018-19లో అన్ని కంపెనీలూ కలిసి 33,77,436 ప్యాసింజర్ వెహికిల్స్ విక్రయించాయి. అంతకు ముందటేడాదితో పోలిస్తే వృద్ధి రేటు 2.7 శాతం మాత్రమే. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-మే నెలలో విక్రయాలు ఏకంగా 19 శాతం పడిపోయాయి. బలహీన సెంటిమెంటు, వాహన ధరలు పెరగడం, ఆర్జించే వ్యక్తులపై పన్ను భారం వంటివి దీనికి కారణాలుగా చెప్పొచ్చు. మరోవైపు ఉబెర్, ఓలా వంటి రైడ్ షేరింగ్ కంపెనీల కార్యకలాపాలు ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తృతమవుతున్నాయి. దీంతో అమ్మకాలు పెంచుకోవటానికి కంపెనీలు అన్ని మార్గాలనూ అన్వేషిస్తున్నాయి. ఇందులో లీజింగ్ ఒకటి. కార్పొరేట్ క్లయింట్లకు లీజుపై వాహనాలను దాదాపు అన్ని కంపెనీలు ఇస్తున్నాయి. ఈ మధ్య రిటైల్ కస్టమర్లకూ ఈ సేవల్ని విస్తరించాయి. ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఏఎల్‌డీ ఆటోమోటివ్, రెవ్ కార్స్ వంటి లీజింగ్ కంపెనీల భాగస్వామ్యంతో హ్యుందాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్కోడా, ఎఫ్‌సీఏ ఇండియా ప్రస్తుతం ఈ రంగంలోకి వచ్చాయి. మారుతీ, టాటా వంటి సంస్థలూ త్వరలో వస్తామనే సంకేతాలిస్తున్నాయి. 'లీజింగ్ విధానం మంచిదే. మార్కెట్ తీరుతెన్నులను గమనిస్తున్నాం' అని మారుతి సుజుకి మార్కెటింగ్, సేల్స్ ఈడీ శశాంక్ శ్రీవాస్తవ చెప్పారు.

తక్కువ ఖర్చుతో...

ఉద్యోగులు, వృత్తి నిపుణులు, చిన్న, మధ్య తరహా కంపెనీలు కార్లను లీజుకు తీసుకోవచ్చు. నగరం, వాహనం మోడల్, కాల పరిమితిని బట్టి నెలవారీ లీజు మొత్తం మారుతుంది. అయిదేళ్ల కాల పరిమితిపై హ్యుందాయ్ శాంత్రో బేసిక్ మోడల్ కారు నెలవారీ అద్దె సుమారు రూ.7,670 ఉంది. క్రెటా విషయంలో రూ.17,640 చార్జీ చేస్తారు. ఇదే వర్షన్ క్రెటా కొనాలంటే డౌన్ పేమెంట్ రూ.2.7 లక్షలిచ్చాక, ఈఎంఐ రూ.18,900 దాకా అవుతోంది. ఇక మహీంద్రా కేయూవీ100ఎన్‌ఎక్స్‌టీ రూ.13,499, ఎక్స్‌యూవీ500 రూ.32,999లుగా నిర్ణయించారు. స్కోడా మోడల్ ప్రారంభ అద్దె రూ.19,856. ప్రస్తుతం సూపర్బ్ మోడల్ మాత్రమే ఈజీ బై కింద అందుబాటులో ఉందని కంపెనీ తెలిపింది. ఫియట్, జీప్ మోడళ్లను ఎఫ్‌సీఏ ఇండియా లీజు కింద ఆఫర్ చేస్తోంది.

అమెరికా దిగుమతులపై భారత్ సుంకాలు

- 29 ఉత్పత్తులపై టారిఫ్‌ల వడ్డన
- ఈ నెల 16 నుంచి అమల్లోకి
- భారత్‌కు అదనంగా 217 మిలియన్ డాలర్ల ఆదాయం

న్యూఢిల్లీ: భారత్ నుంచి దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియం తదితర ఉత్పత్తులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రతిగా అమెరికన్ దిగుమతులపై కూడా టారిఫ్‌ల వడ్డనకు రంగం సిద్ధమైంది. జూన్ 16 నుంచి అమెరికా నుంచి దిగుమతయ్యే 29 ఉత్పత్తులపై అదనంగా కస్టమ్స్ సుంకాలు విధించాలని కేంద్రం భావిస్తోంది. ఇప్పటిదాకా దీన్ని వాయిదా వేస్తూ వచ్చినప్పటికీ.. తాజాగా అమల్లోకి తెచ్చే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. టారిఫ్‌లు విధించబోయే ఉత్పత్తుల్లో బాదం, వాల్‌నట్, పప్పు ధాన్యాలు మొదలైనవి ఉన్నాయి. ఈ 29 ఉత్పత్తులను ఎగుమతి చేసే అమెరికా సంస్థలకు అదనపు సుంకాల వడ్డన ప్రతికూలం కానుండగా.. భారత్‌కు అదనంగా 217 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనుంది. గతేడాది మార్చిలో భారత్ నుంచి దిగుమతయ్యే ఉక్కుపై 25 శాతం, అల్యూమినియం ఉత్పత్తులపై 10% మేర అమెరికా సుంకాలు విధించింది. దీనికి ప్రతీకారంగా అమెరికన్ దిగుమతులపై టారిఫ్‌లు విధించాలని 2018 జూన్ 21న ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ.. చర్చల ద్వారా సమస్య పరిష్కారం కాగలదన్న ఆశతో వాయిదా వేస్తూ వచ్చింది. అయితే, జీఎస్‌పీ పథకం కింద భారత ఎగుమతిదారులకు ఇస్తున్న మినహాయింపులను ఎత్తివేయాలని అమెరికా నిర్ణయించడంతో చర్చల ప్రక్రియ స్తంభించింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజా చర్యలకు ఉపక్రమించింది. ప్రతిపాదన ప్రకారం.. ఆక్రోట్(వాల్‌నట్) పై ఇప్పటిదాకా 30 శాతంగా ఉన్న దిగుమతి సుంకాలను 120 శాతానికి, శనగపప్పు మొదలైన వాటిపై 30 శాతం నుంచి 70%కి టారిఫ్‌లు పెంచుతారు. 2017-18లో అమెరికాకు భారత్ ఎగుమతుల విలువ 47.9 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉండగా, దిగుమతుల విలువ 26.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అమెరికాకు భారత్ ఏటా 1.5 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులు ఎగుమతి చేస్తోంది.

లావా జెడ్62 ఫుల్‌వ్యూ ఫోన్

న్యూఢిల్లీ: నేటి యువత అభిరుచులకు అనుగుణంగా 6 అంగుళాల స్క్రీన్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్ 'లావా జెడ్62'ను లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్ విడుదల చేసింది. అరు అంగుళాల ఫుల్ వ్యూ (నాచ్ తక్కువగా ఉండే) ఐపీఎస్ డిస్‌ప్లేతో కూడిన ఈ ఫోన్ ఉంటే టీవీ అవసరం లేదని, వీడియో వీక్షణ అనుభవం గొప్పగా ఉంటుందని కంపెనీ పేర్కొంది. 'త్రో యువర్ టీవీ' పేరుతో ఓ ఆఫర్‌ను కూడా కంపెనీ ప్రకటించింది. ఈ ఆఫర్ కింద తమ పాత టీవీని ఇచ్చి జెడ్62 స్మార్ట్‌ఫోన్‌ను గెలుచుకోవచ్చని తెలిపింది. స్టాక్ ఉన్నంత వరకు ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఇది అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ ఆఫర్ కోసం కంపెనీ వెబ్‌సైట్‌లో ఈ నెల 18 నుంచి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించింది. జెడ్62 ఫోన్‌లో ప్రత్యేకంగా గూగుల్ అసిస్టెంట్ కీని కంపెనీ ఏర్పాటు చేసింది. దీని సాయంతో కోరుకున్న యాప్‌ను వాయిస్ కమాండ్ ద్వారా ఓపెన్ చేసుకోవచ్చు. 3,380 ఎంఏహెచ్ ఆర్టిఫీషియల్ ఇన్‌టెలిజెన్స్ బ్యాటరీ ఇందులో ఉంది. ఫేస్ అన్‌లాక్, 8మెగాపిక్సల్, 5 మెగాపిక్సల్ ఏఐ స్టూడియోమోడ్ కెమెరా తదితర ఫీచర్లు ఉన్నాయి. దీని ధర రూ.6,060.

ప్రకటనలు చూస్తే పైసలొస్తాయ్!!

- కాల్ పూర్తవగానే యాడ్ వీడియో డిస్‌ప్లే
- పూర్తిగా చూస్తే డిజిటల్ వాలెట్‌లో మనీ
- సరికొత్త సాంకేతికతను అభివృద్ధి చేసిన క్విక్‌యాడ్స్
- ప్రస్తుతం 1.6 లక్షల యూజర్లు; 74 కంపెనీల కస్టమర్లు
- 'స్టార్టప్ డైరీ'తో క్విక్ యాడ్స్ సీఈఓ సుమంత్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో

ప్రకటనలు చూస్తే మనకేం వస్తుంది? కొత్త ఉత్పత్తులు లేక ఆఫర్ల గురించి తెలుస్తుంది. అంతే కదా!!. కానీ, యాడ్ చూస్తే చాలు మన జేబులోకి డబ్బులొస్తే? ఇది అక్షరాలా నిజం. క్విక్‌యాడ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే ఇది సాధ్యమే. ప్రకటనల రంగంలో సరికొత్త టెక్నాలజీని అభివృద్ధి చేసింది హైదరాబాదీ స్టార్టప్ క్విక్‌యాడ్స్. మరిన్ని వివరాలు సీఈఓ సుమంత్ రాగిరెడ్డి మాటల్లోనే..

''యూజర్లు తమ ఫోన్లలో క్విక్‌యాడ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. చాలా మంది మా యాప్‌లో అడ్వర్టయిజ్‌మెంట్స్ ప్రసారమవుతాయని అనుకుంటారు. కానీ అది తప్పు యాప్‌లో ఏమీ ఉండదు. యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న మొబైల్స్‌లో యూజర్లు ఫోన్ మాట్లాడడం పూర్తవగానే యాడ్ వీడియో వస్తుంది అంతే! దీన్ని పూర్తిగా చూస్తే.. యూజర్లకు డిజిటల్ వాలెట్‌లోకి డబ్బులొస్తాయి. నెలకు 200-800 వరకు ఆదాయం వస్తుంది.



రూ.6 కోట్ల ఆదాయం..

193 దేశాల్లో 3 రకాల సాఫ్ట్‌వేర్ పేటెంట్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాం. ప్రస్తుతానికి ఇండియన్ పేటెంట్, కాపీరైట్స్ హక్కులు వచ్చాయి. ఇప్పటివరకు రూ.52 లక్షల ఆదాయం వచ్చింది. 4 నెలల్లో ఏపీ, మహారాష్ట్ర, అస్సాంలకు విస్తరించనున్నాం. ఆగస్టు నుంచి నైజీరియా, కెన్యా దేశాల్లో సేవలను ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది కాలంలో కార్పొరేట్‌లో 50, లోకల్‌లో 5 వేల కంపెనీలకు, 6-7 లక్షల యూజర్లకు చేరుకోవాలని, రూ.6 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాలని లక్ష్యించాం.

రూ.1.5 లక్షలకు ఫ్రాంచైజీ..

ప్రస్తుతానికి యూజర్లకు క్విక్ యాడ్ డిజిటల్ వాలెట్‌లో మనీని జమ చేస్తున్నాం. వీటిని యూజర్ కావాలంటే రీచార్జ్‌లు, మూవీ టికెట్స్ తదితరాలకు వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో ఈ సొమ్ముతో యూజర్ పేరు మీద బీమా సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించాం. యూజర్ బీమా ప్రీమియం ఈ సొమ్ముతో కంపెనీయే చెల్లిస్తుంది. ఇప్పటివరకు రూ.1.2 కోట్ల పెట్టుబడి పెట్టాం. నాలుగున్నర నెలల్లో బ్రేక్ ఈవెన్‌కు వస్తాం. క్విక్‌యాడ్స్ ఫ్రాంచైజీలు ఇస్తున్నాం. రూ.1.5 లక్షల చార్జీ. ఇప్పటివరకు తెలంగాణలో 25 ఫ్రాంచైజీలు ఇచ్చాం. అడ్వర్టయిజ్‌మెంట్ మెటీరియల్స్, సాఫ్ట్‌వేర్, టెక్నికల్ సపోర్ట్ అంతా కంపెనీదే'' అని సుమంత్ తెలిపారు.

1.6 లక్షల యూజర్లు; 74 మంది క్లయింట్లు..

ప్రస్తుతం మాకు 1.6 లక్షల మంది యూజర్లతో పాటు, 74 కంపెనీలు క్లయింట్స్‌గా ఉన్నాయి. గీతమ్, కేఎల్, విజ్ఞాన్ యూనివర్సిటీలు, ప్రైడ్ హోండా, జేఎస్ఆర్ గ్రూప్, శ్రీ తారక జువెల్లర్స్ వంటి కంపెనీలు జాబితాలో ఉన్నాయి. త్వరలోనే కేఎఫ్‌సీ, బీఎస్ఎన్ఎల్, ఎస్‌బీఐలతో ఒప్పందం చేసుకోనున్నాం. 10, 20, 30 సెకన్ల నిడివి గల యాడ్ వీడియోలుంటాయి. ధరలు రూ.5 వేల నుంచి రూ.12 లక్షల వరకూ ఉంటాయి.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.com కు మెయిల్ చేయండి...

'వ్యాగన్ఆర్ బీఎస్-6' వెర్షన్

ధర రూ.5.96 లక్షలు

న్యూఢిల్లీ: బీఎస్-6 ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉన్న వ్యాగన్ఆర్ కారును శుక్రవారం మార్కెట్లోకి ప్రవేశపెట్టినట్లు మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్ఐ) ప్రకటించింది. నూతన ప్రమాణాలతో కూడిన 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ కారు ధరల శ్రేణి రూ.5.15 లక్షల నుంచి రూ.5.96 లక్షలుగా నిర్ణయించింది. అయితే, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో మోడల్ ఆధారంగా ధరల శ్రేణి రూ.5.10 లక్షల నుంచి రూ.5.91 లక్షలుగా కాగా.. మునుపటి వెర్షన్‌తో పోల్చితే అన్ని ప్రాంతాల్లో ఈ నూతన వ్యాగన్ఆర్ బీఎస్-6 కారు ధర రూ.16,000 వరకు పెరిగినట్లు తెలిపింది. కేవలం 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్‌లో మాత్రమే నూతన వెర్షన్ అందుబాటులో ఉన్నట్లు స్పష్టంచేసింది. మరోవైపు 1-లీటర్ పెట్రోల్ ఇంజిన్ వ్యాగన్ఆర్ ధరల్లో కూడా మార్పులు చేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఈ మోడల్ ధరల శ్రేణి రూ.4.34 లక్షల నుంచి రూ.5.33 లక్షలు కాగా, మిగిలిన ప్రాంతాల్లో ధరల శ్రేణి రూ.4.39 లక్షల నుంచి రూ.5.38 లక్షలకు సవరించింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ స్విఫ్ట్ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఇప్పుడు ఏఐఎస్-145 భద్రతా నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లు పేర్కొంది.

జెట్ సమస్యలు పరిష్కారమవుతాయ్!

పౌర విమానయాన శాఖ కొత్త మంత్రి ధీమా



న్యూఢిల్లీ: జెట్ ఎయిర్‌వేస్ సమస్యలు పరిష్కారమవుతాయని పౌర విమానయాన శాఖ కొత్త మంత్రి హర్దీప్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పౌర విమానయాన రంగానికి సంబంధించి గతంలో కొన్ని తప్పులు చేశామని, ఇప్పుడు వాటిని సరిదిద్దాల్సిన అవసరముందని పేర్కొన్నారు. భారీ రుణాల కారణంగా సంక్షోభంలోకి కూరుకుపోయిన జెట్ ఎయిర్‌వేస్‌పై రెండో సారి అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం నుంచి వెలువడిన తొలి వ్యాఖ్య ఇది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సెమినార్‌లో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారీగా రుణాలు చేయడం, తీవ్రమైన పోటీతో ఒకప్పుడు ప్రైవేట్ రంగంలో అతి పెద్ద విమానయాన సంస్థగా వెలిగిన జెట్ ఎయిర్‌వేస్ ఇప్పుడు కార్యకలాపాలు నిలిపేసింది. ఫలితంగా వేలాదిమంది ఉద్యోగాలు కోల్పోవడమే కాకుండా విమాన చార్జీలు భారీగా పెరిగాయి. విమానయాన రంగం గడ్డు పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత తరుణంలో ఆ శాఖకు కొత్త మంత్రిగా పురి బాధ్యతలు స్వీకరించారు. భారీ నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ విమాన యాన సంస్థ, ఎయిర్ ఇండియా విక్రయం గత ఏడాది విఫలమైన సంగతి తెలిసిందే. ఈ సమస్యలను కొత్త మంత్రి ఎలా గట్టెక్కిస్తారో చూడాలి.

9న టీసీఎస్‌తో ఫలితాల బోణీ

12న ఇన్ఫోసిస్; 17న విప్రో

న్యూఢిల్లీ: కంపెనీల క్యూ1 ఫలితాల సీజన్ ఆరంభమవుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్ (ఏప్రిల్-జూన్, క్యూ1) ఫలితాలను జూలై 9న దేశీ ఐటీ దిగ్గజం టీసీఎస్ బోణీ చేయనుంది. మరో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వచ్చే నెల 12న ఫలితాలను వెల్లడించనున్నది. విప్రో ఫలితాలు అదే నెల 17న వెలువడతాయి.

వాణిజ్యలోటు గుబులు

- మేలో 15.36 బిలియన్ డాలర్లు
- ఆరు నెలల్లో అత్యధిక స్థాయి ఇది...
- ఎగుమతుల్లో కేవలం 4 శాతం వృద్ధి ఫలితం

న్యూఢిల్లీ: ఎగుమతులు-దిగుమతుల మధ్య నికర వ్యత్యాసం... వాణిజ్యలోటు భయపెడుతోంది. మే నెలలో ఏకంగా ఈ లోటు 15.36 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. గడచిన ఆరు నెలల్లో ఇంత ఎక్కువ స్థాయి (2018 నవంబర్‌లో 16.67 బిలియన్ డాలర్లు) వాణిజ్యలోటు ఇదే తొలిసారి. ఎగుమతులు తక్కువగా ఉండడం దీనికి ప్రధాన కారణం. శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం- మేలో దేశం ఎగుమతులు 3.93 శాతం (2018 ఇదే నెలతో పోల్చి) పెరిగాయి. విలువ రూపంలో 30 బిలియన్ డాలర్లు. ఇక దిగుమతుల విలువ 4.31 శాతం పెరుగుదలతో 45.35 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీనితో వాణిజ్యలోటు 15.36 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాల్లో కొన్ని ముఖ్యాంశాలు చూస్తే...

- ఎలక్ట్రానిక్స్ (51 శాతం), ఇంజనీరింగ్ (4.4 శాతం), కెమికల్స్ (20.64 శాతం), ఫార్మా (11 శాతం), తేయాకు (24.3 శాతం) ఉత్పత్తుల ఎగుమతుల వృద్ధి బాగుంది.
- అయితే పెట్రోలియం ప్రొడక్టులు, చేతితో తయారుచేసే నూలు, రత్నాలు, ఆభరణాలు, సముద్ర ఉత్పత్తులు, కాఫీ, బియ్యం ఎగుమతులు పెరక్కపోగా (2018 మేతో పోల్చి) మే నెలలో క్షీణించాయి.
- దిగుమతుల బిల్లు పెరగడానికి ప్రధాన కారణాల్లో క్రూడ్ ఆయిల్, పసిడి దిగుమతుల విలువ పెరగడం ఉన్నాయి.
- చమురు దిగుమతులు 8.23 శాతం పెరిగాయి. విలువ రూపంలో 12.44 బిలియన్ డాలర్లు. చమురు యేతర దిగుమతులు 2.9 శాతం పెరిగాయి. విలువ 32.91 బిలియన్ డాలర్లు.
- పసిడి దిగుమతులు ఏకంగా 37.43 శాతం పెరిగి 4.78 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

ఏప్రిల్- మే నెలల్లో..: 2019-20 తొలి రెండు నెలలనూ తీసుకుంటే, ఎగుమతులు 2.37% వృద్ధితో 56 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దిగుమతులు 4.39% పెరుగుదలతో 86.75 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వెరసి వాణిజ్యలోటు 30.69 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

పండుగ సీజనే కాపాడాలి!

'సాక్షి'తో 'హోండా' ఇండియా సీఈఓ మినోరు కాటో

- 2025 నిబంధనలతో అనేక సమస్యలు
- గ్రామీణ సంక్షోభం కుంగదీస్తోంది
- విస్తరణపై పెట్టుబడులను పునఃసమీక్షిస్తాం

(న్యూఢిల్లీ నుంచి డి.శాయి ప్రమోద్)

సీఈఓ మినోరు కాటో, వైస్‌ప్రెసిడెంట్ యద్వీందర్ సింగ్ గులేరియా

దేశీయ ఆటో రంగం రాబోయే పండుగ సీజన్‌పై కోటి ఆశలు పెట్టుకుందని, ఈ సీజన్‌లో విక్రయాలు ఊపందుకుంటాయని భావిస్తున్నామని హోండా మోటర్‌సైకిల్స్, స్కూటర్ ఇండియా సీఈఓ మినోరు కాటో చెప్పారు. ఈ ఏడాది కూడా రుతుపవనాలు ఫెయిలైతే ఆటో కంపెనీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు. గత సెప్టెంబర్ నుంచి ఆటో మొబైల్ కంపెనీల విక్రయాలు క్షీణిస్తూ వస్తున్నాయని, గ్రామీణ ఆర్థికవ్యవస్థలో సంక్షోభమే ఇందుకు ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. పండుగసీజన్ బాగున్నా ప్రథమార్ధంలో మందగమనం కారణంగా 2019-20లో ఆటో విక్రయాల్లో పెద్దగా వృద్ధి ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారాయన. పరిస్థితులు బాగాలేకున్నా, పండుగ సీజన్‌పై ఆశలతో కొత్త వాహనాన్ని తీసుకువచ్చామని తెలియజేశారు. జీడీపీ వృద్ధి, విద్యుత్ వాహనాలు, ప్రభుత్వ పాలసీలు, కొత్త పెట్టుబడులు, నూతన వాహనాల విడుదల తదితర అంశాలపై సంస్థ వైస్‌ప్రెసిడెంట్ యద్వీందర్ సింగ్ గులేరియాతో కలిసి 'సాక్షి' బిజినెస్ బ్యూరో ప్రతినిధితో ఆయన మాట్లాడారు. విశేషాలివీ...

'బీఎస్-6' అమలు ఇబ్బందికరమే...

2025 నుంచి ద్విచక్ర వాహనాలకు సంబంధించి 150 సీసీ దిగువ విభాగాల్లో విద్యుత్ వాహనాలను మాత్రమే విక్రయించాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది. అంటే ఇప్పటివరకు బాగా పాపులరైన 100, 110, 125 సీసీ పెట్రోల్ ఇంజిన్ వాహనాల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేయాల్సి ఉంటుంది. దీంతో పాటు 2020 ఏప్రిల్ 1 నుంచి బీఎస్-6 నిబంధనలకు అనుగుణంగా ఉండే ద్విచక్ర వాహనాలనే ఉత్పత్తి చేయాల్సి ఉంది. ఈ డెడ్‌లైన్‌ను అందుకునేందుకు ఆటో కంపెనీలు ఉత్పత్తి ప్లాట్‌ఫామ్‌లను మార్చుకుంటున్నాయి. ఒకపక్క విక్రయాలు బాగా దెబ్బతిన్న ఈ సందర్భంలో ఇంత హడావుడిగా కొత్త నిబంధనలను అమలు చేయడం చాలా ఇబ్బందికరమే. యూరప్ దేశాల్లో యూరో 5 నిబంధనలకు మారేందుకు చాలా గడువిచ్చారు. కానీ ఇక్కడ కేవలం మూడునాలుగేళ్లలో మారాల్సి వస్తోంది. ఈ మార్పు కారణంగా వాహనాల ధరలు పెంచాల్సి వస్తుంది. ఇది విక్రయాలపై మరింత ప్రభావం చూపవచ్చు. ఈ విషయమై ఎస్ఐఏఎంతో కలిసి ప్రభుత్వాన్ని సంప్రతిస్తాం. ఎల్‌క్ట్రిక్ వాహనాల మార్కెట్ భారత్‌లో చాలా బలహీనంగా ఉంది. తక్కువ దూరాలు తిరిగే మార్కెట్లలో ఈవీలకు ఉన్నంత ఆదరణ ఇక్కడ ఉండదు. దేశీయ మార్కెట్లో ఈవీలను ప్రవేశపెట్టడం చాలా పెద్ద సవాలు, ఈ విషయమై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

తెలుగురాష్ట్రాల్లో అగ్రస్థానం

దక్షిణాదిన, ప్రధానంగా ఏపీ, తెలంగాణాల్లో స్కూటర్ల అమ్మకాల పరంగా అగ్రస్థానంలో ఉన్నాం. రెండు రాష్ట్రాల్లో అమ్మకాలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో రోడ్‌సేఫ్టీ అవగాహనా కార్యక్రమాన్ని రెండేళ్లుగా కొనసాగిస్తున్నాం. తాజాగా విడుదల చేసిన బీఎస్6 అనుకూల యాక్టివా 125సీసీ విక్రయాలను రెండో త్రైమాసికంలో ఆరంభిస్తాం. దీని ధర ఇప్పటి హోండా 125 సీసీ కన్నా 10- 15 శాతం అధికంగా ఉంటుంది. బీఎస్6 వాహనాలతో 2020 చివరకు తమ వాహనాల ద్వారా ఉత్పత్తయ్యే కార్బన్‌డై ఆక్సైడ్‌ను 30 శాతం మేర తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

వర్షాలు బాగుంటేనే రికవరీ...

దేశీయ ఎకానమీ కీలక సంధి దశలో ఉంది. ఈ దఫా వర్షపాతం సరిగ్గా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రికవరీ వస్తుంది, ఇప్పటివరకు తీసుకువచ్చిన సంస్కరణలు సత్ఫలితాలిస్తాయి. జీడీపీ అంచనాల కన్నా తక్కువ నమోదవుతోంది, నిజానికి అసలు వృద్ధి అంతకన్నా తక్కువ, 5-6 శాతమే ఉండొచ్చు. కానీ ఇతర వర్ధమ

చివర్లో భారీగా అమ్మకాలు

- మూడో రోజూ నష్టాలే...
- ప్రతికూలంగా అంతర్జాతీయ సంకేతాలు
- 289 పాయింట్లు పతనమై 39,452కు సెన్సెక్స్
- 91 పాయింట్ల నష్టంతో 11,823కు నిఫ్టీ

అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా మన స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టపోయింది. వరుసగా మూడో రోజూ సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 289 పాయింట్లు పతనమై 39,452 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 91 పాయింట్లు నష్టపోయి 11,823 పాయింట్ల వద్ద ముగిశాయి. క్యాపిటల్ గూడ్స్ మినహా మిగిలిన అన్ని బీఎస్ఈ రంగ సూచీలు నష్టపోయాయి. ఇక వారం పరంగా చూస్తే, సెన్సెక్స్ 164 పాయింట్లు, నిఫ్టీ 47 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

అంతర్జాతీయ వృద్ధిపై ఆందోళన...

చైనాలో పారిశ్రామికోత్పత్తి 17 సంవత్సరాల కనిష్ట స్థాయికి పడిపోయింది. దీంతో అంతర్జాతీయ వృద్ధిపై ఆందోళన మరింత పెరిగింది. చైనా–అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం విషయమై అనిశ్చితి కొనసాగుతోంది. ఇక తాజాగా ఒమన్ సింధుశాఖలో రెండు ఆయిల్ ట్యాంకర్లపై దాడి నేపథ్యంలో అమెరికా–ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత ప్రజ్వరిల్లాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లందరూ సురక్షిత మదుపు సాధనాలైన పుత్తడి ఇతర సాధనాల వైపునకు తమ పెట్టుబడులను మళ్లిస్తున్నారు. ఫలితంగా ప్రపంచ మార్కెట్లు నష్టపోయాయి. ప్రపంచ మార్కెట్ల ప్రతికూలతలకు తోడు, మన ఆర్థిక వ్యవస్థ మందగమనం, మన మార్కెట్లో వేల్యూయేషన్లు అధికంగా ఉండటం కూడా జత కావడంతో మన మార్కెట్ నష్టపోయింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 34 పైసలు నష్టపోవడం కూడా ప్రతికూల ప్రభావం చూపించింది. జపాన్ మినహా మిగిలిన అన్ని ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. యూరప్ మార్కెట్లు నష్టాల్లో ఆరంభమై, నష్టాల్లోనే ముగిశాయి.

437 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్..

సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారింది. చివరి అరగంట వరకూ పరిమిత శ్రేణిలో నష్టాలు కొనసాగాయి. చివరి అరగంటలో భారీగా నష్టపోయింది. ఒక దశలో 59 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, మరో దశలో 378 పాయింట్ల మేర నష్టపోయింది. రోజంతా 437 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. 31 సెన్సెక్స్ షేర్లలో ఐదు షేర్లు మాత్రమే లాభపడ్డాయి. జెట్ ఎయిర్‌వేస్ పతనం కొనసాగుతోంది. ఇంట్రాడేలో 13 శాతం నష్టంతో జీవిత కాల కనిష్ట స్థాయి, రూ.80 వరకూ పతనమైన ఈ షేర్ చివరకు 11 శాతం నష్టపోయి రూ.82 వద్ద ముగిసింది.

గురువారం స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	2,356
ఎన్ఎస్ఈ	28,745
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	7,63,022
ఎఫ్ఐఐ	-239
డీఐఐ	376

నిఫ్టీ 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
INFRATEL	275.5	1.53
LT	1,527.00	0.62
SUNPHARMA	391.7	0.5
POWERGRID	194.6	0.39
ADANIPORTS	426.15	0.28
WIPRO	299	0.2
VEDL	168.75	0.18

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
INDUSINDBK	1,420.50	-4.59
IBULHSGFIN	662.85	-4.53
ZEEL	336.75	-4.5
BHARTIARTL	353.75	-2.75
EICHERMOT	19,649.70	-2.54
AXISBANK	801.25	-2.3
KOTAKBANK	1,470.80	-2.21

పెరిగిన విదేశీ మారక నిల్వలు

జీవితకాల గరిష్టస్థాయికి చేరువ...

ముంబై: విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్స్) జీవితకాల గరిష్టస్థాయికి చేరువయ్యాయి. ఆర్‌బీఐ తాజాగా వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఈఏడాది జూన్ 7తో ముగిసిన వారంలో 1.7 బిలియన్ డాలర్ల పెరుగుదలతో 423.5 బిలియన్ డాలర్లకు ఎగశాయి. గతేడాది ఏప్రిల్ 13న 426.028 బిలియన్ డాలర్లకు చేరి జీవితకాల గరిష్ట స్థాయిని నమోదుచేసిన సంగతి తెలిసిందే కాగా, తాజాగా మరోసారి ఈస్థాయికి చేరాయి. మొత్తం మారక నిల్వల్లో ప్రధాన భాగంగా డాలర్ల రూపంలో పేర్కొనే విదేశీ కరెన్సీ ఆస్తులు (ఎఫ్‌సీఏ) 1.66 బిలియన్ డాలర్లు పెరిగి 395.80 బిలియన్ డాలర్లకి చేరాయి. బంగారం నిల్వలు ఎటువంటి మార్పులులేకుండా 22.958 బిలియన్ డాలర్ల వద్ద ఉండగా.. అంతర్జాతీయంగా ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) వద్ద ఉన్న స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ విలువ 6.1 మిలియన్ డాలర్లు పెరిగి 1.449 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఫండ్స్‌తో నిల్వల స్థితి 14 మిలియన్ డాలర్లు పెరిగి 3.334 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది.

రూపాయి 30 పైసలు డౌన్

69.80కి పతనం

ముంబై: ఇంటర్ బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్లో డాలర్ మారకంలో రూపాయి విలువ శుక్రవారం 30 పైసలు పడిపోయింది. 69.80 వద్ద ముగిసింది. గురువారం రూపాయి ముగింపు 69.50. ఒమన్ గల్ఫ్‌లో రెండు ఆయిల్ ట్యాంకర్లపై దాడులు... తత్ఫలితంగా సరఫరాల్లో సమస్యలు తలెత్తుతాయన్న ఆందోళనలు... దీనితో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ధరల తీవ్రత రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపాయి. డాలర్ మారకంలో ఆసియా దేశాల కరెన్సీ విలువల పతనం, దేశీయ ఈక్విటీ మార్కెట్ల నష్టాలు కూడా రూపాయి సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. వారంవారీగా రూపాయి 34 పైసలు బలహీనపడింది. శుక్రవారం ప్రారంభ ట్రేడింగ్‌లో రూపాయి విలువ 69.55 వద్ద ప్రారంభమైంది. అయితే ఇంట్రాడే ట్రేడింగ్‌లో 68.85 స్థాయికి కూడా పడిపోయింది.

తగ్గిన వాహన విక్రయాలు

మేలో ఒక శాతం క్షీణత

న్యూఢిల్లీ: ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు గతనెల్లో ఒక శాతం మేర తగ్గినట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) తాజాగా వెల్లడించిన గణాంకాల ద్వారా వెల్లడైంది. దీనిప్రకారం.. ఈఏడాది మే నెల్లో 2,51,049 యూనిట్ల విక్రయాలు నమోదుకాగా, గతేడాది ఇదేకాలంలో అమ్మకాలు 2,53,463 యూనిట్లు. ద్విచక్ర వాహన విక్రయాలు గతనెల్లో 8.6 శాతం తగ్గి 14,07,361 యూనిట్లు కాగా, 2018 మేలో 15,40,377 యూనిట్లుగా నిలిచాయి. వాణిజ్య వాహన అమ్మకాలు 7.8 శాతం తగ్గి 62,551 యూనిట్లు (గత మేలో 67,847 యూనిట్లు)గా ఎఫ్ఏడీఏ తెలిపింది. ఇక మొత్తం విభాగాల అమ్మకాలు 7.5 క్షీణించాయి. ఈ ఏడాది మే విక్రయాలు 17,71,920 యూనిట్లు కాగా, గతేడాది ఇదే నెల్లో 19,14,795 యూనిట్లు అమ్ముడయ్యాయి. గతేడాది మేలో హై బేస్ కారణంగా ఈసారి అమ్మకాలు గణనీయంగా తగ్గినట్లు నమోదైంది.

గృహ్ ఫైనాన్స్‌లో 4.22% వాటా విక్రయం

హెచ్‌డీఎఫ్‌సీ తన అనుబంధ కంపెనీ, గృహ్ ఫైనాన్స్‌లో 4.22% వాటాను రూ.899 కోట్లకు విక్రయించింది. 4.22% వాటాకు సమానమైన 3.1 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా విక్రయించామని హెచ్‌డీఎఫ్‌సీ తెలిపింది. ఒక్కో షేర్ సగటు విక్రయ ధర రూ.290. దీనితో ఇక గృహ్ ఫైనాన్స్ కంపెనీ తమ అనుబంధ కంపెనీ కాదని హెచ్‌డీఎఫ్‌సీ వివరించింది.

కిర్గిజ్‌తో పెట్టుబడుల ఒప్పందానికి తుదిరూపు

ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



బిష్కెక్: కిర్గిజిస్తాన్, భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచుకోవడానికి ఇరు దేశాలు అయిదేళ్ల మార్గదర్శ ప్రణాళికలను రూపొందించుకున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అలాగే, ద్వంద్వ పన్నుల నివారణ ఒప్పందం (డీటీఏఏ), ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందానికి తుదిరూపు కూడా ఇచ్చినట్లు వెల్లడించారు. భారత్– కిర్గిజ్ బిజినెస్ ఫోరం సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని ఈ విషయాలు తెలిపారు. భారత్, కిర్గిజిస్థాన్ దేశాల్లో వివిధ రంగాల్లో వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడంపై ఇరు దేశాల వ్యాపార వర్గాలు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కిర్గిజిస్తాన్‌లో టెక్స్‌టైల్స్, రైల్వేస్, జల విద్యుత్, మైనింగ్, ఖనిజాన్వేషణ తదితర రంగాల్లో భారత వ్యాపారవేత్తలకు అవకాశాలు ఉన్నాయన్నారు.

ఎన్‌డీటీవీ ప్రణయ్‌రాయ్‌పై సెబీ నిషేధం

ఆయన భార్యపై కూడా...

న్యూఢిల్లీ: ఎన్‌డీటీవీ ప్రమోటర్ ప్రణయ్ రాయ్‌పై మార్కెట్ నియంత్రణ సంస్థ, సెబీ నిషేధం విధించింది. ఎన్‌డీటీవీ ప్రమోటర్లైన ప్రణయ్ రాయ్, ఆయన భార్య రాధికా రాయ్, హోల్డింగ్ కంపెనీలు రెండేళ్ల పాటు క్యాపిటల్ మార్కెట్ కార్యకలాపాల్లో పాల్గొనకుండా సెబీ నిషేధించింది. ఈ రెండేళ్లలో ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌లు బోర్డ్ పదవితో పాటు ఎలాంటి ఉన్నతోద్యోగాలు చేపట్టరాదని కూడా ఆదేశాలు జారీ చేసింది. అంతే కాకుండా ఏడాది కాలంలో ఏ లిస్టెడ్ కంపెనీలో కూడా డైరెక్టర్‌గా వ్యవహరించకూడదని పేర్కొంది. ఐసీఐసీఐ బ్యాంక్, ఇతర సంస్థల నుంచి రుణాలు తీసుకునే విషయంలో మైనారిటీ వాటాదారులకు తగిన వివరాలు వెల్లడించలేదని, అందుకే ఈ నిషేధం విధిస్తున్నామని సెబీ వివరించింది.

అప్షర్-స్మిత్‌తో రెడ్డీస్ డీల్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఫార్మా కంపెనీ డాక్టర్ రెడ్డీస్ యూఎస్‌లో మార్కెట్ చేస్తున్న నరాల సంబంధ ఔషధాలను అప్షర్–స్మిత్ ల్యాబొరేటరీస్‌కు విక్రయించింది. ఈ డీల్ ద్వారా కంపెనీ రూ.770 కోట్లు అందుకోనుంది. అలాగే ఈ మందుల విక్రయాలపై రాయల్టీ కూడా వస్తుంది.

లారస్ ల్యాబ్స్‌లో యూఎస్ఎఫ్‌డీఏ తనిఖీలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔషధ కంపెనీ లారస్ ల్యాబ్స్‌కు విశాఖపట్నం జిల్లా పరవాడ వద్ద ఉన్న యూనిట్ 1, 3లోని ఏపీఐ కేంద్రాల్లో అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్ఎఫ్‌డీఏ) బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో రెండు లోపాలను ఎఫ్‌డీఏ గుర్తించిందని, ఇవి విధానపరమైనవని కంపెనీ తెలిపింది.

హెక్సావేర్ చేతికి అమెరికా కంపెనీ మోబిక్విటీ

న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన మోబిక్విటీ కంపెనీని మన దేశానికి చెందిన ఐటీ కంపెనీ హెక్సావేర్ టెక్నాలజీస్ కొనుగోలు చేసింది. ఈ కంపెనీని రూ.1,266 కోట్లకు (18.2 కోట్ల డాలర్ల) కొనుగోలు చేశామని హెక్సావేర్ టెక్నాలజీస్ తెలిపింది. తమ కంపెనీ చరిత్రలో ఇదే అతి పెద్ద కొనుగోలని కంపెనీ సీఈఓ ఆర్.శ్రీకృష్ణ పేర్కొన్నారు. మోబిక్విటీ దన్నుతో భారీ డిజిటల్ ఏజెన్సీలు, కన్సల్టింగ్ సంస్థలతో నేరుగా పోటీపడతామన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్, రోబోబ్యాంక్, ఫిలిప్స్, వావా, బ్యాక్‌బేస్, ఒత్సుకవంటి బ్రాండ్లకు డిజిటల్ ఉత్పత్తులను మోబిక్విటీ కంపెనీ అందిస్తోంది.

అదుపులో టోకు ధరల స్పీడ్

- మేలో పెరుగుదల రేటు కేవలం 2.45 శాతం
- రెండేళ్లలో ఇంత తక్కువ ఇదే తొలిసారి
- ఆర్‌బీఐ మరో దఫా రేటు కోతకు అవకాశం

న్యూఢిల్లీ: టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం పూర్తిగా అదుపులో ఉంది. మే నెల్లో కేవలం 2.45 శాతంగా నమోదయ్యింది. అంటే 2018 ఇదే నెలలో ఈ బాస్కెట్ ధరలో పోల్చితే తాజా ధర కేవలం 2.45 శాతం పెరిగిందన్నమాట. ఇటీవల వెలువడిన గణాంకాల ప్రకారం... మేలో 3.05 శాతంగా వినియోగ ధరల సూచీ ఆధారిత రిటైల్ ధరల స్పీడ్ నమోదయ్యింది. నిజానికి గడచిన ఏడు నెలల కాలంలో ఈ స్థాయి భారీ రిటైల్ ధరల స్పీడ్ నమోదు కాకపోయినా, ఆర్‌బీఐ నిర్దేశిత 4 శాతం (ప్లస్ 2 లేదా మైనస్ 2 శాతాలతో) లోపే ఉండడం గమనార్హం. అటు టోకు ద్రవ్యోల్బణం, ఇటు రిటైల్ ద్రవ్యోల్బణం అదుపులో ఉండడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును (బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీరేటు రెపో– ప్రస్తుతం 5.75 శాతం) తదుపరి విధాన సమీక్ష (ఆగస్టు 7) సందర్భంగా మరోదఫా తగ్గించే అవకాశాలు ఉన్నాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన తాజా టోకు ద్రవ్యోల్బణం గణాంకాల్లో ప్రధాన అంశాలను చూస్తే...

- 2018 ఏప్రిల్‌లో టోకు ద్రవ్యోల్బణం 3.07 శాతం. 2018 మే నెలలో ఈ రేటు 4.78 శాతం. అంటే ఈ రెండు శాతాలకన్నా, తాజా రేటు తక్కువగా ఉన్నదన్నమాట. గడచిన 22 నెలల్లో ఇంత తక్కువ స్థాయి స్పీడ్ (జూలై 2017లో 1.88 శాతం) నమోదయ్యింది.
- ఫుడ్ ఆర్టికల్స్ రేటు ఏప్రిల్‌లో 7.37 శాతం ఉంటే, ఇది మే నెలలో 6.99 శాతానికి తగ్గింది. అయితే మే నెలలో ఉల్లి ధరలు 15.89 శాతం (2018 మేతో పోల్చి) పెరిగాయి. ఏప్రిల్ నెలలో అసలు పెరుగుదల లేకపోగా – 3.43 శాతం క్షీణతలో ఉన్నాయి. కాగా పప్పు దినుసుల ధరల పెరుగుదల రేటు మాత్రం వరుసగా నాలుగు నెలల నుంచీ రెండంకెల్లో ఉండడం గమనార్హం. ఏప్రిల్‌లో 14.32 శాతం ఈ ధరలు పెరిగితే, మేలో ఏకంగా ఈ పెరుగుదల రేటు 18.36 శాతంగా ఉంది. కూరగాయల ధరలు ఏప్రిల్‌లో 40.65 శాతం పెరిగితే, మే నెల్లో ఈ రేటు 33.15 శాతంగా ఉంది. ఆలూ ధరలు 2018 మేతో పోల్చుకుంటే –23.36 శాతం తక్కువగా ఉన్నాయి. ఏప్రిల్‌లో ఈ రేటు 17.15 శాతం క్షీణతలో ఉంది.
- ఒక్క విద్యుత్, లైట్ విభాగాలను చూసుకుంటే, ఏప్రిల్‌లో 3.84 శాతంగా ఉన్న ధరల స్పీడ్ మేనెల్లో 0.98 శాతంగా ఉంది. 2018 మే నెల్లో ఈ విభాగంలో ద్రవ్యోల్బణం పెరుగుదల రేటు ఏకంగా 12.65 శాతంగా ఉంది.
- సూచీలో దాదాపు 60 శాతంవాటా ఉన్న తయారీ రంగంలో ధరల రేటు కూడా ఏప్రిల్ (1.72 శాతం)తో పోల్చితే మే నెల్లో 1.28 శాతానికి తగ్గింది. 2018లో ఈ రేటు 3.82 శాతం. మందగమనానికి ఇది సంకేతమన్న విశ్లేషణలూ వినిపిస్తున్నాయి.

స్వల్పంగా తగ్గిన కార్పొరేషన్ బ్యాంక్ రుణ రేటు

న్యూఢిల్లీ: కార్పొరేషన్ బ్యాంక్ ఏడాది రుణ రేటు ఐదు బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒక శాతం) తగ్గింది. దీనితో ఈ రేటు 8.85 శాతానికి దిగివచ్చింది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేట్లు ఏడాది రుణ రేటుకు అనుసంధానమవుతాయి. ఇక ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.85 శాతం నుంచి 8.80 శాతానికి తగ్గింది. బ్యాంకులకు ఆర్‌బీఐ ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీరేటు రెపోను జూన్ 6న 25 బేసిస్ బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఇప్పటికే బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ఐడీబీఐ బ్యాంక్ వంటికి ఇప్పటికే తమ రుణ రేట్లను స్వల్పంగా తగ్గించాయి.

ప్రభుత్వంతో ప్రైవేట్‌రంగం కలిసి రావాలి: గడ్కరీ

న్యూఢిల్లీ: దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు, ఉపాధి కల్పనకు తోడ్పడేలా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని కేంద్ర లఘు, సూక్ష్మ, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇందులో భాగంగా కార్పొరేట్లు, ప్రైవేట్ సంస్థలు దాదాపు 700 పైచిలుకు క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా ఆంక్షలు ఎత్తివేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ప్రైవేట్ రంగం ముందుకు రావాలని మంత్రి సూచించారు. పరిశ్రమల సమాఖ్య సీఐఐ ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో ఆయన ఈ విషయాలు చెప్పారు. పరిశ్రమ వర్గాలపై ప్రభుత్వం చాలా సానుకూలంగాను, విశ్వాసంగానూ ఉందని గడ్కరీ చెప్పారు. మరిన్ని సంస్కరణలు ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వివరించారు.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	33,760	0
బంగారం (22 క్యారెట్లు)	32,150	0
వెండి (కిలో)	40,400	▲ 500
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	33,190	▲ 410
బంగారం (22 క్యారెట్లు)	31,610	▲ 390
వెండి (కిలో)	40,400	▲ 500
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	33,190	▲ 410
బంగారం (22 క్యారెట్లు)	31,610	▲ 390
వెండి (కిలో)	40,400	▲ 500
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	33,900	▲ 350
బంగారం (22 క్యారెట్లు)	31,210	▲ 140
వెండి (కిలో)	38,200	▲ 400
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	33,950	▲ 250
బంగారం (22 క్యారెట్లు)	31,580	▲ 80
వెండి (కిలో)	38,000	▼ 500
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	34,180	▲ 430
బంగారం (22 క్యారెట్లు)	31,610	▲ 390
వెండి (కిలో)	40,400	▲ 500

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	52.64 (రాత్రి 11.30కు)	$52.28 (గురువారం ముగింపు)
బ్రెంట్	62.01 (రాత్రి 11.30కు)	$61.31 (గురువారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 15-06-2019

విశాఖ	408-00
చిత్తూరు	433-00
వరంగల్	383-00
చెన్నై	440-00
ముంబై	435-00
విజయవాడ	388-00
నమక్కల్	420-00
గోదావరి	388-00
14-06-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	380-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.40
బెంగళూరు	415-00
కోల్‌కత్త	426-00
ఢిల్లీ	356-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	426.4	424.95
ASIAN PAINT	1412.75	1429.45
AXIS BANK L	801.2	820.15
BAJAJ AUTO	2872.55	2922.65
BAJAJ FINSE	8235.15	8292.35
BAJAJ FINAN	3518.4	3544.5
BHARTI AIRTEL	353.3	363.75
BPCL	386.5	388.8
BRITANNIA I	2964.1	2984.55
CIPLA LTD	555.6	564.6
COAL INDIA	255.15	255.6
EICHER MOTO	19767.05	20162.05
GAIL (INDIA	308.5	308.1
GRASIM INDU	899	904.6
HCL TECHNOL	1087	1100.9
HDFC LTD	2185.85	2197.5
HDFC BANK L	2435.1	2444.7
HERO MOTOCO	2670.3	2705.1
HINDALCO	198.25	199.65
HUL	1822.95	1845.5
INDIABULLS	672.25	694.3
ICICI BANK	417.75	419.6
INDUSIND BA	1426.8	1488.85
BHARTI INFR	275.05	271.35
INFOSYS LIM	740.45	742.65
INDIAN OIL	159.8	160.7
ITC LTD	278.05	280.6
JSW STEEL L	271.25	274.35
KOTAK MAHIN	1473.85	1504
LARSEN & T	1526.3	1517.55
MAHINDRA &M	637.25	641.05
MARUTI SUZU	6747.4	6784.7
NTPC LTD	132.75	134.9
ONGC	169.3	168.95
POWER GRID	194.6	193.85
RIL	1317.55	1327.25
SBI	343.8	346.5
SUN PHARMA	392.55	389.75
TATA MOTORS	164.2	167.4
TATA STEEL	501.8	502.55
TCS	2254.5	2254.1
TECH MAHIND	740.25	744.1
TITAN COMPA	1281.9	1295.45
ULTRATECH C	4501.75	4570.2
UPL LIMITED	1006	1005
VEDANTA LIM	169.55	168.45
WIPRO LTD	298.8	298.4
YES BANK LI	115.05	117.1
ZEE ENTERTA	336.5	352.6

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1511.45	1508.85
ACC LIMITED	1549	1583.15
AMBUJA CEME	214.2	220.45
ASHOK LEYLA	87.65	88.1
BAJAJ HOLDI	3614.55	3665.95
BANDHAN BAN	538.65	546.55
BANK OF BAR	119.1	121.05
BHEL	68.65	68.7
BIOCON LIMI	248.3	257
BOSCH LIMIT	16911.4	17012.45
CADILA HEAL	245.6	245.8
COLGATE PAL	1159.95	1179.1
CONTAINER C	537.95	534.95
DABUR INDIA	400.55	409.05
DLF LIMITED	177.85	184.95
AVENUE SUPE	1330.6	1305
GENERAL INS	214.9	215.8
GODREJ CONS	663.15	679.6
HAVELLS IND	777.75	783.5
HDFC AMC LI	1936.45	1895.55
HDFC LIFE I	448.15	452
HINDUSTAN P	306.45	309.65
HINDUSTAN Zinc	236.75	239.85
ICICI LOMBA	1164.3	1153.3
ICICI PRU L	359.15	361.15
VODAFONE ID	12.5	12.9
INTERGLOBE	1645.9	1676.15
L&T FINANCE	120.45	122
LUPIN LIMIT	723.2	720.8
MARICO LIMI	369.05	377.05
UNITED SPIR	551.95	566.2
MOTHERSON S	123.25	124.8
MRF LTD	54704.75	54770.95
NHPC LTD	24.55	24.6
THE NEW IND	157.5	154.15
NMDC LTD.	107.1	105.8
ORACLE FIN	3232.95	3267.25
PAGE INDUST	20215	20471.8
PIRAMAL ENT	2072.75	2077.15
PETRONET LN	235.2	237.2
P&G HYGIENE	11045.45	11041.85
PIDILITE IN	1244	1250.9
STEEL AUTHO	50.4	51.45
SBI LIFE IN	699.55	699.35
SHREE CEMEN	20463.25	20760.25
SIEMENS LTD	1253.9	1271
SHRIRAM TRA	1084.95	1083.85
UNITED BREW	1348.1	1351.2

A B C D

3M INDIA LI	22462.55	22365.9
5PAISA CAPI	208.1	210.65
63 MOONS TE	122.55	123.95
8K MILES SO	86.15	88.85
AARTI DRUGS	532.55	550.05
AARTI INDUS	1751.65	1730.35
AAVAS FINAN	1456.75	1440.4
ABBOTT INDI	8606.7	8560.65
ACCELYA SOL	884.95	891.85
ACTION CONS	100.55	103.8
ADANI ENTER	152.45	153.1
ADANI GAS L	173.95	168.75
ADANI TRANS	233.2	234.5
ADF FOODS L	291.1	295.2
ADHUNIK IND	85.35	84.45
ADITYA BIRL	94	95
ADITYA BIRL	210.4	213.9
ADOR WELDIN	336.25	340.45
ADVANCED EN	182.5	185.55
ADVANI HOT.	60.8	61.2
AEGIS LOGIS	222.85	226.65
AGARWAL IND	141.1	142.4
AGC NETWORK	110	110
AGRI-TECH (	55.65	53.75
AGRO TECH F	518.3	530.15
AHLADA ENGI	82	80.5
AHLUWALIA C	334.85	335.45
AIA ENGINEE	1728	1778.55
AJANTA PHAR	960.3	979.55
AJMERA REAL	165.55	169.2
AKASH INFRA	55	57
AKSHARCHEM	293.8	284.8
AKZO NOBEL	1800.3	1800.3
ALBERT DAVI	414.35	412.2
ALEMBIC PHA	497.05	500.25
ALICON CAST	592	593.25
ALKEM LABOR	1819.6	1799.75
ALKYL AMINE	812.95	809.15
ALLCARGO LO	106.25	108.4
ALPHAGEO (I	434.7	444.4
AMBANI ORGA	66	66
AMBER ENTER	811.95	817.3
AMBIKA COTT	1084.15	1087.35
AMRUTAJAN H	312.6	315.9
ANI INTEGRA	54.5	58.6
ANJANI PORT	167.55	166.45
APAR INDUST	611.7	612.7
APCOTEX IND	549.25	556.8
APEX FROZEN	266.95	271.5
APL APOLLO	1554.3	1589.7
APOLLO HOSP	1370.6	1374.3
APOLLO MICR	120.1	117.5
APOLLO SIND	899.35	903.05
APOLLO TYRE	184.75	188.1
APTECH LIMI	147.1	148.1
ARMAN FIN S	401.2	399.8
ARROW GREEN	52.9	54.95
ARTEM GLOBA	54.05	54
ARVIND FASH	758.25	765.1
ARVIND LIMI	72.85	74.15
ARVIND SMAR	109.05	110.5
ASAHI INDIA	218.8	221
ASAHI SONGW	139.3

నిజాం షుగర్స్ అమ్మకానికి పచ్చజెండా

- లిక్విడేషన్ చేసి అప్పులు చెల్లించాలని ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులు
- పునరుద్ధరణపై ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన ట్రిబ్యునల్ బెంచ్
- 2015లోనే లే ఆఫ్‌ను ప్రకటించిన ఎన్‌డీఎస్‌ఎల్ యాజమాన్యం
- అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం?

సాక్షి, హైదరాబాద్: నష్టాలతో మూతపడిన నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్‌ను విక్రయించి.. బ్యాంకులు, ఇతర సంస్థలకు బకాయిలు చెల్లించాల్సిందిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎస్‌సీఎల్‌టీ) ఆదేశించింది. సుమారు 8 దశాబ్దాల చరిత్ర కలిగిన నిజాం షుగర్స్ పునరుద్ధరణ మార్గాలు మూసుకుపోవడంతో ఆస్తుల విక్రయం (లిక్విడేషన్) మినహా మరో మార్గం లేకుండా పోయిందని పేర్కొంది. ఇప్పటికే పరిశ్రమలో ఉత్పత్తి నిలిచిపోవడంతో వేతనాల కోసం ఉద్యోగులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. ఈ నెల 3న తీర్పు వెలువరించిన ట్రిబ్యునల్ గురువారం లిక్విడేషన్‌కు ఆదేశిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ట్రిబ్యునల్ ఉత్తర్వులు అందిన తర్వాత.. తదుపరి కార్యాచరణపై స్పష్టత ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరాలని చక్కెర శాఖ అధికారులు నిర్ణయించారు. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో 1937లో ఏర్పాటు చేసిన నిజాం చక్కెర కర్మాగారం (ఎన్‌ఎస్‌ఎల్) సుమారు రెండు దశాబ్దాలుగా నష్టాల బాటలో నడిచింది. నష్టాల నుంచి పరిశ్రమను గట్టెక్కించే నెపంతో 2002లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం డెల్టా పేపర్ మిల్స్‌కు 51శాతం వాటాను విక్రయించింది. నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ (ఎన్‌డీఎస్‌ఎల్)గా పేరు మార్చుకున్న నిజాం చక్కెర కర్మాగారం.. నష్టాల నుంచి గట్టెక్కే పరిస్థితి లేకపోవడంతో 2015 డిసెంబర్‌లో పరిశ్రమను మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. మరోవైపు పరిశ్రమ ఆస్తులను విక్రయించి అప్పులు చెల్లించేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా ఎన్‌డీఎస్‌ఎల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో రైతుల భాగస్వామ్యంతో సహకార రంగంలో ఎన్‌డీఎస్‌ఎల్‌ను నడిపేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 2015, ఏప్రిల్‌లో కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేసింది. ప్రైవేటు భాగస్వామ్య సంస్థకు చెందిన 51శాతాన్ని టేకోవర్ చేయడంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి, 3 నెలల్లో నివేదిక ఇవ్వాల్సిందిగా కార్యదర్శుల కమిటీని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓఎంఎస్ 28ను విడుదల చేసింది.

ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన ఎన్‌డీఎస్‌ఎల్...

బ్యాంకర్ల వద్ద భారీగా అప్పులు పెరిగిపోవడంతో దివాలా పరిశ్రమగా గుర్తించాలని 2017లో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్‌ను ఎన్‌డీఎస్‌ఎల్ ఆశ్రయించింది. అప్పులు తీర్చేందుకు కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిసొల్యూషనల్ ప్రాసెస్ (సీఐఆర్‌పీ)ని ప్రారంభించాలని కోరింది. ఈ నేపథ్యంలో రుణ దాతలతో (కమిటీ ఆఫ్ క్రెడిటర్స్) సంప్రదింపులు జరిపేందుకు ఆర్.రామకృష్ణ గుప్తా అనే నిపుణుడికి బాధ్యతలు అప్పగించింది. 2017, అక్టోబర్ మొదలుకుని 2018, సెప్టెంబర్ వరకు 11 పర్యాయాలు రుణదాతలతో సంప్రదింపులు జరిపినా.. పునరుద్ధరణ అంశం కొలిక్కి రాలేదు. సహకార రంగంలో పరిశ్రమను పునరుద్ధరించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ట్రిబ్యునల్ ఆదేశించింది. అయితే ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఐబీసీ) నిబంధనల మేరకు 2018, సెప్టెంబర్ 19లోపు సమస్యను పరిష్కరించాల్సి ఉండగా.. 12 వారాల పాటు గడువు పొడిగించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది. మరోవైపు పరిశ్రమను కొనుగోలు చేసేందుకు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన కొన్ని సంస్థలు ఆసక్తి చూపాయి. అయితే పరిశ్రమ ఆస్తులు, అప్పులను పరిశీలించిన సంస్థలు చివరి నిమిషంలో వెనుకడుగు వేశాయి.

లిక్విడేషన్‌కు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు..

వరుస ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం నుంచి గడువులోగా పునరుద్ధరణ ప్రణాళిక అందకపోవడంతో పరిశ్రమ అమ్మకానికి (లిక్విడేషన్) అనుమతిస్తూ ఎన్‌సీఎల్‌టీ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. 12 వారాల గడువును ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ వినతిని ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రామకృష్ణ గుప్తాకు లిక్విడేటర్‌గా బాధ్యతలు అప్పగించింది. లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభానికి ముందు.. పునరుద్ధరణకు సంబంధించి కొనుగోలుకు ఆసక్తి ఉన్న సంస్థలతో సంప్రదింపులు జరపడంతో పాటు, ప్రభుత్వ స్పందన కోసం కొంత కాలం వేచి చూసే యోచనలో లిక్విడేటర్ ఉన్నట్లు సమాచారం. వివిధ సంస్థలకు రూ.360 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉండగా.. ఆస్తులు కూడా అంతే మొత్తంలో ఉన్నట్లు సమాచారం. లిక్విడేషన్‌కు ఎన్‌సీఎల్‌టీ అనుమతి ఇవ్వడంతో సంస్థపై ఆధారపడిన సుమారు 250 మంది ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: భద్రు మాలోత్

నిజాం చక్కెర కర్మాగారం లిక్విడేషన్ అనుమతికి సంబంధించి ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులు అధికారికంగా అందిన తర్వాత.. ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని చక్కెర శాఖ కమిషనర్ భద్రు మాలోత్ 'సాక్షి'కి వెల్లడించారు. రైతులు, ఉద్యోగులకు నష్టం జరగకుండా పరిశ్రమ పునరుద్ధరణ మార్గాలను అన్వేషిస్తామన్నారు. ఇదిలా ఉంటే ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు లేదా ఎన్‌సీఎల్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ప్రభుత్వం ఆశ్రయించే సూచనలు కనిపిస్తున్నాయి.

భూపంపిణీకి రియల్ గండం..!

- 2018-19లో ఒక్క ఎకరా కూడా కొనుగోలు చేయని ఎస్సీ కార్పొరేషన్
- 2019-20లోనూ కొనుగోలుకు భూమిని గుర్తించని యంత్రాంగం
- ఐదేళ్లలో దళితులకు పంపిణీ చేసింది కేవలం 13 వేల ఎకరాలే

సాక్షి, హైదరాబాద్: దళితులకు మూడెకరాల సాగు భూమిని పంపిణీ చేయాలనే లక్ష్యంతో తలపెట్టిన భూపంపిణీ పథకం సంకటంలో పడింది. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం జోరందుకోవడంతో ప్రభుత్వం నిర్దేశించిన ధరకు భూ లభ్యత క్లిష్టంగా మారింది. రాష్ట్రంలో 90 శాతం ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో నిర్దేశిత ధరకు సారవంతమైన భూమిని కొనుగోలు చేయడం అధికారులకు తలనొప్పిగా మారింది. భూపంపిణీ పథకం కింద సారవంతమైన భూమిని కొనుగోలు చేయాలనే నిబంధన ఉంది. అదే విధంగా ఆ భూమిలో భూగర్భ జలాల లభ్యత సంతృప్తికరంగా ఉండాలి. మట్టి నమూనాలు పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలి. అన్ని రకాల నిబంధనలున్న భూమిని గరిష్టంగా ఎకరాకు రూ.7 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిర్దేశించింది. కానీ ప్రస్తుతం ఈ ధరకు సారవంతమైన భూమి లభించడం అత్యంత కష్టంగా మారింది. దీంతో భూపంపిణీ పథకం కింద భూ కొనుగోలు పూర్తిగా నిలిచిపోయింది. 2018-19 వార్షిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ఒక్క ఎకరా భూమిని కూడా కొనుగోలు చేయలేదు. నిర్దేశిత ధరలో లభించకపోవడంతో చేసేదేంలేక యంత్రాంగం చేతులెత్తేసింది.

ఈ ఏడాది ఇదే పరిస్థితి...

2019-20 వార్షిక సంవత్సరంలో కూడా భూపంపిణీ పథకంలో పురోగతి లేదు. భూముల ధరలు అనుకూలంగా లేకపోవడంతో పథకాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలన్న అయోమయంలో యంత్రాంగం పడింది. భూపంపిణీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,190 ఎకరాలను 5,185 మందికి పంపిణీ చేశారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.564.16 కోట్లు ఖర్చు చేసింది. 2017-18లో భూముల ధరలు తక్కువగా ఉండటంతో అప్పట్లో ఎస్సీ కార్పొరేషన్ పలువురు రైతుల నుంచి భూముల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 360 ఎకరాలను కొనుగోలు చేసేందుకు అగ్రిమెంట్ సైతం చేసుకుంది. కానీ ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయలేదు. దీంతో రైతులంతా మూకుమ్మడిగా అగ్రిమెంట్లను రద్దు చేస్తూ భూమిని అమ్మలేమంటూ తేల్చేశారు. 2018-19లో కూడా 800 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు అగ్రిమెంట్లు చేసుకుంది. ఇందుకుగాను రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉండగా... నిధులు విడుదల కాకపోవడంతో ఆ ఒప్పందాలు కూడా రద్దు అయ్యాయి. ప్రస్తుతం భూముల ధరలు మరింత పెరిగాయి. 2019-20 వార్షికంలో 150 మంది రైతులకు భూమిని పంపిణీ చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పటికీ భూముల లభ్యత లేకపోవడంతో పంపిణీపై అయోమయం నెలకొంది.

రేపటి నుంచి చాయిస్ ఫిల్లింగ్

సాక్షి, హైదరాబాద్: ఐఐటీ, ఎన్‌ఐటీ, ట్రిపుల్‌ఐటీ, ఇతర జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో (జీఎఫ్‌టీఐ) ఉమ్మడి ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఈనెల 16 లేదా 19 నుంచి చాయిస్ ఫిల్లింగ్ అవకాశం కల్పించాలని జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) భావిస్తోంది. ఒకట్రెండు రోజుల్లో జోసా వెబ్‌సైట్ అందుబాటులోకి రానుంది.



చక్కెర అమ్మకాలకు అనుమతించాలి

- రైతుల బకాయి చెల్లింపుల కోసమైనా నిబంధనల్ని సడలించాలి
- కేంద్రాన్ని ఆదేశించిన హైకోర్టు
- పంచదార నిల్వలు పేరుకుపోయాయి - హైకోర్టుకు తెలిపిన కేంద్రం

సాక్షి, హైదరాబాద్: పంచదార నిల్వల అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనల కారణంగా చెరుకు రైతులకు సకాలంలో బకాయిలు చెల్లించలేకపోతున్నామని దాఖలైన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. బకాయిల చెల్లింపులకు అవసరమైన మేరకు పంచదార నిల్వలను విక్రయించేందుకు అనుమతించాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖను ఆదేశిస్తూ నోటీసు జారీ చేశారు. కేంద్రం పరిమితికి లోబడే పంచదార నిల్వలను విక్రయించాలని ఉత్తర్వులు జారీ చేయడంపై హైదరాబాద్‌కు చెందిన ట్రిడెంట్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీ రిట్ దాఖలు చేసింది. తమ వద్ద రెండు లక్షల క్వింటాళ్ల పంచదార నిల్వలున్నాయని, అయితే, నెలకు రెండు శాతమే విక్రయించాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధన వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని షుగర్ ఫ్యాక్టరీ తరపు న్యాయవాది చల్లా గుణరంజన్ వాదించారు. కేంద్రం ఆదేశాల వల్ల తమ వద్ద ఉన్న పంచదార నిల్వలో సగం కూడా ఒక ఏడాదిలో విక్రయించలేకపోయామన్నారు. ఫలితంగా రైతులకు సకాలంలో బకాయిలు చెల్లించలేకపోతున్నామని, రైతులు కూడా తీవ్రంగా నష్టపోతారని చెప్పారు.

చట్టానికి లోబడే నియంత్రణ చర్యలు

పంచదార నియంత్రణ విధానాన్ని కేంద్రం తరపున అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ కె.లక్ష్మణ్ వివరించారు. 2017-18లో దేశంలో 255 లక్షల మెట్రిక్ టన్నుల పంచదార ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటే 321 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందని, అంటే 75 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అదనంగా వచ్చిందని తెలిపారు. దాంతో మార్కెట్‌లో కిలో పంచదార ధర రూ.23లకు తగ్గిపోయిందని లక్ష్మణ్ వివరించారు. ఫలితంగా కేంద్రం 2018 జూన్‌లో పంచదారపై ఆ విధమైన నియంత్రణ ఆదేశాలు జారీ చేయాల్సి వచ్చిందని తెలిపారు. నిత్యవసర వస్తువుల చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కేంద్రానికి ఆ విధమైన ఉత్తర్వులు జారీచేసే అధికారం ఉందని, చట్టానికి లోబడే కేంద్రం పంచదార ఉత్పత్తి స్థాయిలోనే నియంత్రణ చేసిందని చెప్పారు. ఈ పరిణామాలన్నింటినీ షుగర్ ఫ్యాక్టరీలు గమనించి చెరుకు ఉత్పత్తి, పంచదార తయారీని తగ్గించుకునే దిశగా అడుగులు వేయాలని లక్ష్మణ్ సూచించారు. ఇప్పుడు పంచదార కిలో ధర రూ.31గా ఉందన్నారు. పిటిషనర్ కేంద్రం విధించిన నిబంధనల్ని రిట్‌లో సవాల్ చేయలేదని, పంచదార నిల్వలను నెలవారీ విక్రయించే పరిమితి విధించడాన్ని మాత్రమే సవాల్ చేశారని ఆయన వాదించారు. దేశవ్యాప్తంగా 504 చక్కెర కర్మాగారాలు ఉన్నాయని, వాటిలో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణల్లోని ఏడు ఫ్యాక్టరీలు ఆయా రాష్ట్రాల హైకోర్టుల్లో కేంద్ర నిర్ణయాన్ని సవాల్ చేశాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయం కాబట్టి ఈ కేసులన్నింటినీ సుప్రీంకోర్టుకు బదలాయించాలని కేంద్రం సుప్రీంకోర్టును కోరబోతోందని తెలిపారు. వాదనల అనంతరం న్యాయమూర్తి స్పందిస్తూ రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పంచదార నిల్వల అమ్మకాలపై నియంత్రణను సడలించాలని కేంద్రాన్ని ఆదేశించారు. కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం కావాలని కేంద్రం తరపున లక్ష్మణ్ కోరగా అందుకు న్యాయమూర్తి అనుమతించారు.

మూడేళ్లయినా ఎఫ్ఐఆర్ నమోదు చేయరా?

- కోర్టు ధిక్కార కేసులో సైబరాబాద్ పోలీసులపై హైకోర్టు ఆగ్రహం
- ఆ కేసు పరిస్థితి తెలియజేయాలంటూ న్యాయమూర్తి ఆదేశం

సాక్షి, హైదరాబాద్: ఒక వ్యక్తిని చిత్రహింసలకు గురి చేశారనే ఆరోపణలతో కూడిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం పట్ల సైబరాబాద్ పోలీసులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సివిల్ వివాదంలో జోక్యం చేసుకున్న పోలీసులు తనను చిత్రహింసలకు గురిచేశారని, కోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా వ్యవహరించారని పేర్కొంటూ రంగారెడ్డి జిల్లాకు చెందిన పి.రవీందర్‌రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని శుక్రవారం హైకోర్టు విచారించింది. ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు చేసి ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని సైబరాబాద్ పోలీసులను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. సివిల్ వివాదంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జోక్యం చేసుకున్నారని పేర్కొంటూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పిటిషనర్ గతంలోనే హైకోర్టు నుంచి ఉత్తర్వులు పొందినా పోలీసులు మూడేళ్లకు పైగా అమలు చేయకపోవడంతో అప్పటి, ప్రస్తుత సైబరాబాద్ పోలీస్ కమిషనర్లపై కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. లలితాకుమారి-ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య జరిగిన కేసులో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను పోలీసులు అమలు చేయాలని 2015 నవంబర్ 7న హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్ని సైబరాబాద్ పోలీసులు బేఖాతరు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది వి.రఘునాథ్ వాదించారు. హైకోర్టు ఉత్తర్వులున్నా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని, ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశాలివ్వాలని కోరారు. 'గుర్తించదగ్గ నేరారోపణలున్న ఫిర్యాదులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నాయి. ఇలాంటి ఫిర్యాదులపై దర్యాప్తు కూడా అవసరం లేదు. ఈ కేసులో మూడేళ్లు దాటినా ఇప్పటివరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదో, పోలీసుల వైఖరి ఏంటో తెలియడం లేదు. ఈ నెల 21న జరిగే విచారణ సమయంలో కేసు పరిస్థితి ఏమిటో తెలియజేయాలి..'అని హైకోర్టు న్యాయమూర్తి సైబరాబాద్ కమిషనరేట్‌ను ఆదేశించారు.

'నిజాం'ను ప్రైవేటీకరించడమే బాబు చేసిన తప్పు

- త్వరలోనే పసుపు బోర్డు ఏర్పాటు
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

సాక్షి, హైదరాబాద్: నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడం చంద్రబాబు చేసిన తప్పని, దాని ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం తర్వాత కాంగ్రెస్ పార్టీ కూడా షుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధిని అడ్డుకుందని మండిపడ్డారు. దేశంలోనే అత్యంత అవినీతి పరుడైన సీఎం అంటే కేసీఆర్ అని అరవింద్ ఆరోపించారు. లాభాల్లో ఉన్న ఫ్యాక్టరీ నుంచి టీడీపీ, కాంగ్రెస్ సంపాదిస్తే, టీఆర్ఎస్ మాత్రం నష్టాల్లో ఉన్న ఫ్యాక్టరీని కూడా వదల్లేదని ఎద్దేవా చేశారు. యాజమాన్యం లెక్కలు అడిగితే, అన్ని నోటి లెక్కలు చెప్పి తప్పుదోవ పట్టించారన్నారు. మోదీ వచ్చాక చెరుకు రైతుకు మద్దతు ధర ఇస్తున్నారని తెలిపారు. పాకిస్తాన్ టెర్రరిస్టుల హబ్ అని అయితే టీడీపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు టెర్రరిస్టుల కంటే ప్రమాదకరమని హెచ్చరించారు. రైతులకు అండగా నిలబడడానికి పెట్టుబడి దారులను ఆహ్వానిస్తున్నామని, త్వరలోనే పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీనిచ్చారు.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
15-6-2019

తల్లికి జరిగిన అన్యాయానికి చలించి పోయిన ఒక పసిబిడ్డ.. టాయ్‌లెట్ కట్టించమని ప్రధానమంత్రిని వేడుకున్న నున్నితమైన కథాంశం!

అవమానపడాల్సింది అమ్మ కాదు

నలుగురు చులకన చేశారు..
ఓ దుర్మార్గుడు తప్ప చేశాడు..
అవకాశం 'సిస్టమ్' ఇచ్చింది..
సిగ్గుపడాల్సింది సమాజం.. రక్షణ కట్టాల్సింది పరిరక్షకులే!
ఇదీ ఓ కొడుకు రిక్వెస్ట్.. "ప్రియమైన ప్రధానమంత్రిగారూ..
అవమాన పడాల్సింది మా అమ్మ కాదు.. టాయ్‌లెట్ ఇవ్వాల్సింది మీరు.."

మన దేశంలో దాదాపు 30 లక్షల మంది మహిళలకు మరుగుదొడ్ల వసతి లేదు.

న్యూ ఢిల్లీ.. ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్..

''ఎవరు మీరు?''

''నా పేరు కన్హయ్య..''

''నా పేరు రింగ్‌టోన్''

''ఆ..'' ఎవరు మీరు అని అడిగిన వ్యక్తి మొహంలో ఆశ్చర్యం!

అదేమీ పట్టించుకోకుండా రింగ్‌టోన్ పక్కనున్న పిల్లోడు చెప్పాడు తన పేరును ''నిరాలా'' అని.

''ఇక్కడ మీకేం పని?'' అదే ఆశ్చర్యంతో ఆ వ్యక్తి.

''ప్రైమ్‌మినిస్టర్ సర్‌ని కలవాలి'' కన్హయ్య.

''ఎందుకు?''

''ఈ లెటర్ ఇవ్వాలి'' ఓ కాగితం అతని చేతిలో పెడుతూ కన్హయ్య.

''మీరు ప్రైమ్‌మినిస్టరా?'' అడిగాడు నిరాలా.. అతణ్ణి.

కాదన్నట్టుగా అడ్డంగా తలూపాడు అతను.

''అయితే ఇది ప్రైమ్‌మినిస్టర్‌కే ఇవ్వాలి'' టక్కున అతని చేతిలోంచి ఆ ఉత్తరం లాక్కున్నాడు నిరాలా.

అతను నవ్వుతూ.. ''చూడండి... ఏదైనా సిస్టమ్ ప్రకారం వెళ్లాలి'' అంటాడు.

''ఎక్కడ దొరుకుతాడు?'' నిరాలా.

''ఎవరు?''

''అతనే.. మిస్టర్ సిస్టమ్''చాలా కాన్ఫిడెంట్‌గా నిరాలా.

ఆ అమాయకత్వానికి ఏం జవాబు చెప్పాలో తెలియదు అతనికి. ఆ ఉత్తరం తీసుకొని అది ప్రైమ్‌మినిస్టర్‌కు అందేలా చూస్తానని భరోసా ఇస్తాడు ఆ పిల్లలకు.

''మా పని అయిపోతుందా?'' ఆత్రంగా కన్హయ్య.

''ప్రైమ్‌మినిస్టర్‌కు మీదొక్కటే సమస్య కాదుకదా.... అలాంటివి బోలెడు ఉంటాయి. అన్నీ చూడాలి.. చూస్తారు''అని సర్దిచెప్పి పంపించేస్తాడు ఆ పిల్లలను.

''మేరే ప్యారే ప్రైమ్‌మినిస్టర్'' లోనిది ఆ సన్నివేశం. ముంబై స్లమ్స్‌లోని టాయ్‌లెట్ల సమస్య మీద తీసిన సినిమా. వినగానే 'టాయ్‌లెట్ ఏక్ ప్రేమ్ కథా', 'హల్కా' మూవీస్ గుర్తొస్తాయి. చూస్తే మాత్రం వాటికి డిఫరెంట్ ఈ సినిమా అని అనిపిస్తుంది. స్లమ్స్‌లోని మహిళల భద్రత, రక్షణలేమిని ఫోకస్ చేసింది. విడుదలైన విషయం తెలిసేలోపే రీల్ చుట్టేశాయి థియేటర్లు. కాని నెట్‌ఫ్లిక్స్‌లో ఉంది. చూడొచ్చు.

కథలోకి వద్దాం...

ఎనిమిదేళ్ల పిల్లాడు కన్హయ్య. తల్లి సర్‌గమ్‌తో కలిసి ఉంటూంటాడు.. ముంబైలోని ఒక స్లమ్‌లో. పదహారేళ్లకు ప్రేమలో పడి.. ప్రేమించిన వాడిని నమ్మి.. ముంబై వచ్చేస్తుంది సర్‌గమ్. ఆమె గర్భవతి కాగానే అతను అడ్రస్ చెప్పకుండా వెళ్లిపోతాడు. మోసపోయానని అర్థమైన సర్‌గమ్ ముంబైలోనే ఉండిపోతుంది. కొడుకును కంటుంది. బట్టలు కుడుతూ.. ఎంబ్రాయిడరీ చేస్తూ కొడుకును పెంచుకుంటూంటుంది.

కన్హయ్య కూడా సర్కారీ బడిలో చదువుతూ.. ఆ స్లమ్‌కి దగ్గర్లోని ఫుట్‌పాత్ మీద న్యూస్ పేపర్స్ స్టాల్ పెట్టుకున్న పప్పూ దగ్గర పనిచేస్తూంటాడు. స్లమ్స్ వాళ్ల ఆరోగ్యం మీద పనిచేసే ఈవా అనే స్వచ్ఛంద సేవా కార్యకర్తకు సాయం చేస్తుంటాడు. కన్హయ్యతో పాటు ఆ పిల్లగ్యాంగ్‌లో రింగ్‌టోన్, నిరాలా, మంగళా ఉంటారు. ఈ ముగ్గురు అబ్బాయిల కంటే మంగళ కొంచెం పెద్దది. నలుగురూ కలిసి బాల్యాన్ని ఆస్వాదిస్తుంటారు. అల్లరి చేస్తారు.. తమ భవిష్యత్ గురించి కలలు కంటూంటారు.

బాగుంది.. మరి ప్రైమ్ మినిస్టర్ ఎందుకొచ్చాడు వీళ్ల జీవితాల్లోకి?

ఆ బస్తీలోని చాలామంది మగాళ్ల కళ్లు ఒంటరి తల్లి అయిన సర్‌గమ్ మీదే. భార్యలేని సాయినాథ్ (మంగళ తండ్రి) కూడా సర్‌గమ్‌ను చూస్తూంటాడు.. అవకాశం ఎప్పుడొస్తుందా అని. అతను ఆ బస్తీలో కంప్యూటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తూ థియేటర్ లాంటిది నడిపిస్తూంటాడు. చూపులతోనే బెదిరిస్తూ జాగ్రత్త పడ్తూంటుంది సర్‌గమ్. అయితే ఆ స్లమ్‌లో పర్సనల్ టాయ్‌లెట్ల మాట స్వచ్ఛభారత్ ఎరుగు.. కనీసం పబ్లిక్ టాయ్‌లెట్లూ ఉండవు. వాటర్ బాటిల్ పట్టుకొని బయటకు వెళ్లే అవస్థే అందరిదీ. సర్‌గమ్ కూడా ఏ అర్ధరాత్రో.. తెల్లవారు జాము నాలుగింటికో లేచి బహిర్భూమికి వెళ్తూంటుంది. అలా వెళ్లిన ఒకరాత్రి ఆమె మీద లైంగికదాడి జరుగుతుంది. ముందు మంగళ తండ్రి సాయినాథ్ ఆమె చేయి పట్టి లాగడానికి ప్రయత్నిస్తూంటే అతని చెంప పగలగొడ్తుంది. తప్పించుకొని ముందుకు వెళ్తూన్న క్రమంలో బస్తీ శివారులోని పోలీసు ఎదురు పడ్తాడు. భయపడుతూ.. బాధపడుతూ జరిగింది చెప్తుంది సర్‌గమ్. 'రిపోర్ట్ ఇవ్వు... మరి దా..' అని అదోరకంగా అంటూ ఆమె చేయిపట్టుకొని స్టేషన్‌కు లాక్కెళ్లబోతాడు. ప్రమాదం గ్రహించిన సర్‌గమ్ ''రిపోర్ట్ ఇవ్వను సర్.. మా బస్తీలో అతనే.. బెదిరిస్తే సరిపోతుంది'' అంటూ రిక్వెస్ట్ చేస్తుంది. అయినా వినకుండా ఆమెను బలవంతం చేస్తాడు. ఆ అవమానంతోనే తెల్లవారి బస్తీకి చేరుకుంటుంది. అందరూ గుమిగూడి సర్‌గమ్‌కు జరిగిన అన్యాయాన్ని విచారిస్తూంటారు. సాయినాథ్‌ను తిడ్తూంటారు. అతను ఇబ్బంది పెట్టాడు తప్ప ఏమీ చేయలేదని సర్‌గమ్‌కు తెలుస్తుంది కాని అసలు విషయాన్ని బయటపెడితే ఇన్‌స్పెక్టర్ బతకనివ్వడనే భయంతో నోరు విప్పదు. సాయినాథ్ కూడా తాను ఆ తప్పు చేయకపోయినా ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకుంటాడు. ''నా వల్ల తప్పు జరిగింది కాబట్టి సర్‌గమ్‌ను పెళ్లి చేసుకుంటా' అంటాడు. ఛీత్కారంగా చూసి ఇంటికి వెళ్లబోతుంటే అక్కడ నిలబడి ఈ పంచాయతీ అంతా చూస్తున్న, వింటున్న కొడుకు కనపడతాడు సర్‌గమ్‌కు. తల్లికి జరిగిన అన్యాయం.. దానికి కారణమూ అర్థమవుతుంది కన్హయ్యకు.

మరుసటి రోజు...

వాళ్లుంటున్న ఇంటి కొండ మీద.. పై అంచుకి కొన్ని వెదురు బొంగులు మోసుకెళ్తాడు కన్హయ్య. అక్కడ ఓ గుంత తవ్వి.. దాని మీద రెండు బండలు వేసి.. చుట్టూ కొన్ని వెదురు బొంగులు పాతి.. మళ్లీ వాటి చుట్టూ వాళ్లమ్మ పాత చీరను కట్టి టాయ్‌లెట్‌ను ఏర్పాటు చేస్తాడు. వాళ్లమ్మను తీసుకెళ్లి.. ఆ టాయ్‌లెట్‌ను చూపిస్తూ.. ''అమ్మా .. ఇది నీ కోసమే. ఇప్పటి నుంచి చీకట్లో నువ్వు బయటకు వెళ్లొద్దు. దర్జాగా ఇక్కడికే రా.. నిన్ను ఎవరూ ఏమీ అనరు'' అంటాడు. విన్న అమ్మ కళ్లల్లో నీళ్లు. కొడుకును దగ్గరకు తీసుకొని ఏడుస్తుంది. తమ బతుకుల మీద జాలి పడ్తుంది. అయితే ఆ టాయ్‌లెట్‌ను వాళ్లమ్మ ఉపయోగించుకునేలోపే బస్తీలో వాళ్లంతా వాడి కంగాళీ చేసేస్తారు. ఊసురోమంటాడు కన్హయ్య. ''ఇలా కాదు.. గవర్నమెంట్‌ను అడగాలి టాయ్‌లెట్ కట్టమని'' అని ఎవరో సలహా ఇస్తే.. ముంబై మున్సిపాలిటీ సిబ్బందినీ అడుగుతారు ఈ పిల్లగ్యాంగ్. '' స్వచ్ఛభారత్ స్కీమ్‌లో మీ బస్తీ లేదు కాబట్టి టాయ్‌లెట్ కట్టలేం'' అని చెప్తారు వాళ్లు. తమ తక్షణ కర్తవ్యం ఏంటని అడుగుతాడు కన్హయ్య. ప్రైమ్‌మినిస్టర్‌కు దరఖాస్తు చేసుకోవడమే అని నిర్దేశిస్తారు.

మేరే ప్యారే ప్రైమ్‌మినిస్టర్ జీ..

''ప్రియమైన ప్రధానమంత్రి గారికి.. నా పేరు కన్హయ్య. మీరు నన్ను ప్రేమగా కన్నూ అని పిలవొచ్చు. మా బస్తీలో టాయ్‌లెట్ లేకపోవడం వల్ల మా అమ్మ రోజూ చీకట్లో బయటకు వెళ్లేది. ఒకరోజు ఆమెను రేప్ చేశారు. మా అమ్మకు జరిగినట్టుగా మా బస్తీలో ఇంకెవరికీ జరక్కూడదు. అందుకే మీరు మా బస్తీలో టాయ్‌లెట్లు కట్టించాలి. మా అమ్మకు జరిగినట్టు మీ అమ్మకు జరిగితే మీకు నా బాధ అర్థమయ్యేది. అయినా అర్థం చేసుకొని మా బస్తీలో టాయ్‌లెట్లు కట్టించండి.. ప్లీజ్.. ఇట్లు మీ కన్నూ'' అంటూ ఉత్తరం రాస్తాడు. ఆ లేఖను పట్టుకొని ఇంట్లో చెప్పకుండా మంగళ సూచన మేరకు కన్హయ్య, రింగ్‌టోన్, నిరాలా ఢిల్లీ వెళ్తారు. ప్రధానమంత్రి ఆఫీస్‌లో ఉత్తరం అందజేస్తారు. ప్రధాన మంత్రి ఆఫీస్‌లో వీళ్లతో మాట్లాడి, ఉత్తరం తీసుకున్న ఆఫీసర్ (అతుల్ కులకర్ణి)కి ఒకసారి ఫోన్ కూడా చేస్తాడు కన్హయ్య. మొత్తానికి ఆ అబ్బాయి కృషి ఫలించి ఆ బస్తీలో నాలుగు టాయ్‌లెట్లు వెలుస్తాయి. కన్హయ్య చేతే ప్రారంభోత్సవం చేయిస్తారు. కన్హయ్య ఆనందానికి అవధులుండవు. వాళ్లమ్మకు భద్రత దొరికిందనే భరోసా.. ఇంక ఎవరి అమ్మలు.. అక్కలు.. చెల్లెళ్లకు ఏం కాదనే నమ్మకం ఆ పసికళ్లల్లో!

ఈ సినిమాకు రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రా దర్శకత్వం వహించారు. సర్‌గమ్‌గా అంజలీ పాటిల్, కన్హయ్యాగా ఓం కనోజియా నటించారు.

– సరస్వతి రమ

లైంగికదాడుల్లో యాభై శాతం.. స్త్రీలు బహిర్భూమికి వెళ్లినప్పుడు జరుగుతున్నవే.

ఈ దాడులకు బలైనవాళ్లలో పదేళ్ల చిన్నారులూ ఉన్నారు.



వారిలో ప్రవేశించిన శివతేజం



శివగురుడు చేతిలో పాత్రతో ఇంటికి వచ్చాడు. ఎదురు వచ్చిన ఆర్యాంబ చేతిలో పెట్టాడు.

''మధుపర్కం అంటారేం కొత్తల్లుడిలాగా... దీన్నిండా నెయ్యి కనిపిస్తుంటే?! ఆహా.. సందేహమేముంది? ఇది శివపురం దక్షిణామూర్తి ప్రసాదం'' కళ్లకద్దుకుని ఆర్యాంబ మగడు ఇచ్చిన భుక్తశేష ప్రసాదాన్ని స్వీకరించింది.

శివతేజం వారిలో ప్రవేశించింది.

ఆ తర్వాత ఏమైంది..? వారిలో ప్రవేశించిన శివతేజం ఎలా ప్రభవించింది..?

చదవండి రేపటి 'ఫన్‌డే'లోని కొత్త సీరియల్ 'శంకర విజయం'– ఆదిశంకరుల జీవితచరిత్ర

రేపటి 'ఫన్‌డే'లో..!

ఖర్జూరం తిన్నందుకు ఎందుకలా కుమిలిపోయాడు?

నాకు అత్యంత ప్రీతిపాత్రుడైన తాతయ్య మీద కూడా ఒక ఏహ్యభావం ఏర్పడింది. తాతయ్య ఇంత నిర్దయగా ఎలా ఉండగలుగుతున్నాడు?

మసూద్ ఖర్జూరాన్ని తిని నేను కూడా ఈ దోపిడీలో పాలు పంచుకున్నానా?

నాలో ఒక అపరాధ భావం ఏర్పడింది.

ఇంతకీ ఆ మనవడికి తన తాతయ్య మీద ఎందుకంత ఏహ్యభావం ఏర్పడింది..? మసూద్ ఖర్జూరాన్ని తిన్నందుకు ఎందుకు అంతలా అపరాధ భావంతో కుమిలిపోయాడు..?

రేపటి 'ఫన్‌డే'లోని 'కథాప్రపంచం' శీర్షికలోని 'పిడికెడు ఖర్జూరం' కథ...

ఇంకా రేపటి 'ఫన్‌డే'లో 'త్రిశంకుపురానికి దారేది?'.. 'కిర్ర్.ర్..!' శీర్షికలో.. 'ఈవారం కథ'గా 'చేయూత'.. ఇవే కాకుండా ఎన్నో, మరెన్నెన్నో..!



చెట్టు నీడ

స్వర్గ సాధనం

ఒక ఊరిలో ఒక వ్యక్తి ఉండేవాడు. చాలా మంచి వాడు. అతను చనిపోయాడు. బంధుమిత్రులు అందరూ వచ్చారు. అంతిమ సంస్కార ఏర్పాట్లన్నీ జరిగి పొయ్యాయి. జనాజా ఎత్తుకొని వెళుతున్నారు. అంతలో ఒక వ్యక్తి పరుగుపరుగున వచ్చి జనాజా పట్టుకొని ఆపేశాడు. ఈ మరణించిన వ్యక్తి నాకు పదిలక్షలు బాకీ ఉన్నాడు. ఇతని వారసులెవరైనా నా బాకీ చెల్లించి జనాజాను ముందుకు తీసుకువెళ్ళండి. లేకపోతే జనాజాను కదలనివ్వను. అన్నాడు. అప్పుడు కొడుకులు ''మా నాన్న ఎప్పుడూ మాకీవిషయం చెప్పలేదు. అలాంటి వీలునామా కూడా ఏమీ రాయలేదు. మేమెలా అప్పు చెల్లించగలం? మా వల్లకాదు'' అన్నారు. మృతుని సోదరులు కూడా, ఏదైనా చేస్తే కొడుకులే చేయాలి గాని మేమేం చేయగలం.. అన్నారు. అలా తర్జన భర్జనలతో చాలాసేపు గడిచి పోయింది. ఈ విషయం ఇంట్లో ఆడవాళ్ళకు కూడా తెలిసిపోయింది. అప్పుడు, మృతుని కూతురు, తనవద్ద ఉన్న బంగారు నగలు, కొంతపైకం ఆ వ్యక్తి వద్దకు పంపించింది. ''ఈ నగలు, పైకం తీసుకొని మా నాన్నగారి జనాజాను విడిచిపెట్టండి. మిగతా పైకం కూడా సాధ్యమైనంత త్వరలో ఇచ్చే ప్రయత్నం చేస్తాను. దయచేసి నాన్నగారి జనాజాను ఆపకండి'' అని అభ్యర్థించింది. ఆ వ్యక్తి పైకాన్ని చేతిలో పట్టుకొని, ''మిత్రులారా..! మీకు కలిగించిన అసౌకర్యానికి నన్ను మన్నించండి. విషయం ఏమిటంటే, మృతుడు నాకు బాకీ లేడు. నేనే ఆయనకు పదిలక్షలు బాకీ ఉన్నాను. మృతుని వారసులెవరూ నాకు ప్రత్యక్షంగా తెలియని కారణంగా ఈ ఉపాయం ఆలోచించాను. మృతుని కూతురే ఆయన ఏకైక వారసురాలని ఇప్పుడు తెలిసిపోయింది. ఇదిగో నేనాయనకు బాకీ ఉన్న పదిలక్షల నగదును మృతుని వారసురాలైన ఆయన కుమార్తెకు అందజేస్తున్నాను'' అన్నాడు. ఈ మాటలకు మృతుని కొడుకులు సిగ్గుతో తలదించుకున్నారు. వారితోపాటు మృతుని అన్నదమ్ములు కూడా..!

ఇస్లాంలో ఆడపిల్ల పుట్టుక శుభసూచికం. తల్లిదండ్రులపట్ల అబ్బాయిలకంటే అమ్మాయిలే ఎక్కువ ప్రేమ కలిగి ఉంటారు. ఆడపిల్లలు కలిగిన వారు, వారిని మగపిల్లలకంటే తక్కువగా చూడకుండా, వారికి చక్కని విద్యాబుద్ధులు నేర్పించి, యుక్తవయసు వచ్చిన తరువాత వివాహం చేసిన వారికి ముహమ్మద్ ప్రవక్త(స)స్వర్గశుభవార్తను వినిపించారు.

– జునైద్



సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
15-6-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?

నేడు శ్రీశ్రీ వర్ధంతి

పల్లవి :
చీకటిలో కారు చీకటిలో
కాలమనే కడలిలో
శోకమనే పడవలో
ఏ దరికో... ఏ దెసకో... ॥చీకటిలో॥

చరణం : 1
మనసున పెంచిన మమతలు పోయె
మమతలు పంచిన మనిషే పోయె ॥మనసున॥

మనిషే లేని మౌనంలోన
మనుగడ చీకటి మయమైపోయె
లేరెవరూ... నీకెవరూ... ॥చీకటిలో॥

చరణం : 2
జాలరి వలలో చేపవు నీవే
గానుగ మరలో చెరకువు నీవే ॥జాలరి॥

జాలే లేని లోకంలోన
దారే లేని మనిషివి నీవే
లేరెవరూ... నీకెవరూ... ॥చీకటిలో॥

చిత్రం : మనుషులు మారాలి (1969)
రచన : శ్రీశ్రీ
సంగీతం : కె.వి.మహదేవన్
గానం : ఘంటసాల

కట్‌చేయ్...దాచేయ్...

కాసుకో సుడోకు

	6					3		2
9		8		1		4		
2	4						1	
3		7	6	4		2	8	9
5				2				4
4	8	2		7	9	6		5
	7						4	3
1		5		3		7		6
8		4					2	

నిబంధనలు:
ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా).
ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి.
ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

1	4	6	8	5	9	3	7	2
7	2	8	6	3	4	1	5	9
9	5	3	7	2	1	6	4	8
2	6	4	5	1	8	7	9	3
8	3	1	9	4	7	2	6	5
5	7	9	3	8	2	4	1	6
6	8	2	4	7	5	9	3	1
3	9	5	1	6	8	5	2	7
4	1	7	2	9	3	8	6	4

నిర్వహణ నైజయంతి

రాశి ఫలాలు
(సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా? నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా? మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (జూన్ 15 నుంచి 21 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

నీ కోసమే నాన్నా

ఇంట్లో అమ్మ చేసే కష్టం అమ్మ చేస్తే... ఆఫీసులో నాన్న చేసే కష్టం నాన్న చేస్తాడు.
అమ్మ గోరు ముద్దలు తినిపిస్తే... నాన్న స్కూటర్ మీద షికారు తీసుకెళ్తాడు.
నాన్న ఉంటే ధైర్యం.. నాన్న ఉంటే సంబరం... నాన్న ఎత్తుకొని ఆకాశానికెగరేస్తే పులకింత...
నాన్న వీపున కూర్చోబెట్టుకుని తిప్పితే ఏనుగెక్కిన ఆనందం...
సంవత్సరమంతా నాన్న మనకోసం ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు.
రేపు 'ఫాదర్స్ డే'.
అమ్మతో కలిసి ఇవి చేయండి.
నాన్నకు తినిపించి
ఒక ముద్దు పెట్టండి.

రేపు ఫాదర్స్ డే

గులాబ్ జామూన్ డిజర్ట్

కావలసినవి: చిన్న గులాబ్ జామూన్లు - 12; పెరుగు - 2 కప్పులు; క్రీమ్ - అర కప్పు; కుంకుమ పువ్వు - నాలుగైదు రేకలు; పాలు - 3 టేబుల్ స్పూన్లు; నీళ్లు - 3 టేబుల్ స్పూన్లు; తేనె - ఒక టీ స్పూను; పిస్తా తరుగు - పావు కప్పు.

తయారీ: ● ఆరు గులాబ్ జామూన్లను సన్నగా ముక్కలు చేయాలి ● మిగిలిన ఆరు గులాబ్ జామూన్లను కొద్దిగా పెద్దముక్కలు చేసి పక్కన ఉంచాలి ● పెద్ద పాత్రలో పాలు పోసి స్టా మీద ఉంచి మరిగించాలి ● నీళ్లు, కుంకుమ పువ్వు జత చేసి మరిగించాలి ● పాల మిశ్రమాన్ని బాగా కలిపి దింపేయాలి ● పాల మిశ్రమం చల్లారుతుండగా, తేనె జత చేసి బాగా కలియబెట్టాలి ● ఒక గ్లాసులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు మిశ్రమం వేసి, నాలుగు సన్నటి గులాబ్ జామూన్ ముక్కలు ఉంచి ఆ పైన ఒక టేబుల్ స్పూను పెరుగు మిశ్రమం వేయాలి ● అర టీ స్పూను కుంకుమ పువ్వు మిశ్రమం, ఆ పైన మరో టేబుల్ స్పూను పెరుగు మిశ్రమం వేయాలి ● ఆ విధంగా నాలుగైదు లేయర్లుగా వేయాలి ● పెద్ద గులాబ్‌జామూన్ ముక్కలు, పిస్తా తరుగుతో అలంకరించి ఫ్రిజ్‌లో గంట సేపు ఉంచాక, బయటకు తీసి చల్లగా అందించాలి.

అలెబెలె

కావలసినవి: మైదా పిండి - ఒక కప్పు; బేకింగ్ పౌడర్ - పావు టీ స్పూను; ఉప్పు - చిటికెడు; కోడి గుడ్డు - 1 (సొనలను ఒక పాత్రలోకి తీసి బాగా గిలకొట్టాలి); కరిగించిన బటర్ - 2 టేబుల్ స్పూన్లు; కొబ్బరి పాలు - ఒక కప్పు; వెనిలా ఎసెన్స్ - నాలుగు చుక్కలు; మిఠాయి రంగు - రెండుచుక్కలు; నూనె - తగినంత.

ఫిల్లింగ్ కోసం: కొబ్బరి ఫ్లేక్స్ - ఒక కప్పు బెల్లం తురుము - ఒక కప్పు.

తయారీ: ● ఒక పాత్రలోకి మైదా పిండి, బేకింగ్ పౌడర్, ఉప్పు వేసి కలపాలి ● కోడి గుడ్డు సొన, కరిగించిన బటర్, కొబ్బరి పాలు, వెనిలా ఎసెన్స్ జతచేసి మరోమారు కలియబెట్టాలి ● పూర్తిగా అన్నీ బాగా కలిసేవరకు కలియబెట్టాలి ● ఈ మిశ్రమాన్ని మూడు భాగాలుగా చేసి మూడు పాత్రలలోకి తీసుకోవాలి ● ఒక పాత్రలో ఆకుపచ్చ రంగు, ఒక పాత్రలో గులాబి రంగు జత చేసి కలపాలి ● ఒక పాత్రలో బెల్లం తురుము, వేయించిన కొబ్బరి ముక్కలు వేసి కలపాలి ● స్టా మీద బాణలి ఉంచి వేడయ్యాక, తెలుపు రంగులోనే ఉంచిన మైదా పిండి మిశ్రమాన్ని ఒక గరిటెడు వేయాలి ● మూత పెట్టి రెండు నిమిషాలు అలాగే ఉంచాలి ● మూత తీసి తయారైన పాన్‌కేక్‌ను ఒక ప్లేట్‌లోకి తీసుకోవాలి ● ఈ విధంగా అన్ని రంగుల పిండితోను తయారు చేసుకుని పక్కన ఉంచాలి ● ఒక్కో దానిలోకి బెల్లం తురుము మిశ్రమం ఒక్కో స్పూను ఉంచి రోల్ చేయాలి ● చల్లగా అందించాలి.

సపోటా హల్వా

కావలసినవి: సపోటాలు - 6; నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు; పాలు - ఒక కప్పు; పంచదార - 5 టేబుల్ స్పూన్లు; జీడి పప్పులు - 10; ఏలకుల పొడి - అర టీ స్పూను.

తయారీ: ● సపోటాలను శుభ్రంగా కడిగి, తొక్క తీసి, గింజలను వేరు చేయాలి ● సపోటా గుజ్జును ఒక పాత్రలో వేసి స్పూనుతో మెత్తగా చేయాలి ● స్టా మీద బాణలిలో నెయ్యి వేసి కరిగాక, జీడి పప్పులు వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి తీసి పక్కన ఉంచాలి ● అదే బాణలిలో సపోటా గుజ్జు వేసి రెండు నిమిషాలు ఉడికించాలి ● పాల జత చేసి బాగా కలియబెట్టి సన్నటిమంట మీద ఉడికించాలి (ఒకవేళ పాలు విరిగినా పరవాలేదు, సపోటా వల్ల హల్వా చక్కగానే వస్తుంది) ● పంచదార జత చేసి కలపాలి ● మిగిలిన నెయ్యి వేసి బాగా ఉడికించాలి ● వేయించిన జీడిపప్పులతో అలంకరించి, చల్లగా అందించాలి.

మ్యాంగో కోకోనట్ లడ్డూ

కావలసినవి: పచ్చి కొబ్బరి తురుము - రెండున్నర కప్పులు ; మామిడి పండు - 1 (పెద్దది); తియ్యటి కండెన్స్‌డ్ మిల్క్ - 250 గ్రా.; ఏలకుల పొడి - పావు టీ స్పూను

తయారీ: ● మామిడి పండు తొక్క తీసేసి, టెంక వేరు చేసి, పండును ముక్కలు చేసి, మిక్సీలో వేసి మెత్తగా గుజ్జులా చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి ● కండెన్స్‌డ్ మిల్క్, మామిడి పండు గుజ్జు, పచ్చి కొబ్బరి తురుము జత చేసి బాగా కలిపి, స్టా మీద ఉంచి ఆపకుండా కలుపుతుండాలి ● ఉడకటం ప్రారంభం కాగానే మంట బాగా తగ్గించి మరో ఐదు నిమిషాలు ఉడికించి, దింపి, చల్లారాక ఏలకుల పొడి జతచేయాలి ● మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుంటూ లడ్డూ మాదిరిగా చేసి, పచ్చి కొబ్బరి తురుములో రోల్ చేయాలి ● ఈ విధంగా లడ్డూలన్నీ తయారుచేసుకుని, గాలి చొరని డబ్బాలో నిల్వ చేయాలి.

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

రాత్రి మనం నిద్రపోయాక అకస్మాత్తుగా పెద్ద వర్షం వచ్చిందనుకుందాం! తెల్లారి లేచి చూసేసరికి దొడ్లో ఉన్న నూతిలో నీటిమట్టం, దూరంగా కనిపించే చెరువు నీటిమట్టం అలా ఆశ్చర్యంగా పెరిగి ఎలా కనిపిస్తుందో అలాగే, మీరు ఊహించకుండానే ఎప్పుడో దాచుకున్న ధనం లేదా షేర్లు లేదా పాత బాకీ వసూలై అకస్మాత్తుగా ధనం చేతికొచ్చే అవకాశముంది ఈ వారంలో!

రాత్రిపూట దెయ్యాల కథల్ని వింటూ నిద్రలోకి జారిపోతే ఆ రాత్రివేళ కనిపించే ప్రతినీడా దెయ్యంలాగే ఉన్నట్టూ అది నడుస్తున్నట్టూ అక్కడే గోడమీద ఆడుతున్నట్టూ ఎలా అనిపిస్తుందో అలా మీ చక్కనైన ఆరోగ్యం గురించి కనిపించిన వారినల్లా వివరించి వివరించి అడిగినట్లయితే- ఎవరికి తోచిన సలహాలూ సూచనలూ మందుల పేర్లు, వైద్యుల వివరాలు... ఇలా మొత్తాన్ని చెప్పేస్తూ మీకు మనశ్శాంతి లేకుండా చేసేస్తారు.

నిజానికి మీ ఆరోగ్యం నిలకడగానే ఉంది. అనారోగ్య శంక అనేది ఆరోగ్యం బాగానే ఉందనే విషయాన్ని ఆలోచించనీయకుండా చేసేస్తోంది. గమనించుకోండి. మీరు ఎప్పటిలాగే భద్రతని పాటిస్తే అనారోగ్యం రాదు- పెరగదు.

శుభకార్యాలున్నాయనీ, ప్రయత్నాల్లో ఉన్నామనీ ఎవరో అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉంటే చూసి పోదామని వచ్చామనీ... ఇలా ఈ వారమంతా ఆప్త- బంధు- మిత్రుల రాకపోకలు ఉండే అవకాశముంది.

మీ దంపతిలో చిన్న పొరపచ్చాలు గనుక ఉంటే బయటపడకండి. భోజన ఫలహారాలకి కావలసిన వస్తుసామగ్రిని ముందే తెచ్చి పడేసుకోండి. లేనిపక్షంలో చులకన అయిపోగలరు.

లౌకిక పరిహారం: ఆరోగ్యం గురించి లేనిపోని ఆందోళన పడకండి.
అలౌకిక పరిహారం: ఆదిత్య హృదయ స్తోత్ర పఠనం అవశ్య పఠనీయం.

మిథునం
(మే 21 - జూన్ 20)

దురదృష్టవశాత్తూ ఏవైనా చిన్న చిన్న మనఃస్పర్ధలు కాస్తా పదిమంది జోక్యంతోనూ రెచ్చగొట్టడాల ద్వారానూ మరింత దూరం వెళ్లి వెళ్లి న్యాయస్థానపు గుమ్మందాకా వెళ్లబోతోంటే పదిమంది పెద్ద మనుష్యులలో పరిస్థితిని చక్కదిద్దుకోండి. చక్కబడుతుంది. ఒకవేళ ఇప్పటికీ న్యాయస్థాన పరిధిలో ఉన్నట్లయితే తీర్పు మీకు అనుకూలంగానే ఉండే అవకాశముంది.

సప్తమ శని (శని 7వ ఇంట ఉండడం) కారణంగా అన్ని వ్యవహారాలూ సజావుగా సాగిపోతూనే ఎందుకో ఏ కారణమూ తెలియకుండా- లేకుండా ఆగిపోతూ మళ్లీ సాగుతూ ఉంటాయి.

మానసికంగా విసుగ్గా చిరాకుడా అనిపిస్తాయి పనులు. చేస్తున్న వృత్తి ఉద్యోగ వ్యాపారాలని మారుద్దామా? అనే ఊహ కూడా రావడంతోపాటు స్థానచలన ఆలోచన వచ్చినా ఆశ్చర్యపడనవసరం లేదు.

శారీరకంగా నీసరంగానూ మానసికంగా ఉత్సాహంగానూ లేని పరిస్థితితో వంటింటి ముఖాన్ని చూడ్డం కడూఆ ఆ రోజుకి నచ్చనితనంలో ఉన్నప్పుడు పక్కింటివాళ్లు శుభకార్యం పేరిట భోజనానికి సకుటుంబంగా పిలిచినట్లు- ఫలాని కష్టాన్ని ఎలా దాటాలా? అని ఆలోచిస్తున్న వేళ ఆ కష్టాన్ని దాటించే వ్యక్తి మీతో పనికోసం తప్పక వచ్చే అవకాశముంది.

దీన్నే శాస్త్రం ప్రయోజనకర మాత్ర సంతృప్తి అంటుంది. ఎందుకో కలిసి రావట్లేదనుకుంటూ తీర్థయాత్రలూ పుణ్యనదీస్నానాలూ దానధర్మాలూ మొక్కుబళ్లూ.. ఇలా జాబితాని పెంచేసుకోకండి. దేనికైనా ఓ హద్దూ అర్థం అనేవి ఉండాలి!

లౌకిక పరిహారం: తాత్కాలికమైన ఇబ్బందులే. ఆందోళన పడకండి.
అలౌకిక పరిహారం: నవగ్ర స్తోత్ర పఠనం మంచిది.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

దృష్టిదోషం తొలగడం కోసం ఒక ఉట్టెలాంటి దానిలో బూడిద గుమ్మడికాయని పెట్టి దాన్ని ద్వారబంధం పై భాగంలో మేకుకి తగిలిస్తారు. ఆ ఉట్టికున్న 4 తాళ్లలో ఏ ఒక తాడు బలహీనంగా ఉన్నా తెగినా అంత బరువైన బూడిద గుమ్మడి కాస్తా మన మీద పడే అవకాశముంటుంది.

అలాగే ధనంతో ధనవ్యాపారం (చిట్స్) చేసే వాళ్లలో ఏ ఒక్కరో ఇద్దరో మొండికేయడంతో మొత్తం ఆ వ్యాపార చక్రం కుంటుపడి నడవలేని పరిస్థితి రావచ్చు. ముందుకి ముందే జాగ్రత్త పడండి.

చేస్తున్న ఉద్యోగంలో మీకంటూ ఉన్న సొంత ప్రతిభ ఆధారంగా ఏవైనా కార్యక్రమాలు మీ పై అధికారి అభిప్రాయానికి అనుగుణంగానైనా సరే చేయడానికి సాహసించద్దు. ఉద్యోగం నిర్వర్తించవలసిన వేళలేమేమి ఉన్నాయో ఆ అంతసేపూ మీరు సాక్షిమాత్రంగానూ అధికారి కింద పని చేసే ఉద్యోగిగానూ మాత్రమే వ్యవహరించండి.

బాగా బలిసిన ఎద్దులైనప్పటికీ బండి లాగేటప్పుడు కాడికీ చక్రానికీ మధ్యనే ఉండేలా కట్టిపేడయబడే ఉంటాయని గుర్తుంచుకోండి. వ్యతిరేకిస్తే పరిస్థితి వ్యతిరేకమౌతుంది.

తలిదండ్రుల్లో ఒకరి ఆరోగ్యం కొంతగా స్వయంకృతాపరాధం కారణంగా దెబ్బతినే అవకాశముంది. కాబట్టి పెద్దల్ని పట్టించుకోండి. వయసు మీద పడిన కారణంగా ఏ మాటని చెప్పినా మీ మాటని ఖాతరు చేయకపోవడం వంటివి వాళ్లలో గోచరించవచ్చు.

అయినా నచ్చజెప్తూ వాళ్ల ఆరోగ్యానికావలసిన అన్ని జాగ్రత్తలనీ తీసుకుని ఉండడం, తీసుకుంటూ ఉండడం అత్యవసరం.

లౌకిక పరిహారం: ఉద్యోగ సమయంలో సేవాధర్మంతోనే ఉండండి.
అలౌకిక పరిహారం: గణపతి ఆరాధనం శ్రేయస్కరం.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

ధన్వంతరి సాక్షాత్తూ శ్రీ మహావిష్ణు అవతారం. ఆయుర్వేద శాస్త్రాన్ని అందించిన మహర్షి ఆయన. ఒక సందర్భంలో ఆయన రెండు మాటల్ని చెప్పాడు. 'శరీరంలో ఏ భాగం నీకు గుర్తొస్తోందో, ఏ భాగం నిన్ను గుర్తించవలసి వుందని అంటోందో అక్కడ దాన్నే అనారోగ్యం అనాలి- అని. ఉదాహరణకి కాలు గుర్తొస్తోందంటే అక్కడ దెబ్బ తగలడమో మరేదో జరిగిందన్నమాట. ఇక రెండవ మాట. 'అనారోగ్యం రావడం కూడా అదృష్టమే' అని. ఔను. అనారోగ్యం లేని పక్షంలో ఏది పడితే అది -అకాలం సకాలం భేదం లేకుండా పరిమితి అనే ఊహ లేకుండా అనారోగ్యం వచ్చేలా ఆహార విహారాల్లో ఉంటావుగా! అనారోగ్యం వస్తే, 'శరీర విషయంలో జాగ్రత్త వహిస్తావు కదా!' కాబట్టి అనారోగ్యం కూడా అదృష్టమే- అని. ఈ జాగ్రత్తని మీరు పాటించారు కాబట్టే మీ ఆరోగ్యం ఉండవలసిన స్థాయిలో ఉండి అనారోగ్యం వైపుకి వెళ్లడం లేదు- వెళ్లనీయకుండా తీసుకుంటున్నారు కాబట్టి. అలాగే కొనసాగండి. 'నిజమైన ధనవంతుడెవరని ప్రశ్నిస్తే- తన ఖర్చు పోగా- పది రూపాయలు చేతిలో మిగిలేవాడు మాత్రమే! అని చాణక్యుడంటాడు. సరిగ్గా అలాగే మీ ఖర్చుకి సరిపడినంత ధనమూ చేతికి ఏదోవిధంగా వస్తూనే ఉంటుంది.'అయ్యో!' అని చింతించవలసిన పరిస్థితి ఏమాత్రమూ రానే రాదు మీకు. అలాగని చేతికొచ్చిన తీరులో డబ్బు ఖర్చు చేసెయ్యడం కాకుండా, అవసర సమయంలో వందని రూపాయిలాగా, అనవసర కాలంలో రూపాయిని వందలాగానూ భావించాలట. జాగ్రత్త పడండి.

ఎందుకో తెలియదుగాని మీరు చేసే వృత్తిలో, పనిని చేస్తున్న ఉద్యోగ స్థలంలో, అలాగే చిన్నపాటి వ్యాపారంలో మిమ్మల్ని ప్రోత్సహించేవాళ్లే కనిపిస్తున్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండండి. ఎంతవరకో అంతలోనే ఉండండి- ఉంచండి.

లౌకిక పరిహారం: అనారోగ్యం లేదు. ధన అవసరాన్ని గుర్తించి ప్రవర్తించండి.
అలౌకిక పరిహారం: శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం ఉత్తమం.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

'నీకున్నంత పెద్ద గొంతు నాకు లేకపోవచ్చునేమోగాని, నాకున్నంత స్థాయిలో ఊరుకుంటానా అనకుండా?!' అనుకుంటూ మాటకి మాటని పెంచుకుంటూ పోయే పరిస్థితి రావచ్చు.

కాబట్టి ముందుకు ముందే ఎవరితో విరోధం వివాదం వంటివి వచ్చే అవకాశముందో, వారితో చెప్పుకుంటూ- కొద్దిగా సంయమనాన్ని పాటిద్దామని కోరితే పరిస్థితి అదుపులో ఉండే అవకాశముంది. దెబ్బలాడటం పెద్ద గొప్ప విషయమేమీ కాదు. అయితే ఆ తర్వాత ఇద్దరి మనుసులూ పూర్తిగా విద్వేషంతో నిండిపోయే కారణంగా ఆ వాదులాట ప్రభావం మిత్ర ఆప్త బంధు కుటుంబ సభ్యులందరి మీదా ప్రతిఫలిస్తుంది. ఆలోచించుకోండి. ఆరోగ్య విషయంలో ప్రత్యేకమైన కొత్త జాగ్రత్తలంటూ తీసుకోవలసిన అవసరం ఏమీ లేదు కాని, వాడుతున్న ఔషధాలు మానకుండా వాడుతుంటే మనసు స్వస్థ పడుతుంది.

ఎక్కువెక్కువ ఆలోచనలకి గురౌతుండే అవసరం ఏర్పడుతున్న సందర్భంగా- ప్రయాణ కాలాల్లో సరైన సమయాన్ని నిర్ణయించుకుని- భోజన భాజనాదులన్నిటినీ సకాలంలో చేయగల అవకాశాన్ని ఏర్పాటు చేసుకోండి. అలాగే బుర్రతో మరి వేటినో గురించి ఆలోచిస్తుండే కారణంగా మీరు చెప్పే సమాధానాలనీ, అక్కడి వాస్తవ పరిస్థితులనీ గుర్తించుకుని మెసలండి.

అనూహ్య సంఘటనలేమీ ఉండవు. వ్యతిరేకత కూడా ఉండదు గాని పరిస్థితి కొద్ది నిరుత్సాహజనకంగా ఉండచ్చు. దాచుకున్న సొమ్ముని వాడవలసిన అవసరం వస్తుంది. గృహిణులు తమ ఖర్చులని తక్కువ చేస్తూ మాట్లాడిన పక్షంలో దంపతి మధ్య సయోధ్య ఉండకపోవచ్చు. అతి ముఖ్యమైన సమస్య మరింత దూరం వెళ్లిపోయి ఉండవచ్చు.

లౌకిక పరిహారం: ఆవేశం సరికాదు. ప్రతీకార బుద్ధి కూడా వద్దు.
అలౌకిక పరిహారం: దుర్గాదేవి స్తోత్రం మంచిది.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

పడుకున్న కొద్ది నిమిషాల్లోనే గాఢనిద్రలోనికి వెళ్లిపోయే అలవాటు కొందరిలో ఉంటుంది. అలాగే ఆరోగ్యం సరిలేని పక్షంలోనూ లేదా తీవ్రంగా శ్రమపడ్డ సమయంలోనో బాగా నిద్రలోకి జారిపోవడాన్ని చూస్తుంటాం.

వాళ్లని ఒక్క పిలుపుతో ఎలా లేపడం సాధ్యం కాదో, అలాగే చిన్న చిన్న ప్రయ్నంతో మీరు పరిష్కరించుకోవలిసిన సమస్యల్ని ఛేదించుకో గలగడం అసాధ్యమౌతుంది. కాబట్టి 'ప్రయత్నం చేసేశానుగా!' అని చేతులు దులుపుకోక పని అయ్యేంత వరకూ వెంట పడుతూనే ఉండండి.

మీ నేర్పరితనం నైపుణ్యం వాగ్ధాటీ మొదలైన కారణాల కారణంగా మీ సంస్థలో మిమ్మల్ని ఓ సంఘ నాయకునిగా- మీరు వద్దని మొరపెట్టుకుంటున్నా వినకుండా అందరూ మిమ్మల్ని ఎన్నుకునే అవకాశముంది. శనిగ్రహం 4వ ఇంట (అర్ధాష్టమం) ఉన్న కారణంగా గట్టి నేలగానే కనిపించే భూమి కూడా తృణచ్ఛన్నం(గోతిమీద అలా పై పైన ఆకుపచ్చని గడ్డితో కప్పబడి)గా కనపడి మీరు అడుగు వేశాక మిమ్మల్ని గోతిలో పడేయవచ్చు. నాయకత్వానికి విరోధించండి. లేదా మరో ఊరెళ్లి పొండి ఓ రెండు మూడు రోజులపాటు.

కుజుడు అర్ధ శుభునిగా ఉన్న కారణంగా పూర్తిగా పనిని విఫలం చేయ(లే)డుగాని, తన వంతు ప్రయత్నాన్ని తాను చేస్తూ వ్యతిరేకతని కలిగిస్తూనే ఉంటాడు. దాంతో 'ఇదిగో!' అయిపోతోందనుకున్న శుభకార్యం అలా ముందుకి జరిగిపోతూ ఉండడం, మనం వెనకబడుతూ ఉండడం సాగచ్చు. ఇలాంటి దవలో నిరుత్సాహపరుల్నీ అనుమాన పిశాచాలనే (కొందరికి ఆ లక్షణం ఉంటుంది)దరి చేరనీయకండి. పని సానుకూలపడి తీరుతుంది- అయితే ఒక అడుగు వెనకగా.

లౌకిక పరిహారం: నాయకత్వానికి ససేమిరా అంగీకరించకండి.
అలౌకిక పరిహారం: రాజరాజేశ్వరీ స్తోత్రాన్ని చదువుకోండి.

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
15-6-2019

పరి పరిశోధన

ఆయుష్షు పెంచే ఔషధం సక్సెస్!

వృద్ధాప్య లక్షణాలను తగ్గించి ఆయుష్షును పెంచే మందుపై జరిగిన తొలి పరీక్ష విజయవంతమైంది. వయసైపోయిన శరీర కణాలను (విభజన జరక్కపోయిన రసాయన సంకేతాలను వెలువరించే కణాలు) నాశనం చేసి బయటకు పంపించడం ద్వారా ఈ మందు పనిచేస్తుందని టెక్సస్ యూనివర్శిటీ శాస్త్రవేత్త నికోలస్ మూసీ తెలిపారు. ఈ కణాలు తొలగిపోతే వయసుతోపాటు వచ్చే వ్యాధులను నివారించవచ్చునని మూసీ అంటున్నారు. గత జనవరిలో తాను 14 మందితో ఒక ప్రయోగం చేశామని, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వీరికి డాసాటినిబ్ (లుకేమియాకు ఇచ్చే మందు), క్వెర్‌సిటిన్ అనే మందులను కలిపి ఇచ్చామని చెప్పారు. కొంత కాలం తరువాత పరీక్షించినప్పుడు వారి ఆరోగ్యంలో ఎంతో మార్పు కనిపించిందని.. ఎక్కువ దూరం నడవగలిగారని తెలిపారు. ఈ ప్రయోగం చాలా పరిమితమైంది ఐనప్పటికీ... మరిన్ని పరిశోధనలు చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఈ దిశలోనే తాము 15 మందికి ఊపిరితిత్తుల, 20 మంది కిడ్నీ రోగులకు ఈ మందు ఇస్తున్నామని.. సత్ఫలితాలు వస్తే మరింత విస్తృత స్థాయిలో ప్రయోగాలు చేపడతామని వివరించారు.

* * *

ఈ భవనానికి
విద్యుత్తు తీగలుండవు!

బిల్డింగ్ చూశారుగా.. ఎలా ఉంది? అద్భుతంగా ఉంది అంటున్నారా? ఓకే. నెదర్లాండ్స్‌కు చెందిన ఆర్కిటెక్చర్ సంస్థ ఫండమెంటల్ ఆర్కిటెక్ట్స్ సిద్ధం చేశారు ఈ బిల్డింగ్ డిజైన్. చూసేందుకు ఓహో అనేలా ఉండటం ఒక్కటే దీని గొప్పదనం కాదు. ఇంకా చాలా ఉన్నాయి. అన్నింటికంటే ముందుగా చెప్పాల్సింది... ఓ నదిపై కట్టే ఈ బిల్డింగ్... ఆ నీటి నుంచే విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడం!! అదెలా? అన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకునేలోపు కజకిస్తాన్‌లోని ఆస్తానాలో ఏర్పాటు కానున్న ఈ బిల్డింగ్ వివరాలు కొన్ని తెలుసుకుందాం. ఈ భవనం ఎత్తు 396 అడుగులు కాగా.. మొత్తం ఎనిమిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది. నివాస భవనాలతో పాటు హోటళ్లు, షాపుల్లాంటివీ ఉంటాయి. ద టవర్ ఆఫ్ సన్ పేరుతో డిజైన్ చేశారు దీని దిగువన ఉన్న నదిలోని నీటి ప్రవాహాన్ని అడ్డుకుని జనరేటర్ల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేస్తారు. భవనం కింది భాగంలో నది వెడల్పు తక్కువగా ఉంటుందని మరింత తగ్గించడం ద్వారా ప్రవాహ వేగాన్ని పెంచి ఆ చలన శక్తిని విద్యుత్తుగా మార్చాలన్నది ఫండమెంటల్ ఆర్కిటెక్ట్స్ ప్రణాళిక. దీంతోపాటు భవనంలోని వేడిని బయటకు పంపేందుకు ఓ హీట్‌పంప్‌ను కూడా ఉపయోగిస్తామని, వేసవిలోనూ వేడెక్కకుండా ఉండేలా నైరుతి దిశగా నిర్మాణం ఉంటుందని సంస్థ తెలిపింది. కజకిస్థాన్‌కు చెందిన బీ1 గ్రూప్ నిర్వహించిన ఆర్కిటెక్చర్ పోటీలో ద టవర్ ఆఫ్ సన్ అందరి ప్రశంసలు అందుకుంది.



పనీర్ బర్ఫీ

కావలసినవి: పనీర్ తురుము – 2 కప్పులు; పంచదార పొడి – పావు కప్పు + 3 టేబుల్ స్పూన్లు; పచ్చి కోవా పొడి – అర కప్పు.
అలంకరణ కోసం: ఏలకుల పొడి – 2 టీ స్పూన్లు; కుంకుమ పువ్వు రేకలు – పావు టీ స్పూను; పిస్తా తరుగు – ఒక టీ స్పూను.
తయారీ: ● పచ్చి కోవాను తడి లేకుండా ఆరబెట్టిన తరవాత పొడి చేస్తారు (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది)
● ఒకపాత్రలో పచ్చి కోవా పొడి, పనీర్ తురుము, పంచదార పొడి వేసి బాగా కలిపి ముద్దలా చేయాలి ● ఒక గాజు పాత్రకు నెయ్యి పూసి, పనీర్ మిశ్రమాన్ని ఆ పాత్రలో వేసి స్పూను సహాయంతో సమానంగా పరచాలి ● ఏలకుల పొడి కుంకుమ పువ్వు రేకలు, పిస్తా పొడులతో పైన అలంకరించాలి ●ఈ పాత్రను డీప్ ఫ్రిజ్‌లో ఒక రోజు రాత్రి అంతా ఉంచి మరుసటి రోజు బయటకు తీయాలి ● కావలసిన ఆకారంలో కట్ చేసుకోవాలి (దీనిని ఫ్రిజ్‌లో ఉంచుకుంటే, రెండు మూడు వారాల వరకు నిల్వ ఉంటుంది.

కేసరి పేడా

కావలసినవి: పాల పొడి – ఒక కప్పు + 2 టీ స్పూన్లు; కండెన్స్‌డ్ మిల్క్ – ఒక కప్పు; ఏలకుల పొడి – అర టీ స్పూను; నెయ్యి – 2 టీ స్పూన్లు; కుంకుమ పువ్వు – చిటికెడు (2 టీ స్పూన్ల పాలలో కలపాలి).

తయారీ: ● స్టా మీద వెడల్పాటి పాత్రలో నెయ్యి వేసి కరిగించాలి ● కండెన్స్‌డ్ మిల్స్, పాల పొడి జత చేసి ఆపకుండా మీడియం మంట మీద కలుపుతుండాలి ●సుమారు పది నిమిషాలకు కొద్దిగా దగ్గర పడ్డాక, కుంకుమపువ్వు కలిపిన పాలు, ఏలకుల పొడి జత చేయాలి ● పాలు కొద్దిగా పలుచబడి, మళ్లీ వెంటనే దగ్గర పడటం మొదలవుతుంది ●కొద్దిగా చేతిలోకి తీసుకుని ఉండలా చేయాలి ● చేతికి అంటుకుంటే మరోమారు కలపాలి ● చేతికి అంటనంత వరకు కలిపి స్టా మీద నుంచి దింపేయాలి ● ఒక ప్లేట్‌కి కొద్దిగా నెయ్యిపూసి, ఈ మిశ్రమాన్ని ఆ ప్లేటులోకి తీసుకుని చల్లారేవరకు అలాగే ఉంచాలి ● చేతికి కొద్దిగా నెయ్యి పూసుకుని, కేసరి పేడా మిశ్రమం కొద్దిగా చేతిలోకి తీసుకుని, పేడా మాదిరిగా తయారు చేయాలి ● బాదం పప్పులు, పిస్తా పప్పులు, కుంకుమ పువ్వుతో అలంకరించాలి.

ఆటా లడ్డు

కావలసినవి: గోధుమ పిండి – ఒకటిన్నర కప్పులు; నెయ్యి – అర కప్పు; పంచదార – అర కప్పు; ఏలకుల పొడి – అర టీ స్పూను; లవంగాల పొడి – పావు టీ స్పూను.
తయారీ: ● స్టా మీద మందపాటి పాత్ర ఉంచి వేడయ్యాక గోధుమ పిండి వేసి పచ్చి వాసన పోయేవరకు వేయించాలి ●నెయ్యి జత చేసి కలపాలి ● పంచదార పొడి జత చేసి మరోమారు బాగా కలిపి దింపేయాలి ● ఏలకుల పొడి, లవంగాల పొడి జత చేసి, ఉండలు లేకుండా జాగ్రత్తగా చేతితో కలపాలి ● చేతికి నెయ్యి పూసుకుని, లడ్డు మిశ్రమాన్ని చేతిలోకి తీసుకుని, లడ్డులా ఉండలు కట్టి ఒక ప్లేట్‌లో ఉంచాలి ● బాగా చల్లారాక గాలిచొరని డబ్బాలో నిల్వ చేసుకోవాలి.

పాత బంగారం
సహజమే సౌందర్యం

గతంలో చర్మసంరక్షణ అంటే కేవలం శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, దాని కోసం ఏవో ఒకటి రెండు మాయిశ్చరైజర్లు ఉపయోగించడం. ఇప్పుడు ఆ విధానం పూర్తిగా మారిపోయింది. అందరికీ ఆరోగ్యం, చర్మసంరక్షణపై అవగాహన వచ్చేసింది. **స్వచ్ఛత ఎంత శాతం?**

ఆరోగ్యం... ఆధునిక జీవనవిధానం ఇప్పుడు అందర్నీ ప్రభావితం చేస్తున్నాయి. ఇవే శరీర సౌందర్య విషయంలో కీలకం. అందుకే ఎన్ని పరిణామాలు చోటు చేసుకున్నా విని యోగదారులు సౌందర్య సాధనాలను కొంటూనే ఉన్నారు. అందువల్లే ఎక్కువమంది వ్యాపారవేత్తలు ఈ రంగంలోకి ప్రవేశించి విజయం సాధించగలిగారు.

మన శరీరంలోని అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ద్వారా ఎన్నో పోషకాలు మన శరీరం లోనికి వస్తాయి. అయితే మంచి పోషకాలతో పాటు.. శరీరానికి, చర్మానికి చెడు చేసే ఎన్నో హానికారక రసాయనాలు కూడా చర్మం ద్వారా లోపలికి వచ్చేస్తుంటాయి. ప్రస్తుతం ఈ రసాయనాలు సబ్బుల ద్వారా కూడా వస్తున్నాయి. సాధారణంగా స్నానం చేసే సబ్బుల్లో పామాయిల్, పరాబెన్, సల్ఫేట్, ట్రిక్లోజన్ లాంటి రసాయనాలు ఉంటాయి. ఇవి చాలా ప్రమాదకరం. వీటివల్ల సైడ్ ఎఫెక్ట్స్ చెప్పలేనన్ని. అందుకే ఒక సువాసన వచ్చే సబ్బుని కొనే ముందు అందులో ఏముంది, ఏం కలిపారు, ఎలాంటివి ఉపయోగించారో తెలుసుకోవాలి. వాటిని వాడేముందు ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాలి.

ఇప్పుడు ప్రతి ఒక్కరికి చర్మ సౌందర్యంపై అవగాహన పెరగడం వల్ల దాన్ని కాపాడుకునేందుకు పాతపద్ధతుల్ని ఆశ్రయిస్తున్నారు. గతంలో మన పూర్వీకులు చర్మ సౌందర్యం కోసం ఏవైతే ఉపయోగించారో వాటిని తిరిగి తమ జీవితంలో అంతర్భాగం చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో మన ఇళ్లలో పసుపు, చందనం, పాలతో అమ్మమ్మలు, బామ్మలు పిల్లలకు స్నానం చేయించేవారు. మనం వాటిని పాత పద్ధతులు అంటున్నాం. కానీ అవే ఇప్పుడు లేటెస్ట్ ట్రెండ్‌గా మారాయి. సంపూర్ణచర్మ సంరక్షణ కావాలంటే మనం ఉపయోగించే సబ్బుల్లో చందనం, పసుపు, కుంకుమ పువ్వు, కలబంద, బాదం పాలు కచ్చితంగా ఉండాలి.

ఎందుకు ఉండాలో చూద్దాం...

చందనం బ్యాక్టీరియా రాకుండా ఉండటానికి, చర్మం ప్రకాశించడానికి చందనం బాగా ఉపయోగపడుతుంది. ట్యాన్‌నీ అరికడుతుంది. అన్నింటికీ మించి చర్మాన్ని పొడిబారకుండా చేస్తుంది. చందనం వల్ల చర్మంపై ముడతలు కనిపించవు.

పసుపు చర్మంపై ఉండే మచ్చలను తొలగించి ముఖం ప్రకాశవంతంగా కనిపించడానికి పసుపు ఉపయోగపడుతుంది. హానికరమైన బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా చేస్తుంది. అన్నింటికీ మించి మొటిమల నివారణకు పసుపుని మించిన ఔషధం లేదు. పసుపు వాడితే మొటిమలు వచ్చే అవకాశమే లేదు.

కుంకుమ పువ్వు కుంకుమ పువ్వులో అద్వితీయమైన విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్నాయి. దీని వల్ల చర్మం పొడిబారకుండా, స్వచ్ఛంగా, స్మూత్‌గా తయారవుతుంది.

కలబంద కలబందను అలొవెరా అని కూడా అంటారు. చర్మంపై ఓ లేయర్‌లా కలబంద ఉపయోగపడుతుంది. దీనివల్ల చర్మం ఎప్పుడూ తేమగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, ఖనిజాలు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి.

బాదంపాలు ఎండ వేడి వల్ల చర్మం పాడవకుండా కాపాడతాయి.

సహజ సిద్ధమైన ఈ పదార్థాలతో ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. అంతేకాకుండా మన చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగానూ ఉంచుకోవచ్చు. పైన చెప్పిన సహజసిద్ధమైన పదార్థాలన్నీ చర్మాన్ని కాంతివంతంగా ప్రకాశించేటట్లు చేస్తాయి. అప్పుడు మీ చర్మమే మీకు చెప్తుంది ధన్యవాదాలు.

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

'విజయాంతే మహోత్సవః' అన్నారు. ఎవరికైనా తాము పట్టుదలతో ఉన్న సందర్భంలో విజయం గాని లభించినట్లయితే మంచి వినోదం విందు భోజనం విహారయాత్ర చేస్తారని దీనర్థం. ఇక్కడే ఉంది గమనించాల్సిన పర మార్థం.

ఈ విజయమనేది మీకు మీరు శ్రమపడి ఏదో పరీక్షలో సాధించిన విజయం లాంటిది కాదు. ఒకరితో పోరాడి పట్టు నెగ్గించుకుని సాధించుకున్న విజయం కాబట్టి ఈ విజయం లభించిన క్షణంలోనే ఒకరికి పరాజయం లభించిందని కదా అర్థం. ఆ కారణంగా ఆ పరాజితుని శత్రు దృష్టి మొత్తం మీమీదే కేంద్రీకరించబడి ఉంటుందని గమనించి మరింత జాగ్రత్తగా ఉండండి.

ఆదాయమనేది మన కృషి మీద ఆధారపడి వస్తూండేది. వ్యయమనేది ఒక్కోసారి మన అంచనాలకి దాటి వెళ్తూండేది. ఆదాయ వ్యయాలు సమానంగా ఉండే అవకాశమే కనిపిస్తున్న కారణంగా మీకు ఇతరత్రా రావలసిన సొమ్ములంటూ ఏవేవో వచ్చినా అవి కూడా వ్యయమయ్యే అవకాశముందని గ్రహించి నియంత్రణతో ఉండడం ఉత్తమం.

మరింత ప్రయోజనాన్ని సాధించుకోవాలనో లేదా ఇంతకంటే గొప్ప ఉద్యోగాన్ని సంపాదించుకోవాలనో భావిస్తూ అలా సాధించుకునే ప్రయత్నంలో భాగంగా దూర భార ప్రయాణాలు చేస్తారు.

నిజానికి మీతో ఎవరో ఒకరు రావలసి ఉన్నా వారికి సాధ్యం కాకనో మరేమో మీరు మాత్రమే ప్రయాణించవలసి రావచ్చు. కాబట్టి ప్రయాణాల్లో ఆరోగ్య.. వస్తువులూ.. ముఖ్యమైన పత్రాలూ జాగ్రత్త!

లౌకిక పరిహారం: శత్రుబాధ ఉంది. ప్రయాణాలలో వస్తు– పత్రాల పట్ల భద్రం.
అలౌకిక పరిహారం: శివాభిషేకం మంచిది.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

ఎవరైనా ఓ వ్యక్తి గనక పరుగెత్తుతూ ఉంటే కాళ్లకి మాత్రమే శ్రమ. ఓ బరువుని గాని ఎత్తుతుంటే చేతులకి మాత్రమే శ్రమ. అయితే మీరు అనుభవిస్తున్న ప్రస్తుత దశలో శరీరంలోని సర్వ అవయవాలకీ శ్రమే! పైగా వీటన్నింటినీ అదుపు చేసే మనసుకీ బుద్ధికీ కూడా ఇంక చెప్పనే అక్కరలేనంత శ్రమే శ్రమ.

అయితే మిమ్మల్ని అభినందించక తప్పదు. ఇంత శ్రమకి తట్టుకోగలుగుతున్నందుకు. కేవలం ఆ శని 2వ ఇంట ఉండడమే ఈ బరువుకి కారణం. కుజ బుధ గురువులు తటస్థంగా ఉండడం కూడా ఈ పరిస్థితికి హేతువులు. అందుచేత ప్రతి పనిలోనూ శ్రద్ధ మరింత అవసరం. తొందరతనం కూడదు.

భగవత్కృప మీ మీద సర్మాత్మనా ఉన్న కారణంగా శ్రమా బడలికా మానసిక ఆందోళనా ఉన్నప్పటికీ కూడా ఆరోగ్యభంగం లేకపోవడం, సకాలంలో పత్రాలని సమర్పించగలగడం, ఫలితం కోసం ప్రయత్నించడం, తగిన ధర్మబద్ధ ఆర్జన కోసం నిరంతర ప్రయాణాలకి వెనకాడక పోవడం వంటివి చేయగలుగుతున్నారు. గమనించుకోండి.

లోగడ మీకూ మరెవరికో ఉన్న ఆర్థికమైన లావాదేవీలూ పేచీల వంటి వాటికి సంబంధించిన దాడులు లేదా వివాదాలు.. వంటివి ఏమీ ఉండవు కాబట్టి ధైర్యంగా ఉండచ్చు.

మీ మంచితనాన్ని ఆసరా చేసుకుని మిమ్మల్ని వంచించబోయి అది సాధ్యం కాక ప్రయత్నించే ఇలాంటివన్నీ కూడా అవతలివారికి ఫలించనే ఫలించవు. కనీస ప్రయత్నం కూడా వారికి సాధ్యపడదు.

లౌకిక పరిహారం: ఆవేశం సాహసం అకస్మాత్ నిర్ణయం వద్దు.
అలౌకిక పరిహారం: దైవశక్తి మీ మీద ఉంది కాబట్టి శనిశ్లోకాన్ని 361 మార్లు రోజూ పఠిస్తూనే ఉండండి.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

మీరెంత దూరంలో ఉన్నప్పటికీ మీ బంధువుల్లోనో అత్యంత ఆప్తుల గృహంలోనో జరిగే ఓ శుభకార్యానికి తప్పక రావలసిన అవసరం రావచ్చు. కొన్ని కొన్ని సందర్భాల్లో మొగమాటం లేకుండానూ అబద్ధం ఆడకుండానూ ఉన్న పరిస్థితిని ఉన్నట్లుగా వివరించి చెప్తే అవతలివాళ్లు అర్థం చేసుకోగలుగుతారు.

ఇంత చెప్పినా వినకుండా నిష్కారణంగానే మాట్లాడేవాళ్లే అవతలివాళ్లు గాని అయ్యుంటే వాళ్లతో తగినంత దూరంలో ఉండడం – ఉంచడం మంచిది. కేవలం తల్లి దండ్రులతో మాత్రమే కాకుండా కనీసం వారానికి ఒకసారైనా అత్తమామలతో మాట్లాడని పక్షంలో సంబంధ బాంధవ్యాలు పల్చబడిపోవడమే కాక, మీకు అవసరమైన కాలంలో సహాయం గగన కుసుమంగా అయిపోతుంది.

ప్రాణం లేని అలమరని రోజూ దుమ్ము దులుపుకుని భద్రంగా పరిశుభ్రంగా ఉండేలా చేసుకుంటున్నారే మరి ఈ అత్తమామల ఇంటికొచ్చాక ఆ పరిశుభ్రతని పాటించుకోనవసరం లేదా? పొరపొచ్చాలూ దూరాలు పోవాలంటే గుడ్డతో తుడిచినట్లుగా చక్కగా మాట్లాడుకుంటూనే ఉండాలి. తప్పక ఈ నియమాన్ని పాటించండి.

తొందరపడి వాగ్దానాలు చేయగలిగిన సమయం కాదిది మీకు. తప్పక మాటని నిలబెట్టుకోలేని విధంగా జన్మశని (శని 1వ యింట) చేయచ్చు. కాబట్టి దేన్ని విన్నా– ఆలోచించి చెప్తాను, ఒక్కరోజు సమయమియ్యి– వంటి తీరులోనే మీ మాట ఉండడం మంచిది. ముందు ఆనందాతిశయంలో గనుక మాటని ఇచ్చేస్తే, తర్వాత సాధ్యపడకపోతే– నువ్విస్తావనే నమ్మకంతో మరొకరిస్తానన్నా, వద్దన్నా– ననే తీరు నిందని పడాల్సి రావచ్చు.

లౌకిక పరిహారం: వాగ్దానాలు మానండి. సమయమడగండి.
అలౌకిక పరిహారం: శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పఠనం ఉత్తమం.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

శ్రావణమాసంలో పట్టిన నల్లని మబ్బు క్రమంగా దట్టంగా మారి గాలి తాకిడికి ఎలా ఇక్కడా అక్కడా అనే భేదం లేకుండా అన్నిచోట్లా దిమ్మరించి కురుస్తుందో, అదే తీరుగా ప్రస్తుత దశలో ఇంటా బయటా వృత్తి స్థలంలో వ్యాపారరంగంలో.. ఇలా అన్ని చోట్లా ప్రతికూలతే గోచరించవచ్చు. భయపడకండి. అస్సలు దిగులుపడకండి.

ఇలా ప్రతికూలత గోచరిస్తూ ఉండడం వల్ల – మీరు మరింత శ్రద్ధతో ఏకాగ్రతతో జాగ్రతతో ప్రవర్తిస్తారు. తాత్కాలికంగా ఇది ఓ తీరుగా మంచిదేనేమో! ఇంట్లో ఎవరైనా ఉద్యోగం లేక సతమతమవుతున్నా – సంతానం లేక దిగులుగా ఉన్నా – వివాహం కుదరక మానసికంగా దిగులుతో ఉన్నా అదంతా ప్రస్తుత దశ కారణంగా ఎదుర్కొంటున్న పరిస్థితే అని గుర్తించండి తప్ప, ఇవన్నీ కాకపోవడానికి మీ అసమర్థత అనేది కారణం ఏ మాత్రమూ కానేకాదు. ఎప్పుడో మీరు విదేశ ప్రయాణాలకై చేసుకున్న దరఖాస్తు తన సమాధానాన్ని చెప్తూ – ప్రస్తుతానికి సాధ్యపడ–దనే సమాచారాన్ని ఇయ్యవచ్చు.

అన్నిటా వ్యతిరేకత ఉన్న ఈ తరుణంలో ఏదైనా అనుకూలత కన్పిస్తే ఆశ్చర్యం తప్ప సర్వత్రా ప్రతికూలత ఉంటే ఆలోచించుకోవాల్సిందేమిటి? తెలుగులో ఓ సామెత ఉంది– నిండా మునిగిన వానికి చలేమి?టని. అలాగని మీకు అన్నీ ప్రతికూలతలే ఉంటాయనేది దీని భావం కాదు. శని 12వ ఇంట ఉన్న కారణంగా అనవసరమైన తిప్పలు తప్పదు.

ఒక గ్రహం వ్యతిరేక ఫలితాన్ని ఎలా ఇస్తుందో అలాగే మరో గ్రహం అనుకూల ఫలితాన్ని కూడ అలాగే ఇస్తుంది. దీనికి దుఃఖమూ దానికి ఆనందమూ తప్పదనుకోగలిగే ధైర్యంగా ఉండాలి. ఇదే మరి జీవితమంటే.

లౌకిక పరిహారం: ఈ వారంలో ఏదీ అనుకూలం కాదనుకుని ఉండండి.
అలౌకిక పరిహారం: కాలభైరవ స్తుతి లేదా ప్రదక్షిణలూ మంచివి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

వర్షం రాబోతోందంటే గొడుగుతో బయల్దేరుతాం. పెద్దగాలి వీస్తోందనే అనుమానం వస్తే కిటికీలు తలుపులూ శ్రద్ధగా వేసేస్తాం. ఇంట్లో దీపాలు ఆరిపోయాయనిపించగానే వీధి తలుపులు వేసేసి ఇంట్లో వాటికి ప్రత్యామ్నాయ దీపాలని వెలిగించుకుంటాం.

సరిగ్గా ఇలానే రాబోతున్న ప్రతి సమస్యనీ తాత్కాలికంగా పరిష్కరించగలిగిన పరిష్కారాలని సిద్ధం చేసుకుని పరిస్థితికి ఎదురు నిలబడండి. ఏదీ మిమ్మల్ని ఏమీ చేయ(లే)దు. అలా కాక భయపడుతూ ఉంటే చిరుచీమ కూడ భయపెట్టి తీరుతుంది. సంస్కృతంలో ఓ సామెత ఉంది.

'ఉప్పుని అమ్ముకుని రమ్మన్నాను గాని ఊళ్లో కబుర్లన్నింటినీ తెలుసుకు రమ్మన్నానా?'– అని. అలాగే మీరు మీకు అయినవీ కానివీ– జరుగుతున్నవీ జరిగినవీ.. ఇలా అందరి సమాచారాలనీ తెలుసుకుంటూ ఉండడం అనవసరం. ఈ అనవసర ఆలోచనలన్నిటినీ బుర్రకెక్కించుకోవడం మొదలెడితే నిజమైన అవసరమైన ఆలోచనలని గురించి పట్టించుకునే అవకాశం ఉండదు బుర్రలో.

కాబట్టి అనవసర విషయాల్లో జోక్యం వద్దే వద్దు. ఎంత శ్రద్ధగా ఉన్నా, ఎంతగా తినరాని పదార్థాలని తినకుండా జాగ్రతలని తీసుకుంటున్నా కూడ సామాన్య అనారోగ్యం మాత్రం వచ్చే అవకాశం లేకపోలేదు. దిగులు పడాల్సినంత అనారోగ్యం కానే కాదు.

పిల్ల పక్షి తన తల్లి సమక్షంలో తన గొప్పదనాన్ని చూపించుకోవడం కోసం గోడనెక్కినా తల్లి పక్షికి భయంగానే ఉంటుంది – ఏ గద్ద వస్తుందో ఏం చేస్తుందోనని. అలాగే ఏం రాబోతుందననే భయం ఉండచ్చు. ధైర్యంగా ఉండండి. జరిగే హాని ఏమీ లేదు.

లౌకిక పరిహారం: అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవద్దు.
అలౌకిక పరిహారం: ఆంజనేయ ద్వాదశనామ స్తోత్రం మంచిది.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

లోకంలో ఏ వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో గమనించినా ఒకే ఒక్క దుర్మార్గుడు గాని ఉన్నట్లయితే– అంటే దుర్మార్గుల సంఖ్య కేవలం ఒక్కటే గనుక అయ్యుంటే ఎండుకట్టలకి నిప్పులేనట్లుగా అతడొక్కడే ఏ ఇబ్బందినీ కలిగించ(లే)దు. అదేమరి అతనికి మరొక్కడు గాని తోడయ్యాడో ఒక అన్నీ దురాలోచనలూ దుర్జనచేష్టలే! సరిగ్గా అలాగే శని రాహుకేతువులు ముగ్గురూ కలిసి ఏదో ఓ తీరు ఇబ్బందిని కల్గించాలని ప్రయత్నిస్తూనే ఉంటారు. అయితే గురు శుక్రులు ఆ వారి ప్రయత్నాలని ఫలించనీయకుండా చేస్తూ మీకు ఉత్సాహం కలిగేలా చేస్తూ ఉంటారు.

ఏమైనా తలుపుతెరిచి ఉంటే దొంగ అనేవాడు ఎప్పుడైనా లోపలికి వచ్చే తీరుగా ఈ మూడుగ్రహాల గురించీ కొంత శ్రద్ధతో ఉండాల్సిందే! వచ్చిన చక్కని ఆదాయంతో పట్టు వస్త్రాలనీ ఆభరణాలనీ కొనుగోళ్లు చేయదలచడం మంచిదే అయినప్పటికీ బంధువులూ మిత్రులూ గాని అనుకోకుండా వచ్చినట్లయితే కొద్దిగా ఆ కొనుగోళ్లని వాయిదా వేసుకోండి. ఎంత దగ్గరవాళ్లే అయినా వాళ్లవీ కన్నులే కాబట్టి చిన్నగా కన్నుకుట్టు దోషం ఉండి తీరుతుందని భారతం చెప్పిన మాట. బురదలో కావాలని కాలేసి కడుక్కోవడం కంటె గట్టి నేలన నడిచివెళ్లడం మంచిది కదా! అందుకని ఎవరి వెంటా లేదా ఎవరి సమక్షంలో కొన్నప్పుడు ఎంత దృష్టిదోషం తగిలిందో లెక్కించుకోవడం కంటె కొద్దిగా కొనుగోళ్లని వాయిదా వేసుకోవడం మంచిదేమో కదా!

అత్యంత ప్రాణావసరమంటూ వచ్చి మిమ్మల్ని ధనం అడిగే పరిస్థితి రావచ్చు మీ వైపు లేదా మీ వారి వైపు వాళ్లకి. హామీలూ సంతకాలూ మధ్యలో అడ్డుండి ఇప్పించడాలూ వంటివాటిని బాగా ఆలోచించుకున్నాకే చేయడం మంచిది.

లౌకిక పరిహారం: కాలం మంచిగానే ఉన్నా ఆచితూచి అడుగేయడం మంచిది.
అలౌకిక పరిహారం: వినాయకుని షోడశనామాలనీ పఠిస్తూ ఉండడం మంచిది.

నభా నటేశ్, రామ్

మాల్దీవుల్లో రొమాన్స్

రామ్, నిధీ అగర్వాల్, నభా నటేశ్ హీరో హీరోయిన్లుగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'ఇస్మార్ట్ శంకర్'. పూరి జగన్నాథ్, చార్మి నిర్మిస్తున్న ఈ సినిమా టాకీ పార్ట్ పూర్తయింది. ప్రస్తుతం మాల్దీవుల్లో రామ్, నిధి అగర్వాల్‌పై ఓ రొమాంటిక్ సాంగ్ చిత్రీకరిస్తున్నారు. భాస్కరభట్ల ఈ పాటను రచించారు. మణిశర్మ స్వరకర్త. ''రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌కు, దిమాక్ ఖరాబ్ సాంగ్‌కు మంచి స్పందన లభిస్తోంది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని జూలై 12న ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నాం'' అని నిర్మాతలు తెలిపారు. పునీత్ ఇస్సార్, సత్యదేవ్, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుధాంశు పాండే తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు రాజ్ తోట కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు.

ఆమిర్ ఖాన్

కరీనా సరేనా?

దాదాపు పదేళ్ల తర్వాత ఆమిర్ ఖాన్-కరీనా కపూర్ జంటగా నటించబోతున్నారా? అంటే అవుననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. 'థగ్స్ ఆఫ్ హిందుస్తాన్'తో ప్రేక్షకులను నిరాశపరిచిన ఆమిర్ ఖాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లాల్‌సింగ్ చద్దా'. ఆస్కార్ విన్నింగ్ ఫిల్మ్ 'ఫారెస్ట్ గంప్'కి ఇది హిందీ రీమేక్. ఈ సినిమాలో కథానాయికగా కరీనాను సంప్రదించారట. కరీనా ఓకే చెబితే దాదాపు పదేళ్ల తర్వాత ఆమిర్-కరీనా జోడీ కట్టినట్లే. 2009లో వచ్చిన హిట్ మూవీ 'త్రీ ఇడియట్స్' తర్వాత ఈ ఇద్దరూ జంటగా నటించలేదు. మరోవైపు 'గుడ్‌న్యూస్' సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేసిన కరీనా ప్రస్తుతం ఇర్ఫాన్ ఖాన్ 'అంగ్రేజీ మీడియం' (హిందీ మీడియం సీక్వెల్) సినిమాతో బిజీగా ఉన్నారు. అలాగే కరీనా ఓ టెలివిజన్ షోకు కమిటైన సంగతి తెలిసిందే.

జీవీ భవాని

సిస్టరాఫ్ జీవీ

తమిళంలో మ్యూజిక్ డైరెక్టర్ నుంచి హీరోగా మారిన వారిలో జీవీ ప్రకాశ్ ఒకరు. తమిళ సినిమాలో ప్రస్తుతం మినిమమ్ గ్యారెంటీ హీరోల లిస్ట్‌లో జీవీ ఉన్నారు. చేతిలో రెండు, మూడు సినిమాలు ఉండేట్టు వరుస సినిమాలు చేస్తున్నారు. తాజాగా ప్రకాశ్ సోదరి జీవీ భవాని శ్రీ కూడా సినిమాల్లో ఎంట్రీ ఇస్తున్నారు. విజయ్ సేతుపతి - విరుమాండి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో కీలక పాత్రలో భవాని శ్రీ కనిపిస్తారట. ఈ సినిమా ఇటీవలే ప్రారంభం అయింది. ఇటీవల అమల చేసిన 'హై ప్రీస్టెస్' వెబ్ సిరీస్‌లో ఓ కీలక పాత్రలో నటించారామె.

భార్గవ రామ్‌తో ఎన్టీఆర్

అభయ్ రామ్, భార్గవ రామ్

భార్గవ రామ్ @ 1

చిన్న తనయుడు భార్గవ రామ్ పుట్టినరోజున (శుక్రవారం) హీరో ఎన్టీఆర్ రెట్టింపు ఆనందంతో సమయాన్ని గడిపారు. ఆ మధుర జ్ఞాపకాలను ఫొటోలుగా మలిచి అభిమానులతో షేర్ చేసుకున్నారు ఎన్టీఆర్. ''భార్గవ రామ్ ఏడాది పూర్తి చేసుకున్నాడు'' అన్నారు ఎన్టీఆర్. 2011లో లక్ష్మీ ప్రణతిని ఎన్టీఆర్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2014లో ఈ దంపతులకు అభయ్ రామ్ జన్మించాడు. రెండో కొడుకు భార్గవ రామ్‌కు ఈ శుక్రవారంతో ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా అన్నదమ్ములిద్దర్నీ ఫొటో తీసి, దాన్ని కూడా షేర్ చేశారు ఎన్టీఆర్. ఇక సినిమాల విషయానికి వస్తే... రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆర్ఆర్ఆర్' సినిమాలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో రామ్‌చరణ్ మరో హీరో. ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ సినిమాకు దర్శకత్వం వహించే పేర్లలో 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్, తమిళ దర్శకుడు అట్లీ పేర్లు వినిపిస్తున్నాయి.

విశాల్... నా ఓటు కోల్పోయావ్

తమిళ నడిగర్ సంఘం (నటీనటుల సంఘం) ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కోలీవుడ్‌లో మాటల తూటాలు పేలుతున్నాయి. 2019-2022 ఏడాదికి ఈ నెల 23న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు విశాల్, కె. భాగ్యరాజ్ బరిలోకి దిగారు. ఎన్నికల ప్రచారంలో తన తండ్రి శరత్‌కుమార్‌పై విశాల్ చేసిన వ్యాఖ్యలను తప్పబడుతూ ఓ లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు వరలక్ష్మీ శరత్‌కుమార్. ఆ లేఖ సారాంశం ఇలా... ''ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా నువ్వు మా తండ్రి గురించి మాట్లాడిన ఓ వీడియో చూసి షాక్ అయ్యాను. చాలా బాధపడ్డాను. నీపై నాలో మిగిలిన గౌరవం కూడా ఇప్పుడు పోయింది. చట్టం అంతిమం అని చెప్పే నువ్వు.. కోర్టు తీర్పు ఇవ్వకుండా ఎవరూ దోషులు కారని గుర్తు చేసుకోవాలి. నువ్వు ఎలా పెరిగావో ఇలాంటి చౌకబారు వీడియోల ఆధారంగా తెలుస్తుంది. రుషిలా నటించవద్దు. నీ రెండు నాలుకల ధోరణి, నువ్వు చెప్పే అబద్ధాలు మా అందరికీ తెలుసు. మంచి పనులు చేస్తున్నానని నువ్వు గర్వంగా ఫీల్ అవుతున్నట్లయితే ముందు వాటి గురించి ప్రచారంలో చెప్పు. అంతేకానీ మా నాన్న గారి గురించి అవమాన పూరితమైన వ్యాఖ్యలు చేయకు. నీపై నాకు గౌరవం ఉండేది. ఓ స్నేహితుడిలా భావించేదాన్ని. ఆ భావాన్ని ఇప్పుడు పోగొట్టుకున్నావ్. నువ్వు ఎప్పుడూ చెబుతుంటావ్ కదా.. సత్యం గెలుస్తుందని. అదే జరుగుతుందని ఆశిస్తున్నా. అలాగే నా ఓటును కూడా నువ్వు కోల్పోయావు'' అని ఘాటుగా స్పందించారు. ప్రస్తుతం 'నడిగర్‌సంఘం' అధ్యక్షుడిగా విశాల్ ఉన్న సంగతి తెలిసిందే. గతంలో వరలక్ష్మీ శరత్‌కుమార్‌ను విశాల్ పెళ్లి చేసుకోబుతున్నారనే వార్తలు వచ్చాయి. వీటిని విశాల్, వరలక్ష్మి ఖండించారు. తాము కేవలం స్నేహితులం మాత్రమే అని చెప్పారు. తాజా పరిణామాలతో ఇద్దరి మధ్య స్నేహం చెడిందని చెప్పొచ్చు.

వరలక్ష్మి

విశాల్

కాలంతో ముందుకు వెళ్తుంటా!

'మహానటి' సినిమాలో అద్భుతంగా నటించి నటిగా ప్రేక్షకుల చేత శభాష్ అనిపించుకున్నారు కథానాయిక కీర్తీ సురేష్. 'మీరు ఎలాంటి పాత్రలను ఇష్టపడతారు. భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటున్నారు?' అనే ప్రశ్నను కీర్తి ముందు ఉంచితే.. ''నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలి. ప్రేక్షకుల మెప్పు పొందాలి. ఏదో ఒక జానర్‌కే పరిమితం కావడం నాకు ఇష్టం లేదు. 'క్వీన్' సినిమాలో కంగనా రనౌత్, 'మరియాన్'లో పార్వతి చేసిన పాత్రలంటే నాకు చాలా ఇష్టం. కానీ అలాంటి పాత్రలే నాకు రావాలని కోరుకోను. నాకు వచ్చిన అవకాశాల్లో నచ్చిన పాత్రలకు ఓకే చెబుతుంటాను. నిజానికి నేను భవిష్యత్ గురించి పెద్దగా ఆలోచించను. కాలంతో ముందుకు వెళ్తుంటా'' అని పేర్కొన్నారు. ప్రస్తుతం నరేంద్రనాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ కోసం స్పెయిన్‌లో ఉన్నారు ఈ బ్యూటీ. అలాగే నగేష్ కుకునూరు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మరోవైపు బాలీవుడ్‌లో అజయ్ దేవగణ్ హీరోగా తెరకెక్కనున్న ఓ స్పోర్ట్స్ బయోపిక్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

కిల్లర్ రియల్ సక్సెస్ - అర్జున్

అంజయ్య, విజయ్ ఆంటోని, అర్జున్, ఆషిమా నర్వాల్, సైమన్, ఆండ్రూ

''ఇప్పుడు సినిమాలు హిట్ సాధించడం అరుదైపోయింది. 'కిల్లర్' చిత్రం రియల్ సక్సెస్ సాధించింది. ఈ సినిమాకు డబ్బుతోపాటు ప్రశంసలు దక్కడం గర్వంగా ఉంది'' అని అర్జున్ అన్నారు. విజయ్ ఆంటోని, అర్జున్ ప్రధాన పాత్రధారులుగా ఆండ్రూ లూయిస్ దర్శకత్వంలో రూపొందిన తమిళం చిత్రం 'కొలైగారన్'. ఇందులో ఆషిమా నర్వాల్ కథానాయికగా నటించారు. టి. అంజయ్య సమర్పణలో పారిజాత మూవీ క్రియేషన్స్ పతాకంపై టి. నరేష్‌కుమార్, టి.శ్రీధర్ ఈ చిత్రాన్ని 'కిల్లర్' పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ఈ నెల 7న విడుదలైన ఈ చిత్రం సక్సెస్‌ఫుల్‌గా ప్రదర్శించబడుతోందని చిత్రబృందం పేర్కొంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన సక్సెస్‌మీట్‌లో విజయ్‌ఆంటోని మాట్లాడుతూ- ''మంచి సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని మరోసారి 'కిల్లర్' సినిమాతో నిరూపితమైంది. ఇలాంటి సినిమాలు మరిన్ని చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ సినిమాలో అర్జున్‌గారు నటించడం మా ప్రధానబలం. ఆండ్రూ దర్శకుడిగా పెద్ద స్థాయికి వెళ్లాలి'' అని అన్నారు. ''దాదాపు 35 ఏళ్లుగా తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. ఈ సందర్భంగా నన్ను తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయం చేసిన దర్శకుడు కోడి రామకృష్ణగారికి కృతజ్ఞతలు. 'కిల్లర్' చిత్రం బాగా ఆడుతోంది. రెండోవారంలో 60థియేటర్స్ పెరగడం ఈ సినిమా విజయానికి సంకేతం. విజయ్ ఆంటోనీ, ఆండ్రూస్ బాగా చేశారు'' అన్నారు అర్జున్. ''విజయ్ ఆంటోని వల్లే ఈ అవకాశం వచ్చింది. అర్జున్‌గారు నటించడం హైలైట్. ఈ సినిమా సక్సెస్‌లో మా టీమ్ కీలకం'' అన్నారు ఆండ్రూ. ఈ కార్యక్రమంలో నిర్మాతలు అంజయ్య, ప్రదీప్, కథానాయిక ఆషిమా నర్వాల్, నటి భానుశ్రీ, సంగీత దర్శకుడు సైమన్ కింగ్ పాల్గొన్నారు.

తనుశ్రీ దత్తా

అందుకే నానాకు క్లీన్ చిట్ - తనుశ్రీ దత్తా

'నటుడు నానా పటేకర్ 2008లో ఓ సినిమా షూటింగ్ సమయంలో నన్ను లైంగికంగా వేధించాడు' అంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేసి తనుశ్రీ దత్తా సంచలనం రేపిన విషయం తెలిసిందే. అంతేకాదు.. 'మీటూ' ఉద్యమానికి ఇండియాలో శ్రీకారం చుట్టింది కూడా తనుశ్రీయే. ఆమె వ్యాఖ్యలతో నానా పటేకర్‌పై పోలీసులు లైంగిక వేధింపుల కేసును బుక్ చేసి, విచారణ చేపట్టారు. తనుశ్రీ చేసిన వేధింపులకు ఎటువంటి సాక్ష్యం తమకు లభించలేదని పోలీసులు చెప్పారు. దీంతో నానా పటేకర్‌కు న్యాయస్థానం క్లీన్ చిట్ ఇచ్చింది. దీనిపై తనుశ్రీ దత్తా మండిపడ్డారు. ''పోలీసు, న్యాయ వ్యవస్థలకు సాక్ష్యాధారాలు చాలా ముఖ్యం. ఆ సాక్ష్యాలు లభించకుండా ఒక వ్యక్తిని దోషి అంటూ శిక్షించకూడదు అని భారతీయ చట్టం చెబుతోంది. అందుకే నానా పటేకర్‌కు క్లీన్ చిట్ దక్కింది. పోలీసు, న్యాయ వ్యవస్థలు అవినీతిలో కూరుకుపోయాయి. ఈ కారణంగా ఈ అవినీతిపరుడైన నానాకి క్లీన్ చిట్ ఇచ్చాయి. నాకంటే ముందు ఎంతో మంది నటీమణులు నానాపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసినా అతని తప్పులు బయటపడలేదు. నా కేసు విషయంలో ప్రత్యక్ష సాక్షులను బెదిరించి వారి నోరు నొక్కేశారు. ఈ తీర్పు నన్ను షాక్‌కి గురిచేయలేదు. ఇండియాలోని ప్రతి మహిళ ఇలాంటి అనుభవాలకు అలవాటు పడిపోయింది. నాకు న్యాయం జరగనంత మాత్రాన ఇంకెవరికీ న్యాయం జరగదని కాదు. లైంగిక వేధింపులపై ధైర్యంగా పోరాడాలి. ఏదో ఒక రోజు నానా విషయంలో నాకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఇప్పటికీ ఉంది'' అన్నారు.

నానా పటేకర్

క్షణక్షణం ఉత్కంఠ

విహారి, షెర్రీ అగర్వాల్ జంటగా ఓ సినిమా తెరకెక్కుతోంది. వీర గనమాల స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రం తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ సందర్భంగా వీర గనమాల మాట్లాడుతూ- ''వినూత్నమైన కథతో రూపొందుతోన్న చిత్రమిది. ఎవరూ ఊహించని ట్విస్ట్‌లతో, క్షణక్షణం ఉత్కంఠగా సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇది. స్క్రీన్‌ప్లే ప్రధానంగా ఉండే ఈ చిత్రంలో ప్రతి మలుపు థ్రిల్లింగ్‌గా ఉంటుంది. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా సినిమా తప్పకుండా నచ్చుతుంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిపిన షూటింగ్‌తో ఇప్పటి వరకు 50 శాతం చిత్రీకరణ పూర్తయింది. రెండో షెడ్యూల్‌ని నేటి నుంచి ప్రారంభిస్తున్నాం. ఈ షెడ్యూల్‌తో రెండు పాటలు మినహా చిత్రీకరణ పూర్తవుతుంది'' అన్నారు. అజయ్, రాజీవ్ కనకాల, తనికెళ్ల, చమ్మక్ చంద్ర, తోటపల్లి మధు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సందీప్, కెమెరా: సునీల్‌కుమార్.

షెర్రీ అగర్వాల్, విహారి

విజయ్ సేతుపతి

లవ్ అండ్ మ్యూజిక్

అరడజనుకు పైగా సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ మరో కొత్త సినిమాకు కొబ్బరికాయ కొట్టి షూటింగ్ షురూ చేశారు తమిళ నటుడు విజయ్ సేతుపతి. కోలీవుడ్‌లో వెంకటకృష్ణ అనే కొత్త దర్శకుడు తెరకెక్కించనున్న సినిమాలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా అమలా పాల్ నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శుక్రవారం ప్రారంభమైంది. సంగీతం, ప్రేమ ప్రధానాంశాలుగా రూపొందుతున్న ఈ సినిమాలో విజయ్ సేతుపతి మ్యూజిషియన్‌గా నటిస్తున్నారని తెలిసింది. చెన్నై షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఊటీలో ఈ సినిమా నెక్స్ట్ షెడ్యూల్ జరగనుంది. అమలాపాల్‌తో పాటు ఓ విదేశీ నటి ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా కనిపించనున్నారని టాక్. 'సంగతమిళన్, లాభం' ఇలా తమిళ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి తెలుగులో 'సైరా: నరసింహారెడ్డి', 'ఉప్పెన' సినిమాల్లో కీలకపాత్రలు చేస్తున్నారు.

జాన్వీ కపూర్

ఇక షురూ...

ఈ రోజు (శుక్రవారం) నుంచి షురూ అంటున్నారు జాన్వీ కపూర్. తన కొత్త చిత్రం గురించే జాన్వీ కపూర్ ఇలా చెబుతున్నారు. ఆమె కథానాయికగా నటిస్తున్న హారర్ మూవీ 'రూహీ అఫ్జా' శుక్రవారం మొదలైంది. ఇందులో రాజ్‌కుమార్ రావ్ హీరోగా నటిస్తున్నారు. హార్థిక్ మెహతా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వరుణ్ శర్మ కీలక పాత్రధారి. దినేష్ విజన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారం మొదలైంది. ''సినిమా అభిమానులందరూ శ్రద్ధగా ఆలకించండి. నా తర్వాతి హిందీ చిత్రం ఈ రోజు మొదలైంది'' అని జాన్వీ కపూర్ అన్నారు. ఈ సినిమా కాకుండా వీరవనిత గుంజన్ సక్సేనా జీవితం ఆధారంగా రూపొందుతున్న 'కార్గిల్ గాళ్' సినిమాలోనూ నటిస్తున్నారు జాన్వీ కపూర్. ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.

జాన్ అబ్రహాం

హిందీ వేదాలంలో..

బాలీవుడ్‌లో సౌత్ రీమేక్‌ల హవా మరింత జోరు అందుకున్నట్లు తెలుస్తోంది. 'అర్జున్ రెడ్డి', 'కాంచన', 'ఆర్ఎక్స్ 100', 'ప్రస్తానం'... ఇలా మరికొన్ని దక్షిణాది సినిమాలు బీటౌన్‌లో రీమేక్ అవుతున్నాయి. ఈ జాబితాలో తాజాగా అజిత్ 'వేదాలం' కూడా చేరిందన్నది బాలీవుడ్ ఖబర్. బాలీవుడ్ నిర్మాత భూషణ్ కుమార్ 'వేదాలం' హిందీ రీమేక్ రైట్స్‌ను దక్కించుకున్నారట. ఇందులో జాన్ అబ్రహాం హీరోగా నటించడానికి ఆసక్తి చూపించారని తెలిసింది. స్క్రిప్ట్‌లో ముంబై బ్యాక్‌డ్రాప్‌కు తగ్గట్లు మార్పులు చేస్తారట. ఈ సినిమా ఎవరు దర్శకుడు అనే చర్చల్లో కొందరి ప్రముఖ దర్శకుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ అధికారిక సమాచారం అందాల్సి ఉంది.